/manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్ | సోమవారం • 13-2-2022 • సంపుటి:7 • సంచిక:14 • పేజీలు:12 • వెల:రూ.5

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

మాఘమాసం, సోమవారం, తిథి: అష్టమి, ఉ.9.46 నుంచి రేపు ఉ.9.04 వరకు, నక్షత్రం: విశాఖ, ఉ.2.27 నుంచి రేపు ఉ.2.35 వరకు, వర్జ్యం: ఉ.6.30-8.03 వరకు, దుర్ముహూర్తం: మ.12.07-12.53 వరకు, రాహుకాలం: ఉ.8.13-9.39 వరకు



కష్టాల్లో ఉంటే.. దోచుకుంటున్నారు! 2

ప్రభుత్వరంగ బ్యాంకుల లాభాల్లో 65% వృద్ధి

లాభాల్లో వృద్ధిపరంగా బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర మంచి పనితీరు కనబర్చింది

2



---



## మత్తు వలలో పాఠశాల విద్యార్థినులు..

**కేరళ పోలీసుల విచారణలో విస్తుబోయే అంశాలు**

**తిరువనంతపురం, ఫిబ్రవరి 12:** కొద్ది రోజుల క్రితం కేరళ పోలీసుల ఎదుట గంజాయి మత్తులో ఓ యువతి హల్‌చల్ చేసిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. విచారణ చేస్తే తేలిన విషయం ఏంటంటే.. ఆ యువతి చదువులో ఒకప్పుడు టాపర్ అని. గంజాయి మాఫియా ఆమెను ఒక క్యారియర్‌గా మార్చి.. చివరకు మత్తుకు బానిసను చేసిందని పోలీసుల విచారణలో తేలింది. ప్రస్తుతం కేరళలో ఇలా మత్తు ..మిగతా 2లో

---

# నాయకులు గెలుస్తున్నారు.. ప్రజలు ఓడిపోతున్నారు..!

- దేశ ప్రజల పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలోకి
- తెలంగాణకు తీవ్ర అన్యాయం చేస్తున్న కేంద్రం
- రాష్ట్రానికి ఒక్క మెడికల్ కాలేజీనైనా ఇచ్చారా?
- బీజేపీ పాలనలో రోజురోజుకూ దిగజారుతున్న దేశ పరిస్థితి
- అత్యంత అసమర్థ ప్రధాని నరేంద్ర మోదీ
- దేశంలోని ప్రతి ఎకరాకూ నీరివ్వాలి
- కేంద్రంలో మా ప్రభుత్వం వచ్చాక చేసి చూపిస్తాం
- రాష్ట్రంలో ఒక్క నిమిషం కూడా కరెంట్ పోనివ్వం
- ఎంత ఖర్చైనా సరే భరిస్తాం : సీఎం కేసీఆర్

కూలుస్తాం.. కట్టిస్తామంటే చూస్తూ ఊరుకుంటామా కాళ్లు విరిచేస్తాం : సీఎం



**ప్రధాని మోదీపై సీఎం కేసీఆర్ పిట్టకథ..**

సభలో నవ్వులే నవ్వులు 2

**హైదరాబాద్, ఫిబ్రవరి 12 (మనం న్యూస్):** ఎన్నికలు జరిగినప్పుడు పార్టీలు, నాయకులు గెలుస్తున్నారని కానీ, ప్రజలు ఓడిపోతున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీకి మించి ఏదో చేస్తారని ఆశించి 2014లో బీజేపీ, మోదీలకు ఓటు వేస్తే, వాళ్లు గెలిచారని, అయితే, భారత దేశ ప్రజలు ఓడిపోయారని అన్నారు. ఇప్పుడు దేశ ప్రజల పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలోకి పడినట్లు అయిందని అన్నారు. ద్రవ్య వినిమయ బిల్లుపై తెలంగాణ అసెంబ్లీలో చర్చ జరిగింది. ఈ సందర్భంగా కేసీఆర్ సుదీర్ఘంగా ప్రసంగించారు. ''దేశంలో ఒక విచిత్రమైన పరిస్థితి ..మిగతా 2లో

---



# దేశంలోనే అతిపెద్ద ఎక్స్‌ప్రెస్ వే

- 'ఢిల్లీ-ముంబై' తొలి దశను ప్రారంభించిన ప్రధాని మోదీ
- అమెరికా స్థాయిలో రోడ్డు మౌలిక సదుపాయాలు కల్పిస్తాం
- కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ

**జైపూర్, ఫిబ్రవరి 12:** రాజస్థాన్‌లోని దౌసాలో దాదాపు 1,400 కిలోమీటర్ల పొడవైన ఢిల్లీ-ముంబై ఎక్స్‌ప్రెస్‌వే మొదటి దశను ప్రధాని మోదీ ప్రారంభించారు. 246 కిలోమీటర్ల ఢిల్లీ- దౌసా-లాల్‌సోట్ ఎక్స్‌ప్రెస్‌వే మార్గంలో ఢిల్లీ నుంచి జైపూర్‌కు ప్రయాణ సమయం ఐదు గంటల నుంచి మూడున్నర గంటల వరకు తగ్గుతుంది. ఇది మొత్తం ప్రాంతంలో ఆర్థిక అవకాశాలను పెంచుతుందని కూడా భావిస్తున్నారు. తూర్పు రాజస్థాన్‌లోని దౌసాలోని ధనవర్ గ్రామంలో జరిగిన ఒక బహిరంగ సభలో ప్రధాని ప్రసంగిస్తూ.. మౌలిక సదుపాయాలపై పెట్టుబడి మరిన్ని పెట్టుబడులను తెస్తుందని అధ్యయనాలు చూపిస్తున్నాయని ..మిగతా 2లో

---



## జొమాటో సంచలన నిర్ణయం..

**225 నగరాల్లో సేవలు నిలిపివేత!**

**ముంబయి, ఫిబ్రవరి 12:** ప్రముఖ ఫుడ్ డెలివరీ సంస్థ జొమాటో కీలక నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా 225 చిన్న నగరాల్లో తమ సంస్థ సేవలు నిలిపివేసినట్లు ప్రకటించింది. కంపెనీ మూడో త్రైమాసిక ఫలితాల విడుదల సందర్భంగా ఈ విషయాన్ని వెల్లడించింది. గ్రాస్ ఆర్డర్ విలువ 0.3 శాతం ఉన్న కారణంగా ఆయా నగరాల్లో సేవలు నిలిపివేస్తున్నట్లు నివేదికలో పేర్కొంది. 'గత కొన్ని త్రైమాసికాలుగా 225 నగరాల్లో వ్యాపారం ప్రోత్సాహకరంగా లేదు. ప్రస్తుతం ఫుడ్ డెలివరీ మార్కెట్‌లో నెలకొన్న ..మిగతా 2లో

---

## బస్తీ దవాఖానాల్లో మార్చి ఆఖరుకు 134 రకాల పరీక్షలు



- ఈ నెలలోనే జీహెచ్‌ఎంసీ పరిధిలో 1500 ఆశ పోస్టుల భర్తీ
- వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్, ఫిబ్రవరి 12 (మనం న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన బస్తీ దవాఖానాలతో పేద ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చికిత్స అందుతుందని.. త్వరగా రోగాలు కూడా నయమవుతున్నాయని రాష్ట్ర వైద్యారోగ్య ..మిగతా 2లో

---

## సీఎం కేసీఆర్ నోట ఈటల మాట.. గతం మరిచిపోనన్న రాజేందర్



**హైదరాబాద్, ఫిబ్రవరి 12 (మనం న్యూస్):** అసెంబ్లీలో నా ముఖం చూసేందుకు కూడా సీఎం కేసీఆర్ ఇష్టపడటం లేదని గతంలో పలుమార్లు ఈటల రాజేందర్ అన్నారు. కానీ, ఆదివారం శాసన సభలో అందుకు విరుద్ధంగా జరిగింది. ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీలో ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా ఒక్కసారి కాదు.. పలుమార్లు మాజీ మంత్రి, హుజూరాబాద్ భాజపా ఎమ్మెల్యే ఈటల రాజేందర్ పేరు ప్రస్తావించడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. సంక్షేమ హాస్టళ్లలో మెస్ ఛార్జీల పెంపు విషయంలో ఈటల రాజేందర్ సలహా తీసుకోవాలని ఆర్థిక, ..మిగతా 2లో



---



## ఆల్‌టైం రికార్డు సృష్టించిన చికెన్ ధర..

**పాక్‌లో కేజీ రూ.720..!**

**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 12:** పొరుగుదేశం పాకిస్తాన్‌లో చికెన్ ధర ఆకాశన్నంటింది. కరాచీ సహా ఇతర నగరాల్లో కేజీ చికెన్ ధర ఏకంగా రూ.720కి చేరింది. పాకిస్తాన్ చరిత్రలోనే ధర ఇంతలా పెరగడం ఇదే తొలిసారి అని ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. అయితే చికెన్ రేటు రికార్డు స్థాయిలో పెరగడానికి పౌల్ట్రీ వ్యాపారాలు మూతపడటమే ప్రాధన కారణమని పాకిస్తాన్ మీడియా ..మిగతా 2లో

---

## 48 రోజుల పాటు స్కూళ్లకు ఎండాలకాలం సెలవులు

- ఏప్రిల్ 25 నుంచి జూన్ 15 వరకు
- మార్చి రెండో వారం నుంచి ఒంటిపూట బడులు



**హైదరాబాద్, ఫిబ్రవరి 12 (మనం న్యూస్):** తెలంగాణ సర్కార్ పాఠశాల విద్యార్థులకు గుడ్ న్యూస్ చెప్పింది. ఎప్పుడెప్పుడు సెలవులిస్తారా అని చూసే వారి కోసం ఎండాకాలం సెలవులను ప్రకటించింది. ఏప్రిల్ 25 నుంచి వేసవి సెలవులు ఇస్తున్నట్లు తెలిపింది. ఏప్రిల్ 25 నుంచి జూన్ వరకు అనగా.. 48 రోజుల పాటు విద్యార్థులకు ఎండాకాలం సెలవులను ఇవ్వనుంది. ఇదిలా ఉంటే.. విద్యార్థుల సమ్మేటివ్ అసెస్మెంట్ -2 పరీక్షల తేదీల్లో మార్పులు చోటుచేసుకున్నాయి. దీంతో షెడ్యూల్ ప్రకారం జరిగే పరీక్షలు కాస్త ముందుకు జరిగాయి. ప్రస్తుత షెడ్యూల్ ప్రకారం ఏప్రిల్ 10 నుంచి పరీక్షలు జరగాల్సి ఉంది. కానీ అందులో మార్పులు చోటు చేసుకున్నాయి. ఏప్రిల్ 12 నుంచి ..మిగతా 2లో

---

## శాసనమండలి డిప్యూటీ చైర్మన్‌గా ఎమ్మెల్సీ బండ ప్రకాశ్ ఎన్నిక



**హైదరాబాద్, ఫిబ్రవరి 12 (మనం న్యూస్):** తెలంగాణ శాసన మండలి డిప్యూటీ చైర్మన్‌గా ఎమ్మెల్సీ బండ ప్రకాశ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ బండ ప్రకాశ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. వెనుకబడిన సామాజిక వర్గం నుంచి అత్యున్నత స్థానానికి ఎదిగారని సీఎం అన్నారు. ఈ మేరకు మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రకాశ్ ఎన్నిక గురించి ప్రకటించారు. బండ ప్రకాశ్‌ను ముఖ్యమంత్రి సాదరంగా ఆహ్వానించి చైర్‌లో కూర్చోబెట్టారు. అనంతరం ..మిగతా 2లో

---



## శాసనసభ నిరవధిక వాయిదా

**హైదరాబాద్, ఫిబ్రవరి 12 (మనం న్యూస్):** తెలంగాణ శాసన సభ సమావేశాలు నిరవధికంగా వాయిదా పడ్డాయి. సీఎం కేసీఆర్ ప్రసంగం అనంతరం సభను స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి నిరవధికంగా వాయిదా వేశారు. వారం రోజుల పాటు జరిగిన తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు జరుగగా.. 56 గంటల 25 నిమిషాల పాటు బడ్జెట్ సమావేశాలు సాగాయి. ఈ సమావేశాల్లో 38 ప్రశ్నలకు సమాధానం లభించింది. ఈ నెల 3న తెలంగాణ బడ్జెట్ సమావేశాలు గవర్నర్ ప్రసంగంతో మొదలయ్యాయి. ఈ నెల 6న ఆర్థికశాఖ మంత్రి హరీశ్‌రావు అసెంబ్లీలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఆ తర్వాత గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానంపై సభ చర్చించింది. అలాగే పలు బిల్లు, తీర్మానాలపై చర్చ సాగింది. సమావేశాలు చివరి రోజైన ఆదివారం ఆర్థికమంత్రి హరీశ్‌రావు ద్రవ్య వినియమ బిల్లును ప్రవేశపెట్టారు. అలాగే ప్రశ్నోత్తరాల్లో భాగంగా బస్తీ దవాఖానాలు, గురుకులాలు, హరితవనాలు, పునరుత్పాదక ఇంధన వనరులు, సమీకృత వ్యవసాయ మార్కెట్లు, పంట రుణాల మాఫీ, అక్షరాస్యత తదితర ..మిగతా 2లో

---

### మంచిమాట

ఒక లక్ష్యంతో కృషి చేస్తే ప్రతి వ్యక్తికీ నేడు కాకపోయినా రేపైనా బాగుపడే అవకాశం వచ్చి తీరుతుంది.

శుభోదయం

---

## అధికారంలోకి వస్తే కొత్త సచివాలయ డోమ్‌లు కూల్చేస్తాం

- మోదీని విమర్శించడానికే అసెంబ్లీ సమావేశాలు
- ఇది బీఆర్ఎస్ మూర్ఖత్వానికి నిదర్శనం
- కేంద్రం చేస్తున్న అభివృద్ధిపై చర్చకు సిద్ధం
- ఉత్తమ నాయకులను ప్రజాసేవలో భాగస్వామ్యం చేసేందుకే కార్నర్ సమావేశాలు
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్

2



---



## యాదాద్రి తరహాలో కొండగట్టు అభివృద్ధి

- 108 అడుగుల ఎత్తైన ఆంజనేయ స్వామి విగ్రహం
- ఆర్కిటెక్చర్ ఆనంద్ సాయి

**హైదరాబాద్, ఫిబ్రవరి 12 (మనం న్యూస్):** యాదాద్రి తరహాలో కొండగట్టు నిర్మాణం చేపడుతామని ఆర్కిటెక్చర్ ఆనంద్ సాయి ..మిగతా 2లో

---



2

**కేసీఆర్ వల్ల తెలంగాణ రాలేదు..**

వేల మంది పోరాటం చూసి సోనియా ఇచ్చారు : భట్టి విక్రమార్క

---

**పంచాయతీ ఆఫీసుకు రూ.11.41 కోట్ల విద్యుత్ బిల్లు..**

కంగుతిన్న సర్పంచ్ 2

## ప్రభుత్వరంగ బ్యాంకుల లాభాల్లో 65% వృద్ధి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12: ప్రభుత్వ రంగ బ్యాంకుల లాభాలు డిసెంబర్తో ముగిసిన త్రైమాసికంలో 65 శాతం పెరిగి రూ.29,175 కోట్లకు చేరాయి. లాభాల్లో వృద్ధిపరంగా బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర మంచి పనితీరు కనబర్చింది. ఈ బ్యాంకు లాభం 139 శాతం పెరిగి రూ.775 కోట్లకు చేరింది. బీఓఎం తర్వాత యూకో బ్యాంక్ లాభం 110 శాతం వృద్ధితో రూ.653 కోట్లకు చేరింది. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ బ్యాంక్ లాభాల్లో సైతం 100 శాతానికి పైగా వృద్ధి నమోదుకావడం విశేషం. ముంబయి కేంద్రంగా పనిచేస్తున్న యూనియన్ బ్యాంక్ లాభం 107 శాతం పెరిగి రూ.2,245 కోట్లకు చేరింది. ఇండియన్ బ్యాంక్ లాభం 102 శాతం వృద్ధితో రూ.1,936 కోట్లకు పెరిగింది. మొత్తం 12 ప్రభుత్వ రంగ బ్యాంకులు కలిపి రూ.29,175 కోట్ల లాభాన్ని నమోదు చేశాయి. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో ఈ లాభం రూ.17,729 కోట్లుగా ఉంది. 65 శాతం వృద్ధి నమోదైంది. ఈ ఆర్థిక సంవత్సరం తొలి తొమ్మిది నెలల వ్యవధిలో పీఎస్బీల లాభాలు రూ.48,893 కోట్ల నుంచి 43 శాతం పెరిగి రూ.70,166 కోట్లకు చేరాయి. తొలి త్రైమాసికంలో రూ.15,306 కోట్లు, రెండో త్రైమాసికంలో రూ.25,685 కోట్లు, మూడో దాంట్లో రూ.29,175 కోట్ల లాభాల్ని గడించడం విశేషం. వరుసగా 9 శాతం, 50 శాతం, 65 శాతం వృద్ధిని నమోదు చేశాయి. స్థూల, నికర నిరర్థక ఆస్తుల పరంగా చూస్తే బీఓఎం, ఎస్బీఐ అతితక్కువ ఎన్పీఏలను కలిగి ఉన్నాయి. ఈ రెండు బ్యాంకుల స్థూల ఎన్పీఏలు వరుసగా 2.94 శాతం, 3.14 శాతంగా ఉన్నాయి. నికర ఎన్పీఏలు 0.47 శాతం, 0.77 శాతంగా నమోదయ్యాయి.

## కష్టాల్లో ఉంటే.. దోచుకుంటున్నారు!

ఇస్తాంబుల్: భూకంపం ధాటికి తుర్కియే అల్లాడిపోతోంది. కుప్పకూలిన భవనాల కింద వేలాది మృతదేహాలు బయటపడుతున్నాయి. లక్షలాది మంది గాయపడ్డారు. ఎంతో మంది నిరాశ్రయులయ్యారు. ఇంతటి విషాదకర పరిస్థితుల్లో మానవత్వం చాటాల్సిందిపోయి.. కొందరు చేతివాటం చూపుతున్నారు. అలాంటి వారిని పట్టుకునేందుకు ఆ దేశ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. గతవారం తుర్కియేలో భారీ భూకంపాలు సంభవించిన విషయం తెలిసిందే. రిక్టర్ స్కేలుపై తీవ్రత 7.8గా నమోదైంది. భూప్రకంపనలకు భవనాలు కుప్పకూలాయి. ఇప్పటి వరకు 28వేలకు పైగా ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. మరికొందరు ఆ శిథిలాల కింద చిక్కుకుపోయారు. వారిని రక్షించేందుకు ఓ వైపు సహాయక చర్యలు జరుగుతుండగా మరోవైపు దొంగలు మృతదేహాల వద్ద ఆభరణాలు, నగదు దోచుకుంటున్నారు. దుకాణాల్లో చొరబడి దొరికింది దొరికినట్లు ఎత్తుకెళ్తున్నారు. మరికొందరు భూకంపం బాధితుల్ని ఆదుకుంటామని చెబుతూ మోసం చేస్తున్నారు. ఈ విషయంపై దృష్టి సారించిన తుర్కియే పోలీసులు 48 మందిని అరెస్టు చేశారు. హటే ప్రావిన్స్లో దోపిడీలకు పాల్పడిన 42 మందిని, గజియాటెంప్లో ఆరుగురు మోసగాళ్లను అదుపులోకి తీసుకున్నారు. దోపిడీలకు పాల్పడుతున్న వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని ఆ దేశాధ్యక్షుడు రెసెప్ తయ్యిప్ ఎర్డోగాన్ స్పష్టం చేశారు. భూకంపం సంభవించిన నేపథ్యంలో తుర్కియేలోని 10 ప్రావిన్సుల్లో మూడు నెలల పాటు అత్యవసర పరిస్థితిని విధిస్తున్నట్లు ఎర్డోగాన్ గతవారమే ప్రకటించారు. సాధారణంగా అత్యవసర పరిస్థితుల్లో దోపిడీలకు పాల్పడే వారిని 4 రోజుల పాటు నిర్బంధించేవారు. కానీ, ఈ సారి అదనంగా మరో మూడు రోజులు అంటే వారం పాటు కస్టడీ అధికారం అధికారులకు ఇస్తున్నట్లు తెలిపారు.

## మత్తు వలలో పాఠశాల విద్యార్థినులు..

(మొదటిపేజీ తరువాయి)

వలలో చిక్కుకున్న యువతులు అనేక మంది ఉన్నారని పోలీసుల విచారణలో స్పష్టమైంది. దీంతో డ్రగ్స్ నుంచి వారిని విముక్తులను చేసే దిశగా అక్కడి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. తాజాగా కేరళ పోలీసులు చేపట్టిన సర్వేలో 21 ఏళ్లలోపు ఉన్న యువత డ్రగ్స్కు బానిసలైనట్లు వెల్లడైంది. అందులోనూ 40 శాతం మంది వయసు 18 ఏళ్లలోపే ఉండటం విస్తుగొలుపుతోంది. ఇంకా దారుణమైన విషయం ఏమిటంటే బాలికలు ఎక్కువగా డ్రగ్స్ వాడటం. మత్తుకు బానిసలైన పలువురు విద్యార్థినులు క్యారియర్లుగా పని చేయడం. గతంలో కళాశాలలో ఎక్కువగా డ్రగ్స్ కేసులు బయటపడ్డాయని, ఇప్పుడు పాఠశాలల్లో డ్రగ్స్ ఎక్కువగా దొరుకుతున్నాయని కేరళ అదనపు డీజీపీ (లా అండ్ ఆర్డర్) ఎంఆర్ రంజిత్కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'గంజాయి రవాణాకు పాల్పడే కొందరు మహిళలు బాలికలను ఈ రొంపిలోకి దించుతున్నారు. బాలికలతో సన్నిహితంగా మెలుగుతూ వారితో మాటలు కలిసి డ్రగ్స్ బానిసలుగా మారుస్తున్నారు. పాఠశాలల చుట్టూ ఉన్న 18301 చిన్న చిన్న దుకాణాల్లో దాడులు చేయగా డ్రగ్స్ అక్కడి నుంచే సరఫరా అవుతున్నట్లు తేలింది. దాంతో 401 కేసులు నమోదు చేశాం. 462 మందిని అరెస్టు చేసి.. 20.97 కిలోల గంజాయి, 186.38 గ్రాముల ఎండీఎంఏ పదార్థం, 1122.1 గ్రాముల హాష్ ఆయిల్ను స్వాధీనం చేసుకున్నాం. పాఠశాలలపై నిఘా పెంచడంతో కొన్ని ముఠాలు ట్యూషన్ సెంటర్లను లక్ష్యంగా చేసుకున్నాయని' సంచలన విషయాలను వెల్లడించారు. రాష్ట్రంలోని 472 పోలీస్‌స్టేషన్ల పరిధిలో 1337 డ్రగ్స్ బ్లాక్స్పాట్లను గుర్తించారు.

ఇక విద్యార్థులను డ్రగ్స్ నుంచి విముక్తులను చేసేందుకు చైల్ ప్రొటెక్షన్ యూనిట్ సభ్యులు అనేక పాఠశాలలను సందర్శించారు. విద్యార్థులు కూర్చునే బెంచీలు, డెస్కులు, పుస్తకాల సంచుల్లో డ్రగ్స్ కనిపించడంతో వారు ఆశ్చర్యానికి గురయ్యారు. చెడు వ్యసనాలను మాన్పించేందుకు కొందరు విద్యార్థులకు కౌన్సెలింగ్ ఇచ్చామని, డ్రగ్స్ వాడేయడం మానేస్తామని చెప్పిన ఆ విద్యార్థులు అవి ఎక్కడి నుంచి వస్తున్నాయని అడిగితే నోరు విప్పలేదని కౌన్సిలర్ అంజుదాస్ చెప్పారు. 13ఏళ్లు పైబడిన చాలా మంది విద్యార్థినులకు డ్రగ్స్‌ను వారి బాయ్‌ఫ్రెండ్స్ అలవాటు చేశారని, లైంగిక వాంఛ తీర్చుకునేందుకు ఇలాంటి దురలవాట్లను వాడుకున్నారని వెల్లడించారు. తల్లిదండ్రులు ఈ విషయంలో జాగ్రత్త వహించి తమ పిల్లలను గమనిస్తూ ఉండాలని హెచ్చరించారు. తరచూ పిల్లల బ్యాగులు చెక్ చేయడం, వారి మానసిక, శారీరక ప్రవర్తనపై దృష్టి పెట్టాలని సూచించారు.

## జొమాటో సంచలన నిర్ణయం..

(మొదటిపేజీ తరువాయి)

ఈ మందగమనం ఎవరూ ఊహించినది. ఇది మా వ్యాపార వృద్ధిపై పెద్దగా ప్రభావం చూపించకపోవచ్చు. కానీ, కంపెనీ నిర్దేశించుకున్న దీర్ఘకాల లక్ష్యాలను అందుకోవడం ఎంతో ముఖ్యం. అందుకే ఈ నిర్ణయం తీసుకున్నాం' అని జొమాటో వెల్లడించింది. సేవలు నిలిపివేసిన నగరాల జాబితాను మాత్రం జొమాటో వెల్లడించలేదు. అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికంలో కంపెనీ రూ.346.6 కోట్ల నష్టాలను నమోదు చేసింది. గత అక్టోబర్ నుంచి ఫుడ్ డెలివరీ రంగంలో వ్యాపారం మందకొడిగా సాగడమే ఇందుకు ప్రధాన కారణమని జొమాటో భావిస్తోంది. ఈ ప్రభావం దేశవ్యాప్తంగా ఉన్నప్పటికీ, ప్రధానంగా 8 నగరాల్లో ఎక్కువగా ఉందని నివేదికలో పేర్కొంది. ఆర్థిక మాంద్యం కారణంగా టెక్ సంస్థల్లో ఉద్యోగాలు కోల్పోయిన వారికి తమ సంస్థలో ఉద్యోగాలిస్తామని గత నెలలో జొమాటో సీఈవో దీపిందర్ గోయల్ ప్రకటించారు. వివిధ విభాగాల్లో 800 మందిని నియమించుకుంటామని తెలిపారు. ఈ ప్రకటనపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. గతేడాది చివరి రెండు నెలల్లో పనితీరు ఆధారంగా సంస్థలో మూడు శాతం సిబ్బందిని తొలగించి, ఇప్పుడ నియామకాలు చేపట్టడం మార్కెట్ గిమ్మిక్ అని పలువురు సామాజిక మాధ్యమాల్లో వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో కంపెనీ 225 నగరాల్లో సేవలు నిలిపివేయడం వల్ల మరింత మంది ఉపాధి కోల్పోయే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# నాయకులు గెలుస్తున్నారు.. ప్రజలు ఓడిపోతున్నారు..!

(మొదటిపేజీ తరువాయి)

నెలకొంది. ఈ పరిస్థితి కారణం ఏంటనే దాని గురించి ప్రతి ఒక్కరూ ఆలోచించాలి. ప్రజల ఆశలు, ఆకాంక్షలు, ఆక్రోశాలపై ప్రజా జీవితంలో ఉన్న వారు చర్చ జరపాలి. అలాంటి వాటికే పవిత్ర దేవాలయం ఈ శాసనసభ. అసలు విషయం పక్కన పెట్టి, ఇంకేదో మాట్లాడుతున్నారు. 75 సంవత్సరాల స్వతంత్ర దేశంలో ఈ రోజుకీ పక్షపాత ధోరణులు కనపడుతున్నాయి. కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగింది. దేశంలో 157 మెడికల్ కాలేజీలు ఇస్తే, ఒకటి కూడా రాదు. ఇది ప్రజాస్వామ్యమా? కో-ఆపరేటివ్ ఫెడరలిజం అంటే ఇదేనా? 157 నర్సింగ్ కాలేజ్ మంజూరు చేస్తే, ఒకటి కూడా రాదా? కేవలం తెలంగాణకు మాత్రమే కాదు, ఏ రాష్ట్రానికి అన్యాయం జరిగినా జరిగినట్టే. ఈటెల రాజేందర్ అనేక విషయాలను ప్రస్తావించారు. వాటిని స్వాగతిస్తాం. వాటిపై చర్చిస్తాం' 'ఆంధ్రప్రదేశ్ విభజన జరిగింది. లోకమంతా తెలుసు. రూ.495 కోట్లు మనకు రావాలి. వాళ్ల ఖాతాలో వేశారు. ఏడేళ్లుగా అడుగుతున్నా, వాటిని ఇవ్వరేం. కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండగా, తెలంగాణకు నిధులు కేటాయించలేదని అడిగితే 'ఏం చేసుకుంటారో చేసుకోండి' అన్నారు. ఇదిగో ఇక్కడ దాకా వచ్చింది. మితిమీరి అహంకార పూరితంగా మాట్లాడకూడదు. ఇది ప్రజాస్వామ్యానికి మంచిది కాదు. కేంద్రం మాటలు చూస్తే, కోటలు దాటుతున్నాయి. ఇంతా చేస్తే, దేశ రాజధాని ఢిల్లీలో తాగటానికి నీరులేదు. రత్నగర్భం లాంటి ఈ దేశంలో పరిస్థితులు చాలా దారుణంగా ఉన్నాయి. బీజేపీ అధికారం చేపట్టిన నాటి నుంచి ఇప్పటి వరకూ 20 లక్షల మంది భారతీయ పౌరసత్వం వదిలేసుకున్నారు. సిటిజన్‌షిప్ వదులుకునే దౌర్భాగ్యం ఏంటో అర్థం కావటం లేదు. ఎన్నికలు జరిగినప్పుడు పార్టీలు, నాయకులు గెలుస్తున్నారు ప్రజలు ఓడిపోతున్నారు. 2014లో బీజేపీ గెలిచింది. మన్మోహన్ సింగ్ మంచి వ్యక్తి. పని ఎక్కువ చేస్తారు. ప్రచారం తక్కువ చేసుకుంటారు. మోదీ కన్నా కూడా ఆయన ఎక్కువ పనిచేశారు. అయితే, ఆయన అవేవీ చెప్పుకోలేదు. మధ్యలో ఉన్నవాళ్లు, మన్మోహన్‌సింగ్ పనిచేయలేదని డప్పు కొట్టారు. దేశాన్ని నమ్మించి గెలిచారు.. పూజా మెహ్రా రాసిన 'ది లాస్ట్ డెకేడ్' అందరూ చదవాలి. ప్రజలు పౌరసత్వం వదులుకుని పోతున్నారు. పారిశ్రామిక వేత్తలు పారిపోతున్నారు. పరిశ్రమలు మూతబడుతున్నాయి. ద్రవ్యోల్బణం పెరిగిపోతోంది. 2014లో వీళ్లేదో చేస్తారని అధికారం ఇస్తే, పెనం మీద నుంచి పొయ్యిలోకి పడిపోయినట్లు అయింది. మోదీ, బీజేపీ గెలిచాయి.. భారతదేశ ప్రజలు ఓడిపోయారు. ఆ ప్రజల్లో మన తెలంగాణ కూడా ఉంది'' అని ముఖ్యమంత్రి కేసీఆర్ కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు.

### కూలుస్తాం.. పేల్చేస్తామంటే చూస్తూ ఊరుకోం..

అసెంబ్లీ సమావేశాల చివరి రోజున బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు. ఇటీవల రేవంత్ రెడ్డి ప్రగతి భవన్‌ను బాంబులతో పేల్చేయాలన్నారు. పేదోళ్లకు ప్రవేశం లేని ప్రగతి భవన్ ఉంటే ఎంత, లేకపోతే ఎంత అని ఆయన ప్రశ్నించారు. నక్సలైట్లు పేల్చేసినా అభ్యంతరం లేదని రేవంత్ వ్యాఖ్యలపై సీఎం ఆగ్రహించారు. అలాగే బండి సంజయ్ సైతం కొత్త సచివాలయం గుమ్మటాలు కూల్చేస్తామని కామెంట్ చేశారు. తాము అధికారంలోకి వస్తే నిజాం వారసత్వ బానిస మరకలను సమూలంగా తుడిచివేస్తామన్నారు. ఇలా ఇద్దరు చేసిన వ్యాఖ్యలపై కేసీఆర్ కౌంటర్ ఇచ్చారు. కూల్చేస్తాం.. పేల్చేస్తామంటే చూస్తు ఊరుకోమన్నారు.. కాళ్లు చేతులు విరిచేస్తామన్నారు. అలా మాట్లాడిన వారిని ప్రజలే చూసుకుంటారని చెప్పారు.

# దేశంలోనే అతిపెద్ద ఎక్స్‌ప్రెస్ వే

(మొదటిపేజీ తరువాయి)

ప్రధాన మంత్రి అన్నారు. ఆయన రిమోట్ బటన్‌ను నొక్కి తొలిదశను ప్రారంభించారు. సబ్‌కా సాథ్ సబ్‌కా వికాస్ అనేది దేశం కోసం తమ మంత్రమని, దానిని అనుసరిస్తూనే 'సమర్థ భారత్' చేస్తున్నామని ప్రధాన మంత్రి అన్నారు, ఎక్స్‌ప్రెస్ వే అభివృద్ధి చెందుతున్న భారతదేశానికి అద్భుతమైన చిత్రమని అన్నారు. ప్రభుత్వం హైవే ప్రాజెక్టులు, ఓడరేవులు, రైల్వేలు, ఆప్టికల్ ఫైబర్, మెడికల్ కాలేజీలను తెరిచినప్పుడు వ్యాపారులు, చిన్న దుకాణదారులు, పరిశ్రమలకు బలం చేకూరుతుందని ప్రధాని మోదీ అన్నారు. పని కోసం ఢిల్లీకి వెళ్లే వారు ఇప్పుడు తమ పనిని ముగించుకుని సాయంత్రం ఇంటికి తిరిగి రావచ్చని, ఎక్స్‌ప్రెస్‌వే చుట్టూ గ్రామీణ 'హట్‌లు' అభివృద్ధి చేయబడుతున్నాయి, ఇక్కడ స్థానిక కళాకారులు తమ వస్తువులను విక్రయించవచ్చు.

ఈ ఎక్స్‌ప్రెస్‌వే వల్ల సరిస్కా నేషనల్ పార్క్, కియోలాడియో నేషనల్ పార్క్, రణతంబోర్ నేషనల్ పార్క్‌తో పాటు జైపూర్, అజ్మీర్ వంటి నగరాలకు ప్రయోజనం చేకూరుతుందని ఆయన అన్నారు. రాజస్థాన్ ఇప్పటికే పర్యాటక రంగానికి ప్రసిద్ధి చెందిందని, కొత్త మౌలిక సదుపాయాల ప్రాజెక్టుతో ఆకర్షణ మరింత పెరుగుతుందని ప్రధాన మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, కేంద్ర సహాయ మంత్రి వీకే సింగ్, కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్, ఇతర నేతలు పాల్గొన్నారు. రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్, హర్యానా ముఖ్యమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ వీడియో లింక్ ద్వారా కార్యక్రమంలో ప్రసంగించారు. జైపూర్‌లోని ముఖ్యమంత్రి నివాసం నుంచి గెహ్లాట్ కార్యక్రమంలో పాల్గొనగా, ఖట్టర్ నుహ్ జిల్లాలో జరిగిన ఓ కార్యక్రమం నుంచి ప్రసంగించారు.

### అమెరికా స్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం: గడ్కరీ

ప్రధాని నరేంద్ర మోదీ సారధ్యంలో 2024 చివరి నాటికి దేశంలోని రోడ్డు మౌలిక సదుపాయాలను అమెరికా స్థాయికి తీసుకువెళ్లేందుకు ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోందని కేంద్ర రవాణ శాఖ మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. రాజస్థాన్‌లోని దౌసాలో హైవే మొదటి దశ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజికంగా, ఆర్థికంగా, విద్యాపరంగా వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి ప్రాధాన్యతనిచ్చేలా కొత్త ఢిల్లీ-ముంబై ఎక్స్‌ప్రెస్‌వేలను నిర్మించినట్లు తెలిపారు. స్వావలంబనతో కూడిన భారతదేశంలో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు మోదీ ప్రయత్నిస్తున్నట్లు పేర్కొన్నారు. '2024 చివరి నాటికి మోదీ సారధ్యంలో అమెరికాతో సమానంగా దేశ రహదారి మౌలిక సదుపాయాలను కల్పించేందుకు మా వంతు ప్రయత్నం చేస్తాం' అని కేంద్ర మంత్రి చెప్పారు. సామాజికంగా, ఆర్థికంగా, విద్యాపరంగా వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలనేది ప్రధాని మోదీ కల అని అన్నారు. పైన పేర్కొన్నట్లుగా మూడు రంగాల్లో వెనుకబడిన 500 బ్లాకులను గుర్తించినట్లు చెప్పిన గడ్కరీ..ఈ రహదారి మార్గం వెనుకబడిన ప్రాంతాల గుండా వెళుతోందని.. తద్వారా ఈ ఏరియాలకు హైవే ఒక గ్రోత్ ఇంజిన్గా మారుతుందనే అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎలక్ట్రిక్ వెహికల్స్ నడిచేందుకు వీలుగా జైపూర్ - ఢిల్లీ మధ్య ఎలక్ట్రిక్ కేబుల్ నిర్మాణాలు చేపట్టనున్నట్లు ప్రకటించారు.

## శాసనమండలి డిప్యూటీ చైర్మన్‌గా ఎమ్మెల్సీ బండ ప్రకాశ్ ఎన్నిక

(మొదటిపేజీ తరువాయి)

సీఎం కేసీఆర్ మాట్లాడుతూ.. మండలి డిప్యూటీ చైర్మన్‌గా బండ ప్రకాశ్ ఏకగ్రీవంగా ఎన్నికవడం తమకెంతో ఆనందదాయకమని చెప్పారు. మంచి విద్యాధికులుగా పేరు తెచ్చుకున్నారని వెల్లడించారు. విద్యార్థిగా ఉంటూనే రాజకీయాల్లో క్రియాశీలకంగా ఉన్నారని తెలిపారు. కౌన్సిల్ డిప్యూటీ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు చేపట్టడం గర్వకారణమన్నారు. ఆయన సేవలు తెలంగాణ ప్రజానీకానికి ఎంతో అవసరమని చెప్పారు. డిప్యూటీ చైర్మన్గా సభలో ఫలవంతమైన చర్చలకు అవకాశం కల్పించాలని కోరుకుంటున్నాని తెలిపారు. అంతకు ముందు తెలంగాణ శాసన మండలి డిప్యూటీ చైర్మన్‌గా వ్యవహరించిన ఎమ్మెల్సీ నేతి విద్యా సాగర్ పదవీకాలం 2012, జూన్ 3న పూర్తైంది. అప్పటినుంచి ఆ పదవి ఖాళీగా ఉంది. ఈ క్రమంలో డిప్యూటీ చైర్మన్ ఎన్నికకు శుక్రవారం నోటిఫికేషన్ విడులైంది. సీఎం కేసీఆర్ సూచన మేరకు బండా ప్రకాశ్ శనివారం నామినేషన్ వేశారు. ఆదివారం బండ ప్రకాశ్ శాసన మండలి డిప్యూటీ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బండా ప్రకాశ్ 2018 మార్చిలో బీఆర్ఎస్ తరపున రాజ్యసభకు ఎన్నికయ్యారు. అయితే, ఎంపీగా ఆరేళ్ల పదవీకాలం పూర్తికాకముందే 2021 నవంబర్ ఎమ్మెల్యే కోటాలో శాసన మండలికి ఎంపికయ్యారు. అనంతరం అదే ఏడాది డిసెంబర్ మొదటివారంలో తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు.

## అధికారంలోకి వస్తే కొత్త సచివాలయ డోమ్‌లు కూల్చేస్తాం

కోరుట్ల, ఫిబ్రవరి 12 (మనం న్యూస్): తెలంగాణ సర్కార్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న కొత్త సచివాలయంపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ సంచలన కామెంట్లు చేశారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే కొత్త సచివాలయం సచివాలయంలో మార్పులు చేస్తామన్నారు. డోమ్‌లను కూల్చేస్తామన్నారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా మార్పులు చేస్తామని బండి వ్యాఖ్యానించారు. ఆదివారం నాడు కోరుట్ల పట్టణంలో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. ఉత్తమ నాయకులకు ప్రజాసేవలో భాగస్వామ్యం చేయడమే కార్నర్ మీటింగుల ప్రధాన లక్ష్యమని బండి సంజయ్ పేర్కొన్నారు. జరుతున్న అభివృద్ధికి, జరపబోయే సమస్యల పరిష్కారానికి వేదిక కావాల్సిన అసెంబ్లీ సమావేశాలు, దేశం గర్వించే గొప్ప నాయకులు నరేంద్ర మోదీని తిట్టడానికే కొనసాగుతున్న కుట్రగా అభివర్ణించారు. కనీస జ్ఞానం లేకుండా మోదీ పేరు అసెంబ్లీలో ప్రస్తావించడం బీఆర్ఎస్ మూర్ఖత్వానికి నిదర్శనమని ప్రజా సమస్యలపై భారతీయ జనతా పార్టీ చేస్తున్న అభివద్ధి, సంక్షేమ పథకాలపై చర్చించేందుకు ఢిల్లీలోనైనా హైదరాబాదులోనైనా తాను సిద్ధంగా ఉన్నట్లు కేసీఆర్‌కు సవాల్ విసిరారు. తెలంగాణ రాష్ట్రంలో పేరుకుపోతున్న అవినీతిని ప్రజలకు తెలియజేస్తూ భారతీయ జనతా పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పని చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రజల సొత్తు తింటూ తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవాన్ని ఇతర రాష్ట్రాలకు తాకట్టు పెట్టాలని చూస్తున్న కేసీఆర్ కు ముఖ్యమంత్రిగా కొనసాగే నైతిక హక్కు లేదని పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు చేస్తున్న పనులు ప్రజలు గమనిస్తున్నారని బడ్జెట్లో గిరిజన బందుకు దళిత బందుకు నిధులు కేటాయించకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు పూదరి అరుణ, తుల ఉమ, సాంబారి ప్రభాకర్, జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ, కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జ్ జయం వెంకట్, మాజీ జడ్పిటిసి సభ్యులు సునీత వెంకట్, సీనియర్ నాయకులు శీలం వేణుగోపాల్, మధుకర్ నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్, మాడవేణి నరేష్, సుదవేని మహేష్, టివి.శేఖర్, రాజమురళి తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి తరహాలో కొండగట్టు అభివృద్ధి

స్పష్టం చేశారు. సీఎం ఆదేశాల మేరకు కొండగట్టుకు రావడం జరిగిందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. సీఎం అవసరమున్న పనులను గుర్తించి నివేదించాలని సూచించారు. కొండగట్టు ను యాదాద్రి తరహాలో అభివృద్ధి చేసేందుకే సీఎం కేసీఆర్ రూ.100 కోట్లు కేటాయించారని ఆనంద్ సాయి అన్నారు. రూ.100 కోట్లతో కొండగట్టు అభివృద్ధి చెందడమే కాకుండా రూపురేఖలు కూడా మారనున్నాయన్నారు. ఆలయ విగ్రహం, ఆలయం, గోపురాలు, పార్కింగ్, పుష్కరిణి, త్రాగునీరు, స్నానాల గదులు, పరిసరాల పచ్చదనం - పరిశుభ్రత, రోడ్లు ఇత్యాది పనులు పక్కా మాస్టర్ ప్లాన్‌తో చేయడం జరుగుతుందన్నారు. భక్తులకు అన్ని సదుపాయాలు ఏర్పాటు చేసేలా అర్చకులతో కలిసి మాస్టర్ ప్లాన్ పైన చర్చించామన్నారు. 3,4 రోజుల్లో సీఎం కేసీఆర్ కొండగట్టుకు రానున్నారన్న ఆనంద్ సాయి.. 108 అడుగుల ఎత్తైన ఆంజనేయ స్వామి విగ్రహం ఏర్పాటు చేసే ఆలోచనలో సీఎం కేసీఆర్ ఉన్నారని తెలిపారు. అన్ని వైపుల నుండి అంజన్న విగ్రహం కనిపించేలా చర్యలు తీసుకుంటున్నామని ఆయన అన్నారు. కలెక్టర్ యాస్మిన్ భాషా, ఎస్పీ భాస్కర్, ఇతర ఉన్నతాధికారులతో ఆయన ప్రత్యేకంగా చర్చించారు. వారితో కలిసి ఆలయ పరిసరాలు, కొండలు తిరిగి పరిశీలించారు.

## 48 రోజుల పాటు స్కూళ్లకు ఎండాలకాలం సెలవులు..

(మొదటిపేజీ తరువాయి)

పరీక్షలు ప్రారంభించాలని ప్రభుత్వం జీవో జారీచేసింది. జూన్ 12న స్కూళ్లు రీఓపెన్ అవుతాయని విద్యాశాఖ అధికారులు తెలిపారు. ఎండలు మండిపోతుండటంతో మార్చి రెండవ వారం నుంచి ఒక పూట బడులను నడపాలని తెలంగాణ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. 10వ తరగతి పరీక్షలు ఏప్రిల్ 3 నుంచి 13వరకు జరుగుతాయి.

## శాసనసభ నిరవధిక వాయిదా

(మొదటిపేజీ తరువాయి)

అంశాలపై సమాధానాలు ఇచ్చారు. ఇవాళ ద్రవ్య వినిమయ బిల్లుపై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు సీఎం కేసీఆర్.

## కేసీఆర్ వల్ల తెలంగాణ రాలేదు..

హైదరాబాద్, ఫిబ్రవరి 12 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రం కేసీఆర్ ఒక్కడి వల్ల రాలేదని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క అన్నారు. ఎన్నో వందల మంది పోరాడితే సోనియా గాంధీ ఇచ్చారన్నారు. ఆదివారం అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ కాంగ్రెస్‌ను విమర్శించడం బాధాకరమన్నారు. స్వరాష్ట్రం ఏర్పడి ఎనిమిదిన్నర ఏళ్లు గడిచినా ఇప్పటి వరకు ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నీళ్లు, నిధులు, నియమకాలు ఇప్పటికీ అసంపూర్ణంగానే ఉన్నాయని వాటిని ప్రజలకు తీర్చాల్సిన బాధ్యత ప్రస్తుత ప్రభుత్వం పై ఉందన్నారు. ఈ క్రమంలోనే అసెంబ్లీని 28రోజులు నడపాలన్న విషయాన్ని గుర్తు చేశారు. కానీ ప్రభుత్వం ఏడు రోజుల్లోనే బడ్జెట్ సమావేశాలు ముగించారని భట్టి తెలిపారు. స్వరాష్ట్రంలో ఇప్పటి వరకు దాదాపుగా 17.39 లక్షల బడ్జెట్ను పెట్టినా, పేద ప్రజలకు న్యాయం జరగలేదన్నారు. నిరుద్యోలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉన్నదన్నారు. భూమిలేని నిరుపేదలకు వెంటనే పంపిణీ చేయాలన్నారు. భూ సేకరణ చేసి ఇంటి స్థలాలు ఇవ్వాలన్నారు. ప్రతి మండలంలో కేజీ నుంచి పీజీ వరకు ప్రభుత్వమే పాఠశాలలు నిర్మిస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. ప్రయివేటు యూనివర్శిటీల్లో ఫీజుల భారంతో చదువలేని పేద విద్యార్థులను ఆదుకోవాలన్నారు. దీంతో పాటు గ్రామ అభివృద్ధికి కృషిచేసే సర్పంచ్‌లకు వెంటనే పెండింగ్ బిల్లులు చెల్లించాలన్నారు.

## ప్రధాని మోదీపై సీఎం కేసీఆర్ పిట్టకథ..

హైదరాబాద్, ఫిబ్రవరి 12 (మనం న్యూస్): దేశ ఆర్థిక దుస్థితిపై పార్లమెంట్లో చర్చ జరగాల్సి ఉందని, అయితే, అలా జరగడం లేదని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. తెలంగాణ అసెంబ్లీలో ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధాని మోదీకి వాస్తవాలు చెప్పకుండా పొగడ్తలతో సరిపెడుతున్నారు. ఆయన కూడా వాటిని విని మురిసిపోతున్నారని ఎద్దేవా చేశారు. అన్నీ తెలిసే సమయానికి ఆయన మాజీ ప్రధాని అయిపోతారని విమర్శించారు. ఈ సందర్భంగా ఆసక్తికర కథను కేసీఆర్ చెప్పుకొచ్చారు. ''భారతదేశం 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ అవుతుందంటున్నారు. అది చాలా తక్కువ. అభివృద్ధికి సూచిక అయిన తలసరి ఆదాయంలో భారత్ 138వ స్థానంలో ఉంది. బంగ్లాదేశ్, భూటాన్, శ్రీలంక కంటే మన తలసరి ఆదాయం తక్కువ. దేశ ఆర్థిక దుస్థితిపై పార్లమెంట్లో చర్చ జరగాల్సి ఉంది. కానీ, అలా జరగట్లేదు. పైగా అక్కడ అందరూ మోదీని పొగుడుతున్నారు. పార్లమెంట్‌లో ఈ వ్యవహారం చూస్తుంటే నాకు ఒక కథ గుర్తుకు వస్తోంది. తిరుమల రాయుడనే రాజు ఉన్నాడు. దురదృష్టవశాత్తూ ఆయనకు ఒకటే కన్ను. ఇదే విషయంలో ఆయన బాధపడుతుంటాడు. అదే రాజ్యంలో ఒక కవి కూడా ఉన్నాడు. అతడికి ఏవో సమస్యలు. రాజుగారి దగ్గర బహుమానం పొందాలంటే ఆయన్ను పొగడాలని అందరూ సలహా ఇస్తారు. కవికి అవసరం ఉంది కాబట్టి, ఇష్టం లేకపోయినా 'అన్నాతిగూడి హరుడవు.. అన్నాతిని గూడనపుడు అసుర గురుండవు. అన్నా తిరుమలరాయ కన్నొక్కటే లేదు గానీ, కౌరవపతివే' అని కవిత్వం చెబుతాడు. అంటే, భార్యతో ఉన్నప్పుడు నువ్వు మూడు కళ్ల శివుడవు. ఆయన భార్య రెండు కళ్లతో కలిపి మూడు కళ్లు కలిగినవాడని అర్థం. ఇక భార్యతో లేనప్పుడు నువ్వు రాక్షసుల గురువైన శుక్రాచార్యుడంతటి వాడివి. శుక్రాచార్యుడికి ఒక కన్నుమాత్రమే ఉంటుంది కదా! ఆ ఒక్క కన్ను కూడా లేకపోతే నువ్వేమైనా తక్కువ వాడివా 'కౌరవపతి'. అంటే ధృతరాష్ట్రుడంతటి వాడివి' అని పొగుడుతాడు. ఇప్పుడు పార్లమెంట్‌లో ప్రధాని మోదీని ఉద్దేశించి ఇలాగే పొగుడుతున్నారు. మంచి పనులు చేయాలి.. అభివృద్ధి చేయాలని చెప్పకుండా 'బాగుంది.. బాగుంది..' అని చెబుతున్నారు. మాజీ ప్రధాని అయిన తర్వాత అప్పుడు అసలు సంగతి చెబుతారు. అయినా మాజీ ప్రధాని అంటే తక్కువా. మంచి ప్రదర్శన లేనప్పుడు కూడా అనవసరంగా పొగడటం మంచికి దారితీయదు'' అంటూ కేసీఆర్ ప్రధాని మోదీపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

## ఆల్‌టైం రికార్డు సృష్టించిన చికెన్ ధర..

(మొదటిపేజీ తరువాయి)

తెలిపింది. కోళ్ల ఫీడ్‌కు తీవ్ర కొరత ఏర్పడిందని, అందుకే పౌల్ట్రీ వ్యాపారులు బిజినెస్ నిలిపివేశారని చెప్పింది. ప్రస్తుతం కరాచీలో కేజీ చికెన్ ధర రూ.720గా ఉంది. ఇస్లామాబాద్, రావల్పిండి, సహా ఇతర నగరాల్లో ఈ ధర రూ.700-705గా ఉంది. పాకిస్తాన్‌లో రెండో పాపులర్ సిటీ అయిన లాహోర్‌లో కేజీ చికెన్ను రూ.550-600 మధ్య విక్రయిస్తున్నారు. చరిత్రలో కనీవినీ ఎరుగుని ఈ ధరలు చూసి చికెన్ ప్రియులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ధరలు ఎక్కువగా ఉండటం వల్ల ప్రోటీన్లు పుష్కలంగా చికెన్ను తినలేకపోతున్నామని చెబుతున్నారు. కోళ్లకు అందించే ఫీడ్కు కొరత ఎందుకు ఏర్పడిందనే విషయంపై ప్రభుత్వం విచారణ చేపట్టింది. చికెన్ ధరలను తగ్గించి ప్రజలకు ఊరటనిచ్చే ప్రయత్నం చేస్తోంది. పౌల్ట్రీ పరిశ్రమ పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థలో చాలా ముఖ్యమైన భాగం. దాని సరఫరా గొలుసుకు ఏవైనా అంతరాయాలు ఏర్పడితే దేశ ఆహార భద్రత, ఆర్థిక స్థిరత్వంపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతుందని పాక్ మీడియా పేర్కొంది.

## బస్తీ దవాఖానాల్లో మార్చి ఆఖరుకు 134 రకాల పరీక్షలు

(మొదటిపేజీ తరువాయి)

శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. బస్తీ దవాఖానాల్లో ఇప్పటివరకు కోటి మందికిపైగా ప్రజలు చికిత్స పొందారని తెలిపారు. ఇందులో ఉచితంగా లిపిడ్ ప్రొఫైల్, థైరాయిడ్ వంటి ఖరీదైన పరీక్షలు చేస్తున్నామని వివరించారు. మార్చి ఆఖరునాటికి 134 రకాల పరీక్షలు అందుబాటులోకి తీసుకొస్తామని వెల్లడించారు. బస్తీ దవాఖానాల్లో 158 రకాల మందులు ఉచితంగా అందిస్తున్నామన్నారు. వీటి ఏర్పాటు వల్ల ఉస్మానియా, గాంధీ ఆసుపత్రిపై ఓపీ భారం తగ్గిందన్నారు. ఏప్రిల్ నుంచి అన్ని జిల్లాల్లో న్యూట్రిషియన్ కిట్స్ అందిస్తామని చెప్పారు. అదేవిధంగా జీహెచ్ఎంసీ పరిధిలో త్వరలోనే 1540 ఆశా పోస్టుల భర్తీ చేపడతామన్నారు. క్రమంగా అన్ని జిల్లాల్లో మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేస్తామని హరీశ్‌రావు వెల్లడించారు.

## సీఎం కేసీఆర్ నోట ఈటల మాట.. గతం మరిచిపోనన్న రాజేందర్

(మొదటిపేజీ తరువాయి)

వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్రావుకు సీఎం కేసీఆర్ సూచించారు. 'ఈటల ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు మార్కెట్ ఇంటర్వెన్షన్ ఫండ్ అని పెట్టాం. ఈటల రాజేందర్ సభలో అనేక విషయాలను ప్రస్తావించారు. వాటిని స్వాగతిస్తాం.. వాటిపై చర్చిస్తాం..' అంటూ ఇలా పలు మార్లు ఈటల పేరును కేసీఆర్ ప్రస్తావించారు. సీఎం కేసీఆర్ అసెంబ్లీలో తన పేరును పలుమార్లు ప్రస్తావించడంపై ఈటల రాజేందర్ స్పందించారు. అసెంబ్లీ ఆవరణలో మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ.. ''సీఎం కేసీఆర్ అసెంబ్లీ వేదికగా నన్ను డ్యామేజ్ చేయాలని చూశారు. నన్ను డ్యామేజ్ చేసే వ్యూహంతోనే అలా మాట్లాడారు. ఒక అబద్ధాన్ని ఇటు చెప్పగలరు... అటూ చెప్పగల నాయకుడు కేసీఆర్. నన్ను చేసిన డ్యామేజ్ కడుక్కోవాలంటే ఎన్ని నెలలు పడుతుందో. ఈటల రాజేందర్ అసెంబ్లీకి రాకూడదని చేశారు. నామీద చేసిన దాడి.. అవన్నీ మరిచిపోలేదు. నా సూచనలకు స్పందించినంత మాత్రాన నేను పార్టీ మారను. ఎక్కడున్నా ఆ పార్టీకి విధేయుడిగా ఉంటా. బడ్జెట్ సమావేశాలు ఇంత తక్కువ రోజులు ఎప్పుడూ జరగలేదు. ప్రతిపక్షాలను అవమానపరిచేట్లు అధికార పార్టీ వ్యవహరించింది. మందబలం ఉందని మమ్మల్ని తిట్టే పని పెట్టుకున్నారు. అందరినీ సమానంగా చూసుకోవాల్సి ఉన్నా.. అది జరగడం లేదు. ఎస్ఐ, కానిస్టేబుల్ నియామకాల్లో చోటు చేసుకున్న లోపాలను సవరించాలని కోరినా పట్టించుకోలేదు. రాష్ట్రంలో ఉద్యోగులెవరూ మానసికంగా సంతోషంగా లేరు. ఇవాళ 12వ తేదీ అయినా.. జీతాలు రాలేదు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు అసంతృప్తిగా ఉన్నారు. రాబోయే రోజుల్లో బీజేపీ గెలుపు ఖాయం. నాకంటూ ఒక స్టేటస్ ఉంది... అందువల్లనే హుజూరాబాద్ ప్రజలు బీఆర్ఎస్‌ను ఓడించారు. నా సొంత అజెండా ఉండదు.. ప్రజా సమస్యలు చర్చించేందుకే అసెంబ్లీకి వచ్చాను. ప్రజా సమస్యలను చర్చించేందుకు ప్రభుత్వం పిలిస్తే వెళ్తా. డైట్ ఛార్జీల విషయంలో పిలిస్తే వెళతా'' అని ఈటల తెలిపారు.

## పంచాయతీ ఆఫీసుకు రూ.11.41 కోట్ల విద్యుత్ బిల్లు..

కామారెడ్డి, ఫిబ్రవరి 12 (మనం న్యూస్): విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో ఓ గ్రామ పంచాయతీ కార్యాలయానికి ఒక నెలకు ఏకంగా రూ.11.41 కోట్ల విద్యుత్ బిల్లు వచ్చింది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. కామారెడ్డి జిల్లాలోని మాచారెడ్డి మండలం కొత్తపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయానికి జనవరి నెలకు సంబంధించి రూ.11,41,63,672 విద్యుత్ బిల్లు వేశారు. దీంతో విద్యుత్ బిల్లును చూసిన సర్పంచి, కార్యదర్శి కంగుతిన్నారు. రూ.కోట్లలో కరెంట్ బిల్లు రావడంతో గ్రామస్థులు సైతం ఆందోళనకు గురయ్యారు. దీనిపై పంచాయతీ పాలకవర్గం, కార్యదర్శి, సర్పంచి విద్యుత్ అధికారులను నిలదీశారు. ఓవైపు గ్రామపంచాయతీలకు నిధులు లేక ఇబ్బందులు పడుతుంటే.. మరోవైపు విద్యుత్ అధికారులు ఏసీడీ ఛార్జీల పేరుతో భారం మోపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా పంచాయతీ కార్యాలయానికి రూ.కోట్లలో విద్యుత్ బిల్లు వచ్చిందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై మాచారెడ్డి ఏఈ వెంకటరమణ వివరణ కోరగా.. సాంకేతిక సమస్య కారణంగా విద్యుత్ బిల్లు రూ.కోట్లలో వచ్చిందని, ఉన్నతాధికారుల సహకారంతో బిల్లును పునరుద్ధరిస్తామని ఏఈ తెలిపారు.

## పతనమవుతున్న రాజ్యాంగ విలువలను కాపాడండి

**- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పాశం నరేశ్ రెడ్డి**

**- కేంద్ర సామాజిక న్యాయ శాఖ మంత్రి శ్రీ రామదాస్ అత్లేవాలాకు విజ్ఞప్తి**



నల్లగొండ, ఫిబ్రవరి 12 (మనం న్యూస్) : పతనపముపుతన్న రాజ్యాంగ విలును, ప్రజా స్వామ్యాన్ని కాపాడాలని సీనియర్ న్యాయ వాది, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పాశం నరేశ్ రెడ్డి కోరారు. కేంద్ర సామాజిక న్యాయ, సాధికారిత శాఖల మంత్రి శ్రీ రామదాస్ అత్లేవాలాను పాశ నరేశ్ రెడ్డి ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిసి రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్య విలువను కాపడటానికి కృషిచేయాలని విన్నవించారు. అనం తరం ఆయన మాట్లాడుతూ పతనమవుతున్న ప్రజాస్వామ్య, రాజ్యాంగ విలువల పరిరక్షణకై విద్యావంతులు, మేదావులు కృషి చేయాలని కోరారు. కొన్ని శక్తులు డా. బాబాసాహెబ్ అంబేద్కర్ ను రాజ్యాంగాన్ని అవమానపరిచేలా ప్రవర్తిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి వారు చేసే దాడులనుంచి రాజ్యాంగాన్ని పరిరక్షించు కోవాల్సిన బాధ్యత దేశ ప్రజలు, ప్రభుత్వానిదేనని విజ్ఞప్తి చేశారు. గాంధీ సిద్ధాంతాలను అనుసరించి కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని చేపట్టిన విధంగానే, అంబేద్కర్ బోధించిన విలువలు ప్రజలకు అందించడానికి, రాజ్యాంగం ప్రాము ఖ్యతను తెలుసుకోవడానికి ప్రజలకు రాజ్యాంగ ప్రతులను ప్రతి ఒక్కరికీ అందించాలని కోరారు. జాతీయ జెండా ప్రాముఖ్యతను తెలియజేయడానికి ఆగస్టు 15న హర్ ఘర్ తిరంగా జెండా కార్యక్రమం చేపట్టిన విధంగానే, అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14న ఇంటి ఇంటికీ రాజ్యాంగం కార్యక్రమాన్ని ప్రభుత్వమే చేపట్టేలా కృషి కేంద్రమంత్రిని కోరిట్లు ఆయన చెప్పారు. ఈ విషయాన్ని పార్లమెంటులో ప్రస్తావించి,మంత్రివర్గంలో చర్చిం చి రాజ్యాంగం పరిరక్షణకు కృషి చేయాల్సిందిగా ఆయన కేంద్రం మంత్రిని కోరారు.

## శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్‌ను కలిసిన రేఖ రాజు

**-ప్రమాణ స్వీకారం అనంతరం పుష్పగుచ్ఛం అందించిన నాయకులు**

**-ముదిరాజ్‌లకు అండగా కెసిఆర్ ప్రభుత్వం**



జనగామ, ఫిబ్రవరి 12, మనం ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు రాష్ట్ర అభివద్ధిలో భాగంగా ముదిరాజ్ కులానికి చెందిన బండ ప్రకాష్ ను తెలంగాణ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ గా ఎన్నుకోవడం తోపాటు ముదిరాజుల అభివద్ధి కోసం ఎనలేని కషి చేయడం అభినందనీయమని ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకురాలు రేఖ రాజు కొనియాడారు. శాసనమండలిలో ఆదివారం బండ ప్రకాష్ శాసన మండలి డిప్యూటీ చైర్మన్ గా ప్రమాణస్వీకారం అనంతరం వారిని కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వాల మాదిరిగా కాకుండా ముదిరాజుల అభివద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం వెన్ను తట్టి ప్రోత్సహిస్తుందని అన్నారు. ఈ తరుణంలో వచ్చే శాసనసభ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం కంకణ బద్దులుగా పనిచేస్తామని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక కులానికే కాకుండా అన్ని కులాలకు అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందే విధంగా వెసులుబాటు కల్పిస్తుందని అన్నారు. తెలంగాణ ప్రాంత అభివద్ధిని చూసి ప్రపంచ దేశాలే నివ్వరపోతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ పెద్ద మోసగాడు

**- కౌలు రైతు " రైతు " కాదట**

**- పంట నష్టపోతే ఒక్క రూపాయి నష్ట పరిహారం లేదు**

**- ఇది బీర్ల బార్ల తెలంగాణ**

**- పాదయాత్రలో వైఎస్ షర్మిల**



బచ్చన్నపేట, ఫిబ్రవరి 12, మనం న్యూస్ : రాబోయే ఎన్నికల్లో వైఎస్ఆర్ పార్టీని గెలిపిస్తే రాజశేఖర్ రెడ్డి సంక్షేమ పథకాలు మీ గడపలోకి తెస్తా అని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఉద్రేక ంగా అన్నారు. ఆదివారం వైఎస్ షర్మిల తలపెట్టిన పాదయాత్రలో భాగంగా ఆదివారం మండల కేంద్రంకు చేరుకొని ఆమె రోడ్ షో లో మాట్లాడుతూ కేసీఆర్ పెద్ద మోసగాడు, కేసీఆర్ కు ఓట్ల తోనే పని అని అర చేతిలో బంగారు తెలంగాణ అని చూపించారని అన్నారు. వ్యవసాయానికి సబ్సిడీ పథకాలు బంద్ పెట్టారు, పంట నష్టపోతే ఒక్క రూపాయి పరిహారం లేదు, కౌలు రైతు రైతే కాదటఅని అన్నారు. రెండో సారి పాలనలో ఒక్క ఉద్యోగం నింపలేదు లెటర్ రాసి మరి సూసైడ్ చేసుకుంటున్నారని అన్నారు. డిగ్రీలు, పిజి లు చదివి హమాలీ పని చేసుకోవాలా, పేదవాడికి బ్రతుకే లేని తెలంగాణ చేశారు అని అన్నారు. ఇది బీర్ల తెలంగాణ, బార్ల తెలంగాణ అని ఎద్దేవా చేశారు. ఇంత అప్పు చేసి మనకు బీడీ బిచ్చం కల్లు ఉద్దేర చేశారు. బిఆర్ఎస్ పార్టీ అకౌంట్ లో 860 కోట్లు ఉన్నాయన్నారు. కేసీఅర్ కమీషన్ లు ఆయన బిడ్డ లిక్కర్ స్కాంలు.. కొడుకు రియల్ ఎస్టేట్ రాష్ట్రాన్ని పట్టపగలు దోచుకొని బంగారు తెలంగాణ కాదు కేసీఅర్ కుటుంబం బంగారు కుటుంబం అయ్యిందన్నారు. ఈ ఏడాది ఎన్నికలు ఉన్నాయి కేసీఅర్ మళ్ళీ వస్తాడు మంచి మంచి మాటలు చెప్తాడు మళ్ళీ మళ్ళీ కేసీఅర్ మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. కాంగ్రెస్, బీజేపీ పూర్తిగా లొంగిపోయింది అధికార పక్షంతో కుమ్మక్కయ్యారు, ప్రతిపక్షం అమ్ముడు పోయిందిఅసలు సమస్యలు లేవని ఈ దుర్మార్గపు సర్కార్ చెప్తుంది అని అన్నారు. సమస్యలు ఉన్నాయని చూపిస్తూ 3 వేల 7 వందలు కిలోమీటర్లు పాదయాత్ర చేసానన్నారు.

## బండా ప్రకాష్‌ను అభినందించిన మంత్రి గంగుల



కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 12 (మనం న్యూస్): శాసన మండలి డిప్యూటీ చైర్మన్‌గా ఎన్నికైన బండా ప్రకాష్‌ను రాష్ట్ర పౌరసరఫరాలు, బిసి సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ అభినందించారు. ఆదివారం మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్‌లతో కలిసి శాసన మండలి ప్రాంగ ణంలో పుష్పగుచ్ఛం అందించిన గంగుల ప్రకాష్‌కు శుభాకాంక్షలు తెలి పారు. ఈ సందర్భంగా గంగుల కమలాకర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్‌కు బిసిలపై అనంతమైన ప్రేమ ఉందని, సంక్షేమం, అభివృద్ధిలో బిసిలకు ఎనలేని ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. రాజకీయ పదవుల్లోనూ వెనుకబడిన వర్గాలకే అగ్రతాంబూలం ఇస్తున్నారన్నారు. తార్కాణమే బిసి నేతకు శాసనమండలి డిప్యూటీ చైర్మన్ పదవి కట్టబెట్టడమని తెలిపారు. ఎంపి బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

# సమైక్యత.... భ్రమేనా..!

**- 2019 నుండి రగులుతున్న కుంపట్లు**

**- నవ్విపోదురుగాక.... నాకేంటి.... అన్న చందంగా కాంగ్రెస్ తీరు**

**- ఈ ఎన్నికల ఏడాది.. ఏంటి ఈ గోడవలు**

**- హస్తం నేతలు, కార్యకర్తల, అభిమానుల్లో అయోమయం**

**- ఐక్యత లేకుంటే భారీ మూల్యం చెల్లించక తప్పదనేది బహిరంగ రహస్యం**





సూర్యాపేట, ఫిబ్రవరి 12, మనం ప్రతినిధి: సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ నేతలలో గ్రూప్ రాజకీయాలు తారా స్థాయికి చేరుకుంటున్నాయి. ఒకరి ఎడ్డెం మంటే.... మరోకరు తెడ్డం అన్నట్టుగా నాయకుల తీరును చూస్తే ఇట్టే అర్థం అవుతుంది. టిపిసిసి అధ్యక్షుడుగా ఎనుముల రేవంత్ రెడ్డి పార్టీ పగ్గాలు చేపట్టిన నాటినుండి అటు రాష్ట్రంలోనే కాదు, ఇదు పేట నియోజకవర్గంలో కూడా గ్రూప్ రాజకీయాలకు తెరలేపింది. సుదీర్ఘ కాలం కాంగ్రెస్ పార్టీ నుండి అసెంబ్లీకి 5 పర్యాయాలు ప్రాతినిధ్యం వహించి ఉమ్మడి రాష్ట్రంలో రెండు సార్లు మంత్రిగా పని చేసిన రాంరెడ్డి దామోదర్‌రెడ్డి.... తాను క్యాడర్ బేస్ ఉన్న లీడర్‌నని చెబుతుంటే... మరోక నేత టిడిపి నుండి కాంగ్రెస్ లోకి వలస వచ్చిన పటేల్ రమేష్‌రెడ్డి.... తాను లోకల్ అంటు హస్తం పార్టీలో హంగామ సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు. కనీసం జిల్లా కాంగ్రెస్ పార్టీ అనుమతి లేకుండా స్వత హగా కార్యక్రమాలు చేపడుతూ జిల్లా కాంగ్రెస్ పార్టీకి పక్కలో బల్లెంలా మారారు..... తాజాగా రాహుల్ గాంధీ హాత్‌జోడో యాత్రకు మద్దతుగా తెలంగాణ ప్రదేశ్ కమిటీ చేపట్టిన హత్‌సేహత్‌జోడో అభియాన్ పాదయాత్ర నేపథ్యంలో సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీలో కుంపట్లు రేపుతుంది. ఇదేమి కొత్తకాదు గత 2019 నుండి పేట నియోజకవర్గంలో పార్టీ రెండుగా చీలి ఎవరి ఎజెండాలో వారే పని చేసుకుపోవడం పరిపాటిగా మారింది..... వీరిని ఏకదాటిపైకి తెచ్చే ప్రయత్నం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధిష్టానం చేయలేదనేది బహిరంగ రహస్యం. రెండుగా చీలిపోయిన పార్టీలో దామోదర్‌రెడ్డి వర్గంగా ఉన్న జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ పలుమార్లు ఇరు వర్గాలను ఏకదాటిపైకి తెచ్చే విషయంలో విఫలమయ్యారనే విమర్శ ఆ పార్టీ నాయకులనుండే వినిపిస్తుంది.... కాని జిల్లా అధ్యక్షుడిగా తాను పార్టీ అనుమతిలేని కార్యక్రమాలు చేపడుతున్నారని రాష్ట్ర పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లానని, అంతేకాకుండా నాలుగు సార్లు జిల్లా కమిటీ నుండి నోటిసులు జారీ చేసిన ఫలితంలేకుండా పోయిందని, జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న తమ సన్నిహితులతో అన్నట్లు తెలుస్తుంది. ఈ ఏడాది శాసన సభ ఎన్నిక లు జరగనున్న నేపథ్యంలో ఇలాంటి గ్రూప్ రాజకీయాలు ఏర్పడటంతో... కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు అయోమయానికి గురవుతున్నారు. గ్రూప్ రాజకీయాలకు చెక్ పెట్టాల్సిన అధిష్టానం నిమ్మకు నీరేత్తినట్లుగా ఉండటం హస్తం పార్టీ కార్యకర్తలను విస్మయనికి గురి చేస్తుఌది.... నియోజకవర్గంలో ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన తరుణంలో ఇలాంటి సొంత పార్టీ గ్రూప్‌లో నేతల తగాదాలతో రోడ్డున పడ్డట్టైంది..... ఈ నేతల తీరును చూసి నవ్విపోదురుగదా నాకేంటి అన్న చందంగా కాంగ్రెస్ పార్టీ తీరు ఉందని ఆ పార్టీ నేతలే చెవులు కొరుక్కుంటున్నారు..... కొన్ని నియోజకవర్గలాలో క్యాడర్ ఉన్న సరైన లీడర్ లేకుండా ఉంటే, ఇక్కడ మాత్రం క్యాడర్ లీడర్ రెండుగా చీలి తమ నేత అంటే... తమ నేత అంటు.... ఎవరికివారే చెప్పుకుంటు నియోజకవర్గంలో క్యాడర్‌కు సెగలు పుట్టిస్తున్నారు.... అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో ఇలా గ్రూప్ తగదాలు కొనసాగటంతో.... ఎన్నికల్లో హస్తం పార్టీ భారీ మూల్యమే చెల్లించుకునే పరిస్థితి ఏర్పడుతుందని, పార్టీ అభిమానులు వాపోతున్నారు..... పేట నియోజకవర్గంలో ఇప్పటికి కాంగ్రెస్ పార్టీకి చెక్కు చెదరని క్యాడర్ ఓటు బ్యాంక్ ఉన్నది. కానీ నాయకుల గ్రూప్ తగాదాలతో పార్టీ పరిస్థితి ఎటువైపుకు దారితీస్తుందోనని అయోమయంలో కార్యకర్తలు కొట్టుమిట్టాడుతున్నారు.... ఇప్పటికైన రాష్ట్ర అధినాయకత్వం ఇరు వర్గాల మధ్య సఖ్యతతో మేదిలే లా చేసే ప్రయత్నం చేస్తుందో లేదో చూడాలి మరి.... లేకుంటే ఎంతో ఘన చరిత్ర గల కాంగ్రెస్ పార్టీ ఈ సారి కూడా హ్యాట్రిక్ అపజయం పాలయ్యే అవకాశం లేకపోలేదు.

# పేద ప్రజల సంక్షేమం కాంగ్రెస్‌తోనే

**-కేసీఆర్ పాలనతో ఆగమైపోయిన తెలంగాణ**

**-ఇంటింటికి హాత్ సే హాత్ జోడో యాత్ర**

**-పార్టీ నిర్ణయాలకు కట్టుబడి పని చేస్తాం**

**-కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తీక గౌడ్**







దుబ్బాక టౌన్, ఫిబ్రవరి 12, మనం న్యూస్: పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం కృషి చేసేది కాంగ్రెస్ పార్టీయేనని, రానున్న రోజుల్లో రాహుల్‌గాంధీ సారధ్యంలో దేశంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం తథ్యమని కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తీక గౌడ్ అన్నారు. ఆదివారం రోజున హాత్ సే హాత్ జోడో యాత్రను దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని లచ్చపేటలో ప్రారంభించి ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అందించనున్న సేవలను వివరించారు. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర అనుసం. దానంగానే హాత్ సే హాత్ జోడో యాత్రను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం దుబ్బాక పట్టణంలోని బాలాజీ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ దేశంలో నరేంద్రమోదీ సారధ్యంలో నిత్యావసర వస్తువుల ధరలు అధికంగా పెరిగి సామాన్యుల బతుకులను చిందరవందర చేస్తున్నాయన్నారు. గత కాంగ్రెస్ పాలనలో ప్రజా సంక్షేమం కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారని, కానీ నేడు బీజేపి ప్రభుత్వం ప్రజల పట్ల అధిక భారం వేస్తూ ప్రజలను నట్టేట ముంచుతుందన్నారు. ఇందిరమ్మ రాజ్య స్థాపన కోసం కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు రాహుల్‌గాంధీ ప్రజా సమస్యల పరిష్కారం కోసం భారత్ జోడో యాత్రను చేపట్టారన్నారు. ఆనాడు రాహుల్‌గాంధీ పాదయాత్ర మొదలు చేస్తే మూడు రోజుల కంటే ఎక్కువ రోజులు చేయలేరని ఎద్దేవా చేశారని, కానీ దిగ్విజయంగా వేల కిలోమీటర్లు నడిచి ప్రజా సమస్యలను తెలుసుకొని వారికి భరోసా కల్పించారన్నారు. ఇటు రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి కృషి చేస్తుందని చెప్పుకుంటూనే రైతాంగాన్ని మోసం చేస్తుందని, నీళ్లు, నిధులు, నియామకాల కోసం ఏర్పడ్డ తెలంగాణ కేసీఆర్ కుటుంబ పాలనలో చిక్కుకొని ఆగమైపోయిందన్నారు. దుబ్బాక నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామంలో యాత్రను చేపట్టడం జరుగుతుందని, పార్టీ ఆదేశాల మేరకు కట్టుబడి ఉంటానని, టికెట్ ఎవరికిచ్చినా కలిసిమెలిసి పని చేసి దుబ్బాక నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా కృషి చేస్తామన్నారు. రానున్న రోజుల్లో అందరినీ కలుపుకొని ఈ పాదయాత్రను చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు మద్దుల సోమేశ్వర్‌రెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షులు మజర్, ఓబిసి జిల్లా చైర్మన్ సూర్యవర్మ, నాయకులు కమలాకర్, సంజీవరెడ్డి, గుడికందుల కిష్టారెడ్డి, పరికి బాలా గౌడ్, అందె రాజిరెడ్డి, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సుడా చైర్మన్ కప్-2023



కరీంనగర్, ఫిబ్రవరి 12 (మనం న్యూస్): సుడా చైర్మన్ జివి.రామకృష్ణారావు సౌజన్యంతో ఒకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ రూపకర్త వసంత్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సుడా చైర్మన్ కప్-2023 ఇంటర్ స్టేట్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీలను ఆదివారం స్థానిక అంబేద్కర్ స్టేడియంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. అనంతరం వినోద్ కుమార్ మాట్లాడుతూ పోటీల్లో పాల్గొనేందుకు అనేక మంది రావడం ఆహ్వానించదగ్గ విషయమని, ఇంత మంది విద్యార్థులను కరాటే పోటీల్లో పాల్గొనేందుకు ప్రోత్సాహం అందించిన వారి తలితండ్రులను ప్రశంసించారు. పోటీలో గెలుపు, ఓటములు సహజమని, పోటీల్లో పాల్గొనడం గొప్పవిషయమన్నారు. తాను కరీంనగర్ ఎంపీగా ఉన్నపుడు స్మార్ట్ సిటీ కింద తెచ్చిన నిధులతో ఇండోర్ స్టేడియం నిర్మించినట్లు గుర్తు చేశారు. కరాటే యుద్ధ విద్యయే గాక క్రమశిక్షణకు మారుపేరుగా నిలుస్తుందన్నారు. గత 40 సంవత్సరాలుగా వసంత్ కుమార్ ఎంతో మందికి కరాటే విద్యను అందించి మెరికలుగా తీర్చిదిద్దారని పేర్కొంటూ ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారదాసు లక్ష్మణ్ రావు, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ గౌడ్, నగర మేయర్ యాదగిరి సునీల్ రావు, షిహాన్, సంపత్ కుమార్, కె.మొండయ్య, సీనియర్ బ్లాక్ బెల్టర్ ప్రదీప్ కుమార్, మన్నాన్, లింగయ్య, శ్రీనివాస్, నర్సింహులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



కరీంనగర్ కలెక్టరేట్, ఫిబ్రవరి 12(మనం న్యూస్): స్థానిక విద్యానగర్ 39వ డివిజన్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారి బ్రహ్మోత్సవాలు గత నాలుగు రోజులుగా వైభవంగా జరుగు తున్నాయి. ఈ సందర్భంగా ఆదివారం నిర్వహించిన ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన కళ్యాణ వేడుకల్లో స్థానిక పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో స్వామివారికి పట్టు వస్త్రాలు,పుస్తె మట్టెలు,తలంబ్రాలు సమర్పించారు. అనంతరం 17వ డివిజన్ ఆలయంస్వామివారికి ఘనంగా శోభయాత్ర నిర్వహించారు.

## ముఖ్యమంత్రిని కలిసిన పాడి కౌశిక్‌రెడ్డి



హుజూరాబాద్‌టౌన్, ఫిబ్రవరి 12,(మనం న్యూస్) : ప్రభుత్వ విప్‌గా నియామకమైన పాడి కౌశిక్‌రెడ్డి ఆదివారం ముఖ్యమంత్రి కేసీఆర్‌ని మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగా పూల మొక్కను అందించి అశీర్వచనాలు తీసుకున్నారు.తనపై నమ్మకంతో విప్ పదవి బాధ్యతలను అప్పగించినందుకు గాను ముఖ్య మంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

## మైనార్టీల సంక్షేమం పట్ల సోయిలేని మంత్రి గంగుల

**- మైనార్టీలను కేవలం ఓట్ల కోసమే వాడుకుంటున్నారు**

**- కనీస వసతులకు నోచుకోని ప్రాంతాలే ఇందుకు నిదర్శనం**

**- కరీంనగర్ సిటి కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి**



కరీంనగర్, ఫిబ్రవరి 12 (మనం న్యూస్: మంత్రి గంగుల కమలాకర్ కు మైనారిటీల ఓట్లు దండుకోవడమే తెలుసని, వారికి కనీస సౌకర్యాలు కల్పించాలన్న సోయి కూడా ఆయ నకు లేదని నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆరోపించారు. ఎన్నికల సందర్భంగా ఎన్నో హామీలు గుప్పిస్తున్న కమలాకర్, అనంతరం మైనార్టీల పట్ల కన్నెత్తి చూడడం లేదన్నారు. నగరంలోని మైనార్టీల నివాస ప్రాంతాల్లో కనీస వసతులు కూడా కల్పించకపోవడమే ఇందుకు నిదర్శనమని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపడుతోన్న హాత్ సే హాత్ జోడో పాదయాత్రలో భాగంగా ఆదివారం ఆయన 5, 27, 28 డివిజన్లలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి గంగుల కమలాకర్ మైనారిటీలను ఓటు బ్యాంక్ గా మాత్రమే చూస్తున్నారని, వారు నివసిస్తున్న కాలనీల అభివృద్ధిపై చిత్తశుద్ధి లేదని పేర్కొన్నారు. కార్పొరేటర్ల నివాసాలున్న దగ్గరనే రోడ్లు, మురికి కాలువలు వేసుకున్నారని, మిగతా ప్రాంతాల్లో పరిస్థితి అధ్వాన్నంగా తయారైందన్నారు. హుస్సేనీపు రలో ఉర్దూ మీడియం పాఠశాల నిర్మాణానికి మంత్రి శంఖుస్థాపన చేసి రెండు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ, ఇప్పటికి అతీగతీ లేదనీ, కనీస సౌకర్యాలు లేని అద్దె భవనంలో కొనసాగుతోన్న పాఠశాలలో విద్యార్థులకు సరిపడా ఉపాధ్యాయులు కూడా లేరని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ పాలనలోనే మైనార్టీలతో పాటు బడుగు, బలహీనవర్గాలకు సముచిత ప్రాధాన్యం లభించిందన్నారు. రాష్ట్రంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం, ఆ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు కేవలంఓట్ల రాజకీయాలు చేస్తున్నారని, ప్రజల సంక్షేమం,ఆయాప్రాంతాల అభివృద్ధిని పూర్తిగా విస్మరిస్తున్నారని నరేందర్‌రెడ్డి విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్ధతుగా నిలిచి కేవలం హామీలతో కాలం వెళ్లబుచ్చుతున్న పాలకులకు తగిన రీతిలో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు షబానా మహమ్మద్, షేక్ షెహెన్ష, మహమ్మద్ అబ్దుల్ భారీ, హనీఫ్, సిరాజొద్దిన్, అనిల్ కుమార్, సమద్ నవాబ్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, గడ్డం విలాస్ రెడ్డి, ఎండి.చాంద్, శాయిద్ ఆఫిద్, తమ్మడి ఎజ్రా, కీర్తి కుమార్, ముక్క భాస్కర్, ముల్కల కవిత, ఎగ్గడి శారద, ఇమామ్, నదీమ్, అష్రాఫ్, అజ్మత్ తదితరులు పాల్గొన్నారు.

# కరెంటు కోతలపై అన్నదాతల ఆగ్రహం

## పెట్రోల్ బాటిల్లతో నిరసన

## రోడ్డుపై బైఠాయించి ధర్నా

## పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన

నెక్కొండ, ఫిబ్రవరి 12, మనం న్యూస్ : కరెంటు కోతలపై అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ పెట్రోల్ బాటిళ్లు పట్టుకొని రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సంఘటన వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో ఆదివారం చోటుచేసుకుంది. మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన రైతులు కరెంటు కోతలపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ మండల కేంద్రంలో రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. గత వారం రోజుల క్రితం గ్రామానికి చెందిన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ కాలిపోగా పలుమార్లు విద్యుత్ అధికారులకు చెప్పినప్పటికీ పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. రైతుల పంటలు ఎండిపోతున్నాయని విద్యుత్ అధికారులకు విన్నవించుకున్న సమస్యను పరిష్కరించలేదని దీంతో విసుకు చెంది నిరసన తెలిపినట్లు రైతులు వెల్లడించారు. లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి పంట చేతికి వచ్చే సమయంలో కరెంటు కోతలతో పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొందన్నారు. రైతులకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని లేని పక్షంలో విద్యుత్ సబ్ స్టేషన్ లను ముట్టడిస్తామని హెచ్చరించారు. ప్రధాన రహదారిపై రైతులు బైఠాయించి నిరసన తెలుపడంతో వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న నెక్కొండ ఇన్చార్జ్ ఎస్ఐ తోట మహేందర్ సంఘటన స్థలానికి చేరుకొని విద్యుత్ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని రైతులకు హామీ ఇవ్వడంతో వారి ధర్నాను విరమించుకున్నారు. ఈ కార్యక్రమంలో లావుడ్యా తిరుమల్, బానోతు రాజేందర్, చిన్న తిరుమల్, సురేష్, విజయ్, బిచ్చ, రమేష్, బొల్లెబోయిన సురేష్, శ్రీను, రవి, సీతారాం, సామ్య తదితర రైతులు పాల్గొన్నారు.



# ఉమ్మడి వరంగల్ జిల్లా

## మున్నూరు కాపుల సమస్యలను ప్రస్తావించిన ఎమ్మెల్యే శ్రీధర్ బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు

కాటారం,ఫిబ్రవరి 12.మనంన్యూస్: తెలంగాణ రాష్ట్రంలో మున్నూరు కాపు సమస్యలను పరిష్కరించాలని మంథని ఎమ్మెల్యే,మాజీ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు అసెంబ్లీ చర్చల్లో ప్రస్తావించడం పట్ల మున్నూరు కాపు సంఘం మండల శాఖ అధ్యక్షుడు తోట కోటేష్ శ్రీధర్ బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.మున్నూరు కాపు సంఘానికి హైదరాబాదులో భూమి కేటాయించి ప్రత్యేక భవనం నిర్మించాలని, మున్నూరు కాపు సంఘానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధి కేటాయించాలని శ్రీధర్ బాబు ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం పట్ల కోటేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## గీత కార్మికుల సమస్యలను అసెంబ్లీ చర్చల్లో ఎమ్మెల్యే శ్రీధర్ బాబు ప్రస్తావించటం పట్ల హర్షం

కాటారం,ఫిబ్రవరి 12.మనంన్యూస్: గీత కార్మికుల సమస్యలు,గౌడ కులస్తుల సమస్యలు పరిష్కరించాలని మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు అసెంబ్లీ చర్చల్లో ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం పట్ల గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు మారగోని శంకర్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు.గీత కార్మికులకు సంబంధించి నీరా పాలసీతో పాటు వారికి సంబంధించిన అనేక అంశాలను పరిష్కారం చేయాలని ఈ సందర్భంగా శ్రీధర్ బాబు డిమాండ్ చేశారని, కొత్త సొసైటీలకు తక్షణమే గుర్తింపు ఇవ్వాలని పేర్కొనడం పట్ల శ్రీధర్ బాబుకు మారుగోని శంకర్ గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.వృత్తిలో భాగంగా చనిపోయిన గీత కార్మికులకు ఎక్స్ గ్రేషియా పెంచాలని,మెడికల్ కు సంబంధించి చాలా విషయాలను అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే శ్రీధర్ బాబుకు శంకర్ గౌడ్ గీత కార్మికుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## భట్రాజు సంఘం జిల్లా కమిటీ ఎన్నిక

### జిల్లా అధ్యక్షులుగా ఎర్రం కిషన్ రాజు



మల్హర్, ఫిబ్రవరి 12, మనం న్యూస్: జయశంకర్ భూపాలపల్లి జిల్లా భట్రాజు సంఘం ఎన్నికలను ఆదివారం నాడు కొయ్యూరు గ్రామంలో ఎన్నుకున్నారు. భట్రాజు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు దేవరాజు విష్ణువర్ధన్ రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రతికంఠం పూర్ణచందర్ రాజు ఆదేశాల మేరకు, ఎన్నికల అధికారి చెన్నమాధవుని సీవీ జయరామ రాజు, ఎన్నికల పరిశీలకులు చెన్నమాధవుని సురేందర్ రాజు, ముఖ్య సలహాదారు పోనుగంటి దయాకర్ రాజు ఆధ్వర్యంలో భూపాలపల్లి జిల్లా భట్రాజు సంఘం ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో గౌరవ అధ్యక్షులుగా ఈలపంటి రాఘవేంద్ర రాజు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా భట్రాజు సంఘం అధ్యక్షులుగా ఎర్రం కిషన్ రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా ఎర్రం నర్సింహ రాజు, ప్రధాన కార్యదర్శిగా కేసిపెద్ది సంతోష్ రాజు, కోశాధికారిగా ఎర్రం అభినయ్ రాజు ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా ఎర్రం సాయి కుమార్ రాజు, ఈలపంటి మంజుల, కేశిపెద్ది సంధ్యారాణి, ఎర్రం వికాస్ రాజు, ఎర్రం రాజు వెంకటేశ్వర్ రాజు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా భట్రాజు సంఘం నూతన అధ్యక్షులు ఎర్రం కిషన్ రాజు మాట్లాడుతూ.. జిల్లా అధ్యక్షులుగా తనను ఎన్నుకున్న సభ్యులందరికీ, భట్రాజు సంఘం రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. భట్రాజు కులస్తుల ఐక్యతకు తమ వంతుగా కృషి చేస్తామని ఎర్రం కిషన్ రాజు అన్నారు.

## ఎల్బీనగర్ 2 ఆధ్యాత్మిక చింతనాతోనే మానసిక ప్రశాంతత: ఫైట్ మాస్టర్స్ రామ్ లక్ష్మణ్




ఎల్బీనగర్ ఫిబ్రవరి 12(మనం న్యూస్): ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత అని ఫైట్ మాస్టర్ రామ్ ,లక్ష్మణ్ లు అన్నారు. ఆదివారం ఆర్కే పురం లో నీ వాసవి ఆధ్యాత్మిక కేంద్రం లో ఏర్పాటు చేసిన పిరమిడ్ మెడిటేషన్ శాటిలైట్ హిందీ ఛానల్ ను వారు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ వందల ఎండ్ల నుండే భారతదేశంలో మెడిటేషన్ జీవనంలో ఒక భాగంగా ఉన్నదని అన్నారు. ఆధ్యాత్మికత తోటి ఒత్తిడి తగ్గుతుందని తద్వారా జీవన విధానంలో ఎన్నో మంచి మార్పులు వస్తాయన్నారు. ప్రపంచంలోనే మొట్టమొదటి పిరమిడ్ మెడిటేషన్ చానల్ ఆవిర్భవించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ అన్ని రాష్ట్రాల్లో ఈ ఛానల్ ప్రగతి పథంలో దూసుకు వెళ్తుందన్నారు.ప్రతి మానవుడు ఆరోగ్యంగా ఉండాలనేదే లక్ష్యంతో ఈ ఛానల్ ను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దట్ల హనుమంత రాజు, మారం శివప్రసాద్, రాందాస్, దీప్తి, బాలకృష్ణ ,రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ మేళను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు: ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



ఎల్బీనగర్ ఫిబ్రవరి 12(మనం న్యూస్)నిన్న సరూర్ నగర్ స్టేడియంలో జరిగిన జాబ్ మేళా కార్యక్రమంలో దాదాపు 25,000 వేల మంది అభ్యర్థులు పాల్గొనడం జరిగింది.దానిలో భాగంగా నిన్న రాత్రి వరకు దాదాపు 1264 మందికి అప్పటికప్పుడు నియమకపత్రాలు ఇవ్వడం జరిగింది.మరో 6000 వేల మందికి వాట్సాప్ ద్వారా నియమకపత్రాలు పంపడం జరిగింది.రేపటి నుంచి మరో పది రోజుల్లో మరో 6000 వేల మందికి ఉద్యోగాలు రానున్నాయి అని తెలిపారు.దాదాపు 70% మంది అభ్యర్థులు ఎల్.బి.నగర్ నియోజకవర్గ అభ్యర్థులకు,30% ఇతర రాష్ట్రాల వారికి ఉద్యోగం ఇవ్వడం జరిగింది.ఉద్యోగం రాలేదని బెంగ పడకుండా ఎవరు ఉండొద్దు.రాబోయే రోజుల్లో మిగతా వారికి కూడా ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇచ్చారు.పది,ఇంటర్ నందు పాస్ మరియు ఫెయిల్ అభ్యర్థులు తమకు ఉద్యోగం రాదని బెంగపడేవారు.కానీ నిన్న జరిగిన జాబ్ మేళా నందు పదవ తరగతి వారికి కూడ ఉద్యోగం రావడం జరిగింది. వారికి 10,000 రూపాయల వరకు జీతం కాకుండా ఈ.ఎస్.ఐ,పి.ఎఫ్,టీ.ఏ.కూడా ఇస్తామని కంపెనీ వారు తెలిపారు.భవిష్యత్ నందు తమ కాళ్ళ మీద తాము నిలబడగలం అని వారికి ఒక భరోసా రావడం జరుగుతుంది అని తెలిపారు.రాబోయే రోజుల్లో మరొక జాబ్ మేళా ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాకు సహాయ,సహకారాలు అందించిన మంత్రి శ్రీనివాస్ గౌడ్ కి మరియు మాజీ కార్పొరేటర్లకు,పలు విభాగాల చైర్మన్లకు,సీనియర్ నాయకులకు,డివిజన్ అధ్యక్షులకు,మహిళా అధ్యక్షురాళ్లకు,మాజీ అధ్యక్షులకు,పలు విభాగాల కమిటీ సభ్యులకు,ఉద్యమకారులకు,మహిళలకు,కార్యకర్తలకు,నా అభిమానులకు,వాలంటీర్లకు,వివిధ కంపెనీ మేనేజర్లకు తదితరులకు నా హృదయ పూర్వక ధన్యవాదాలు.

## నూతన వస్త్రఫల పుష్ప అలంకరణలో పాల్గొన్న మహేష్ అగర్వాల్

### గోశాల రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మహేష్ అగర్వాల్

రాయపర్తి, ఫిబ్రవరి 12, మనం న్యూస్ : మండలం లోని కొలనుపల్లి గ్రామశివారు జయరాం తండ లో అదివారం గోశాల రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ అగర్వాల్ లవుద్య సురేష్ శోభ దంపతుల కూతురు సింధు నూతన ఫల పుష్ప వస్త్రలంకరణ లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారి సింధు నిండు నూరేళ్ల సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలు, అభయ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గోషాలాధ్యక్షులు గాడిపెల్లి రాజేశ్వర రావు, లకావత్ భాస్కర్, లావుద్య మంజ్యా, రవీందర్, భానోత్, గణేష్, సుధాకర్, రందన్, గడ్డం కిరణ్, లింగం, సోమన్న తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివద్ధిలో సర్పంచ్ కీలక పాత్ర పోషిస్తున్నారు



భీమదేవరపల్లి, ఫిబ్రవరి 12, మనం న్యూస్ : మండలంలోని విశ్వనాథ కాలనీ సర్పంచ్ పై కొన్ని పత్రికలలో వచ్చిన వార్త కథనాలు తప్పుగా వచ్చాయని మేము గుడికి సంబంధించిన అభివద్ధికై మాట్లాడితే పాత్రికేయులు గ్రామపంచాయతీ నిధులు, అభివద్ధిపై మాట్లాడినట్లు సర్పంచ్ మాకొద్దని పేర్కొన్నట్లు వార్త రావడం ఖండిస్తున్నామని తప్పుడు వార్తలు ప్రచురితం అయ్యాయని మాకు మా సర్పంచ్ కు ఎటువంటి విభేదాలు లేవు గ్రామ అభివద్ధిలో సర్పంచ్ కీలక పాత్ర పోషిస్తున్నారని వారిపై ఎటువంటి నిరాధారమైన ఆరోపణలు చేయలేదని సర్పంచ్ వల్లపు వనిత పై వచ్చిన వార్తను గ్రామస్తులుగా ఖండిస్తున్నాము అని బొమ్మిశెట్టి కుమార్, వల్లెపు వీరయ్య, వల్లెపు మొగిలి, గ్రామపంచాయతీ ఎదురుగా పాత్రికేయుల సమావేశం ఏర్పాటుచేసి వివరణ ఇచ్చారు.

## సీత్ల మాత ఆలయానికి ఆర్థిక సహకారం అందిస్తా

### గోశాల రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మహేష్ అగర్వాల్

రాయపర్తి, ఫిబ్రవరి 12, మనం న్యూస్ ... గిరిజనుల ఆరాధ్య దైవం సీత్ల భగవాన్ ఆలయ నిర్మాణానికి తన వంతు ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తానని గోశాల రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మహేష్ అగర్వాల్ అన్నారు. ఆదివారం మండలంలోని కొలనుపెల్లి గ్రామ శివారులోని జయరాం తండాలో జరిగిన సురేష్ శోభ దంపతులకు కూతురు సిందుజ నూతన వస్త్ర బలం పుష్ప కార్యక్రమానికి హాజరై సింధుజ ను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తండా ప్రజల కోరిక మేరకు తన వంతు సహాయంగా సహకారం అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గోశాల అధ్యక్షులు గడిపల్లి రాజేశ్వరరావు, గోశాల ప్రతినిధులు గ్రామస్తులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఒత్తిడి లేకుండా ఇష్టపడి పరీక్షలు రాయాలి




భువనగిరి, ఫిబ్రవరి 12(మనం న్యూస్) : విద్యార్థులంతా ఈ పోటీ ప్రపంచంలో ఒత్తిడి లేకుండా ఇష్టపడి పరీక్షలు రాసి వారి లక్షా ్యలను సాధించాలని భువనగిరి పట్టణ ఎస్సై కృష్ణయ్య అన్నారు. ఆదివారం పట్టణ కేంద్రంలో ఎస్ఎఫ్ఐ భువనగిరి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ జిల్లా స్థాయి టాలెంట్ టెస్టును పట్టణంలోని మదర్ థెరిస్సా హైస్కూల్లో పరీక్షను నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు యదువును ఇష్టపడి చదవాలని, జీవితాన్ని మార్చేది చదువు ఒకటే అని అన్నారు. భయాందోళనలు పోవడానికి టాలెంట్ టెస్టులు ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్యుటిఎప్ జిల్లా ప్రధానకార్యదర్శి ముక్కెర్ల యాదయ్య, జిల్లా కార్యదర్శి సంగు వనిత, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు, స్కూలు ప్రిన్సిపాల్ సురేష్, పట్టణ అధ్యక్షకార్యదర్శులు ఈర్ల రాహుల్, చింతల శివ తదితరులు పాల్గొన్నారు.

## నాయకపోడు సేవా సంఘం రుద్రారం గ్రామ కమిటీ ఎన్నిక



మల్హర్, ఫిబ్రవరి 12, మనం న్యూస్: ఆదివాసి నాయకపోడు సేవా సంఘం రుద్రారం గ్రామ కమిటీ ఎన్నికలను జిల్లా అధ్యక్షులు గొట్టం భూమయ్య, ప్రధాన కార్యదర్శి గుంటి రమేష్ ఆధ్వర్యంలో ఆదివారం నాడు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా పొట్ల శ్రీను, గ్రామ శాఖ అధ్యక్షులుగా పెరుమాండ్ల నరేందర్, ఉపాధ్యక్షులు బైరవేణి తిరుపతి, ప్రధాన కార్యదర్శి గాదె సంజయ్, సహాయ కార్యదర్శిగా గుంటి సంపత్, కోశాధికారిగా మద్దె జనార్దన్, ప్రచార కార్యదర్శి గడ్డం రాజు, సలహాదారుగా గాలి కిరణ్, సాంస్కృతిక శాఖ మద్దె బుచ్చయ్య ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు పెరుమాండ్ల నరేందర్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షులు గొట్టం భూమయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటి రమేష్, సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గాదె గట్టయ్య, గాలి లక్ష్మయ్య, గాదె లక్ష్మణ్, కుర్రి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలోనే అరుదైన ఆలయం నైన గుడులు

### పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధు



మల్హర్, ఫిబ్రవరి 12, మనంన్యూస్: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం కొయ్యూరు గ్రామ పంచాయతీ పరిధిలో 1000 సంవత్సరాల చరిత్ర కల్గి, యావత్తు తెలంగాణలోనే ఏకైక ఏకశిలా గుహాలయాలు అయిన నైన గుడులు మహా అద్భుతం అని పెద్దపెల్లి జిల్లా జెడ్పి చైర్మన్ పుట్ట మధు అన్నారు. మహా శివరాత్రిని పురస్కరించుకొని శివపార్వతుల కళ్యాణ మహోత్సవానికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఆదివారం పెద్దపెల్లి జిల్లా జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్, మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజకు నైనగుళ్లలో శివపార్వతుల కళ్యాణ మహోత్సవానికి రావాలని ఆహ్వాన పత్రికను అందజేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జెడ్పి చైర్మన్ పుట్ట మధు మాట్లాడుతూ... కాకతీయ మహారాజులు తెలంగాణలో అనేక గుడులు నిర్మించి చెరువులు తవ్వించారని, 1000 సంవత్సరాల అయినప్పటికీ అవన్నీ ఇప్పటికీ చెక్కుచెదరకుండా ఉండడం వారి నైపుణ్యానికి, దూర దృష్టికి నిదర్శనమని అన్నారు. నైన గుడుల అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గడ్డం లక్ష్మయ్య, కుంభం బాపు రెడ్డి, నాయకులు ఎడ్ల పెద్ద నారాయణ, ఎడ్ల చిన్న నారాయణ, కాసిపేట సారయ్య, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

## భాష్యంలో వెస్టర్న్ డాన్స్ కాంపిటిషన్స్



ఎల్బీనగర్ ఫిబ్రవరి 12 (మనం న్యూస్):భాష్యం పాఠశాలల వెస్టర్న్ డాన్స్ కాంపిటిషన్స్సికింద్రాబాద్ లో నీ హరిహర కళాభవన్ లో ఎల్బీనగర్ జోన్ లో గల ఏడు బ్రాంచ్ ల 'వెస్ట్రన్ డాన్స్ కాంపిటీషన్స్' అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ కొరియోగ్రాఫర్ కపిల్, భాష్యం పాఠశాల జెడ్ఈఓ అంకమ్మరావు, ఏడు బ్రాంచ్ ల ప్రిన్సిపాల్ లు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన కపిల్ మాట్లాడుతూ భాష్యం విద్యాసంస్థల యాజమాన్యం చదువుతోపాటు ఆటపాటలకు ఇంత ప్రాముఖ్యత ఇవ్వడం ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. జెడ్ఈఓ అంకమ్మరావు మాట్లాడుతూ మిగతా విద్యాసంస్థలకు భిన్నంగా విద్యార్థులను అన్ని రంగాలలో సమర్థులుగా తయారు చేస్తున్నామన్నారు. ప్రిన్సిపాల్ అప్పారావు మాట్లాడుతూ విద్యార్థులు ఒత్తిడి లోను కాకుండా ఆటపాటలతో విద్యను బోధించడమే మా ప్రత్యేకత అని అన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని బ్రాంచీల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీశైల పుణ్యక్షేత్రంలో మూడు రోజులపాటు అన్నదాన కార్యక్రమం



తాండూర్ టౌన్ ఫిబ్రవరి 12( మనం న్యూస్) శ్రీశైల మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రతి సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా శ్రీశైల పుణ్యక్షేత్రంలో13,14,15 తేదీల్లో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు అన్నదాన కార్యక్రమం అలాగే సాయంత్రం ఏడు గంటలకు శివ భక్తుల కొరకు అల్పాహారం ఏర్పాటు చేయడం జరుగుతుందని సాయిపుత్ర హోమ్స్ డెవలపర్స్ అధినేత శంకర్ యాదవ్ తెలియజేశారు. కావున తాండూర్ వికారాబాద్ జిల్లా చుట్టుప్రక్కల గ్రామాల నుండి వచ్చే శివ భక్తులు మరియు శివ స్వాములు ఈ అన్నదాన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ అన్నదాన కార్యక్రమం శ్రీశైలం దేవస్థానం పాతాళ గంగ దారిలో కాటేజ్ నంబర్ 100 వెనకాల నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు.

# ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జన్మదిన వేడుకలు



తాండూర్ టౌన్ ఫిబ్రవరి 12( మనం న్యూస్) పెద్దేముల్ మండల పరిధిలోని ఇందూర్ గ్రామానికి చెందిన, ఎంపీటీసీ ప్రవీణ్ పటేల్ యొక్క జన్మదిన వేడుకలను ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు విట్టల్ రెడ్డి గారి సమక్షంలో ఘనంగా జరుపుకున్నారు. ఆపద సమయములో ఎవరైనా సరే పార్టీలకు సంబంధం లేకుండా అన్నా అంటే చిన్న పెద్ద తేడా లేకుండా నేనున్నాను అని అందర్నీ కలుపుకుంటూ ముందుకు సాగిపోయే మృదు సభావి మంచి మనస్తత్వం ఉన్న వ్యక్తి ప్రవీణ్ పటేల్ . ఈ సందర్భంగా ప్రవీణ్ పటేల్ మాట్లాడుతూ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకుల మధ్యన తన యొక్క జన్మదిన వేడుకలను జరిపించినందుకు చాలా సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఇట్టి జన్మదిన వేడుకల్లో తాండూర్ పరిసర ప్రాంతాలకు చెందిన బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# నిశ్చితార్థ కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు విట్టల్ రెడ్డి



పెద్దేముల్ ఫిబ్రవరి 12(మనం న్యూస్ )పెద్దేముల్ మండలం మంబాపూర్ గ్రామ వాస్తవ్యులు బిఆర్ఎస్ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు సాయిని నారాయణరెడ్డి మాధవి దంపతుల పెద్ద కుమారుడు సాయిని భరత్ తేజ రెడ్డి.మాళవిక రెడ్డిల నిశ్చితార్థం ఆదివారం తాండూర్ లోని ఆర్యవైశ్య కళ్యాణమండపంలో ఘనంగా నిర్వహించారు కార్యక్రమానికి బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు పంజాగుల విట్టల్ రెడ్డి హాజరై నూతనంగా జతకట్టబోతున్న భరత్ తేజ రెడ్డి మాళవిక రెడ్డిలకు శుభాకాంక్షలు తెలిపి వారికి ఆశీస్సులు అందించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజు గౌడ్. పట్టణ అధ్యక్షుడు అప్పు.పెద్దేముల్ ఎఫ్ ఎస్ సి ఎస్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి. పెద్దెముల ఎంపీపీ అనురాధ రమేష్. సర్పంచ్ పాండు. వెంకట్.బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రుక్మాపూర్ రమేష్. బాలేశ్వర్ గుప్తా. నర్సింలు. తదితరులు పాల్గొన్నారు

# వివాహ వేడుకల్లో పాల్గొన్న తిరుపతి రెడ్డి



కోడంగల్ ఫిబ్రవరి 13 మనం న్యూస్ వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లోని హకీంపేట్ గ్రామంలో జరిగిన సాత్విక- భీమసేన ల వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను కాంగ్రెస్ పార్టీ కోడంగల్ నియోజకవర్గ ఇన్చార్జీ ఎనుముల తిరుపతి రెడ్డి నూతన వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బిసి విద్యార్థి సంఘం నాయకులు శివకుమార్ ముదిరాజ్, యాదవ సంఘం నాయకులు, న్యాయవాది ఎ.వి.ఆనంద్, గొర్రెల పెంపకం దారుల యూనియన్ నాయకులు దిడ్డి వెంకటేష్ యాదవ్, బిసి సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు మన్నె బస్వరాజు యాదవ్, మోహన్ రావు, కృష్ణ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, కావలి అంజిలయ్య, పలువురు ఎంపిటీసి లు, రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

బషీరాబాద్ ఫిబ్రవరి 12 మనం న్యూస్ బషీరాబాద్ మండలంలో ఆదివారం రోజు అక్రమంగా ఇసుక రవాణా చేస్తుండగా పట్టుబడ్డ ట్రాక్టర్ ఎస్సై విద్య చరణ్ రెడ్డి తెలిపిన వివరాలు ప్రకారం తెల్లవారుజామున ఉదయం రెండు గంటల సమయంలో మైల్వార్ వాగు నుండి ఎలాంటి అనుమతులు లేకుండా సులభమైన పద్ధతిలో ఎక్కువ డబ్బులు సంపాదించడానికి మైల్వార్ గ్రామానికి చెందిన దుగ్గనూర్ మోహన్ ఇసుకను దొంగతనంగా తరలిస్తుండని విచారణ తేలింది దుగ్గనూరు మోహన్ తండ్రి యాకం బ్రీ వయసు 27 సంవత్సరాలు వృత్తి వ్యవసాయం వారిపై కేసు నమోదు చేయడం జరిగిందని అక్రమంగా ఇసుక రావణ చేస్తే ఎవరైనా సరే కఠిన చర్యలు తీసుకోబడునని ఎస్ఐ తెలిపారు.

# కేసీఆర్ ప్రభిత్వాన్ని గద్దె దించాల్సిన సమయం ఆసన్నమైంది



వికారాబాద్, ఫిబ్రవరి 12, మనం న్యూస్: ఆదివారం నాడుప్రజా గోస బిజెపి భరోసా శక్తి కేంద్రం స్థాయిలో ధారూర్ మండలం గు రుదోట్ల,అంపల్లి,పిసిఎం తండా, కి సంభం దించిన బూత్ లతో శక్తి కేంద్రం ఇంచార్జి గోపాల్ ఆధ్వర్యంలో శక్తికేంద్ర సమావేశం ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమనికి ముఖ్యఅ తిధి బిజెపి అసెంబ్లీ పాలక్ జీవిత రాజశేఖర్ పాల్గొని మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రజలకు హామీలు ఇచ్చి మోసం చేస్తున్నారు అని అన్నారు. ప్రజలు బీఅర్ఎస్ కి ఓటు వేసి మోసపోయా రనీ రాబోయే రోజుల్లో తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం వస్తుందని అన్నారు,బీజేపీ మీ దగ్గరకు రావడానికి మిమ్మల్ని కలవడానికి నాకు మంచి అవకాశం ఇచ్చిందనీ బీజేపీకి రుణపడి ఉంటానని ఆమె అన్నారు. ప్రజా సమస్యలపై బాగోగులు పట్టించుకోకుండా గాలికి వదిలేసిన కేసీఆర్ ప్రభిత్వాన్ని గద్దె దించాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. నరేంద్రమోదీ పాలనలో దేశం ఏవిధంగా అభివృద్ధి చేసిందో ప్రజలకు వివ రించారు, కేంద్ర ప్రభుత్వం యొక్క పథకాల గూర్చి ప్రజలకు వివరించారు. గిరిజనులతో కలిసి వారి బాగోగులు తెలుసుకొని వారితో పాటు వారిసంప్రదయ నృత్యం చేసి యువతతో మాట్లాడి వారి మంచి చెడులు తెలుసుకోన్నారు,ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు సాధనంద్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పాండు గౌడ్,ధారూర్ మండల అధ్యక్షులు రవిందర్ గౌడ్,బూత్ అధ్యక్షులు శివరాం,లవ కుమార్,సంతోష్, మండల ప్రధాన కార్యదర్శులు రాఘవేందర్ గౌడ్,రమేష్ మండల మోర్చా అధ్యక్షులు అంజి,మహిళ మోర్చా అధ్యక్షులు విజయల క్ష్మి, , జిల్లా నాయకులు శివప్రసాద్,ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి అనిలుగౌడ్ , సీనియర్ నాయకులువైద్యనాథ్ మండల నాయకులు విరేశం,మహిళ నాయకురాలు అన్నమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా పార్వతీ పరమేశ్వర స్వాముల కళ్యాణం

తాండూర్ టౌన్, ఫిబ్రవరి 12 (మనం న్యూస్): తాండూర్ పట్టణ పరిధిలోని భద్రేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం రోజున పార్వతీ పరమేశ్వర స్వాముల కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. శివ దీక్ష సేవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కళ్యాణ మహోత్సవానికి తాండూరు పట్టణానికి చెందిన భక్తులు మరియు శివ స్వాములు వందలాదిగా తరలివచ్చారు. ఈ సందర్భంగా శ్రీ మహంతయ్య స్వామి ఆధ్వర్యంలో



పూజారులు శివపార్వతులకు ఉదయం నుంచి అభిషేకం మరియు పూజ కార్యక్రమాలు నిర్వహించారు. శివపార్వతుల కళ్యాణంలో పార్వతి దేవి తరపున పట్టణానికి చెందిన రాకేష్ శ్రావణి దంపతులు పాల్గొనగా.. శివుని తరపున పట్టణానికి చెందిన బొప్పే శ్రీహరి, శిరీష దంపతులు పాల్గొన్నారు. ముందుగా శివపార్వతుల కళ్యాణ ఘట్టంలో నిర్వహించే కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం శివపార్వతులను పట్టణంలో వీధుల గుండా ఊరేగింపు నిర్వహించి భద్రేశ్వర ఆలయానికి చేరుకున్నారు. మధ్యాహ్న సమయంలో వేద మంత్రాల మధ్య శివపార్వతుల కళ్యాణం జరిపించారు. ఈ కార్యక్రమానికి తాండూర్ పరిసర ప్రాంతాల భక్తులు చాలామంది తరలివచ్చి ఈ యొక్క కళ్యాణ మహోత్సవాన్ని వైభవంగా జరిగేలా భక్తులు సహకరించారు.

## ధారూర్ మండల కేంద్రానికి

# జూనియర్ కళాశాల మజురు చేయాలి

వికారాబాద్ ఫిబ్రవరి 12 మనం న్యూస్: ఆదివారం నాడు అసెంబ్లీ సమావేశాలలో వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ గారు పలు అంశాలను ప్రస్తావించారు.విద్యా వ్యవస్థ పటిష్టతకు, మహిళా అక్షరాస్యత పెంచడానికి, ఉచిత ప్రాథమిక నిర్బంధ విద్యను పటిష్టంగా అమలు చేయడానికి, తె లంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయా లు ఎలా ఉన్నాయని ప్రస్తావించారు, వికారాబాద్ నియోజకవర్గ పరిధిలోని ధారూర్ మండల కేంద్రానికి జూనియర్ కళాశాల ఏర్పాటు లేదా కేజీబివి ని అప్గ్రేడ్ చేయాలని వికారాబాద్ పట్టణ కేంద్రంలో మైనారిటీ బాలికల డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని వికారాబాద్ పట్టణంలో బాలికల జూనియర్ కళాశాల బిల్డింగ్ నిర్మాణం చేయాలని.ఎమ్మెల్యే గారు పలు అంశాలను



శాసనసభలో ప్రస్తావించగా గౌరవ మంత్రి గారు సానుకూలంగా స్పందించారు.

# బీజేపీలోకి భారీగా చేరికలు

మధిర, ఫిబ్రవరి 12 (మనం న్యూస్): మధిర మున్సిపాలిటీలోని రెండో వార్డ్ ముస్లిం కాలనీ లో ఎస్.కె జానీ అధ్వర్యంలో 15 కుటుంబల నుండి బీజేపీ లోకి ముస్లిం కుటుంబాలకు చెందినవారు చేరారు.కేంద్రం లో నరేంద్ర మోడీ ప్రభుత్వం చేస్తున్న అభివృ ద్ధి పనులు, సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన ముస్లిం కుటుంబాలు బీజేపీ లో చేరినట్టు వారు తెలియజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు మధిర లో ముస్లిం కాలనీ ఏర్పాటు అయినప్పుడు కాలనీ ఎలా ఉందొ నేటికీ ఎలాంటి అభివృద్ధి లేకుండా సీసీ రోడ్లు లేవు, డ్రైనేజ్ వ్యవస్థ సక్రమంగా లేక, వర్షం వస్తే నాలుగు అడుగుల లోతు నీళ్లలో రోజులు తరబడి నివాసం చేస్తున్న ఇక్కడి ప్రజల బాధలు, వర్ణనతీతం, కనీసం రేషన్ బియ్యం తెచ్చుకోవటానికి2కిలోమీటర్లు పరిధిలో ఉన్న బంజార కాలనీలో ఉన్న రేషన్ షాప్ కు రావటం కోసం వాళ్ళు పడే బాధలు ఇక్కడ నాయకులు కు ఎందుకు పట్టం లేదని, ఎన్నికల్లో ఓట్ల కోసం హామీలు ఇచ్చి తరువాత మర్చిపోవడం పరిపాటిగా మారిపోయింది, మధిర మున్సిలిటికి గతంలో మంత్రి కే,టీ ఆర్, మధిర కు వచ్చి 16 కోట్లు ఇచ్చాము అన్నారు. ఇప్పుడు ముఖ్యమంత్రి, కే సి ఆర్ 30 కోట్లు మొత్తం 46కోట్ల తో మధిర లో అన్ని వార్డుల్లో పూర్తి స్థాయి అభివృద్ధి జరగాలి, కానీ ఎటువంటి అభివృద్ధి జరగలేదు.మరి 46కోట్ల రూపాయలు నిధులుతో ఎక్కడ అభివృద్ధి చేసేరో లెక్కలు చెప్పాలి లేదంటే, ఎవరి జేబులోకి పోతున్నా యి అని బీజేపీ ప్రశ్నిస్తుంది.బీజేపీలోకి జాయిన్ అయిన వాళ్ళు ఎస్.కె జానీ, ఎస్.కె మౌలాలి, ఎండి మహ్మద్, ఎస్.కె బాజీ, ఎస్.కె దస్తగిరి, ఎస్.కె సుభాని , ఎస్ కె అలీమ్, ఎస్.కె సుభాని, ఏ నాగేంద్రబాబు, ఎస్కే నజీర్, ఎస్కే అంజు, ఎస్కే బాజీ, ఎస్కే నాజీ, ఆర్ మినకుమారి, తదితరులు బీజేపీ లోకి చేరారు.బీజేపీ లోకి చేరిన వారిని నాయకులు, అసెంబ్లీ కన్వీనర్, ఏలూరి నాగేశ్వరావు, దళిత మోర్చా రాష్ట్ర కార్యదర్శి, పెరుమాళ్ళపల్లి విజయరాజు, జిల్లా కార్యదర్శి, చిలువేరు సాంబశివరావు,జిల్లా అధికారప్రతినిధి రామిశెట్టి నాగేశ్వరావు, పట్టణ అధ్యక్షులు పాపట్ల రమేష్, ఉపాధ్యక్షులు పెరుమాళ్ళపల్లి మోహనరావు, యువమోర్చ, కుక్కల రాము బిజెపి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.



## మేడ్చల్ | రంగారెడ్డి వికారాబాద్

# నేడే బషీరాబాద్ తహశీల్దార్ కార్యాలయంలో ధరణి సమస్యల పరిష్కారానికి ప్రజావాణి



బషీరాబాద్ ఫిబ్రవరి 12 మనం న్యూస్ బషీరాబాద్ మండలంలోని తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం రోజు ఉదయం గం10: 30 నిమిషాల నుండి మధ్యాహ్నం 2:00 నిమిషాల వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నమని తహసిల్దార్ వెంకటస్వామి తెలిపారు ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ ధరణి పోర్టల్ ద్వారా రైతులకు భూ సమస్యలపై ఏవైనా సమస్యలు ఉంటే సరియైన పత్రాలు తీసుకొని తమ సమస్యలు పరిష్కరించుకోవాలని వారు తెలిపారు.

# జీవన్గి శ్రీ మహాదేవ లింగేశ్వర జాతర ఉత్సవాల ఆహ్వాన పత్రికను





బషీరాబాద్ ఫిబ్రవరి 12 మనం న్యూస్ బషీరాబాద్ మండలంలో జీవన్గి గ్రామంలో ఈనెల 17 నుంచి 23 వరకు శ్రీ మహాదేవ లింగేశ్వర జాతర ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుంది కాబట్టి జాతర ఉత్సవాల ఆహ్వాన పత్రికను తాండూర్ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి తండ్రి విఠల్ రెడ్డికి జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజు గౌడ్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విట్టల్ నాయక్ డాక్టర్ సంపత్ కు జీవన్గి గ్రామ పెద్దలు కందనెల్లి వెంకటరెడ్డి మునిందర్ రెడ్డి నర్సిరెడ్డి రెడ్డి భీమ్ రెడ్డి నారాయణరెడ్డి సోమశేఖర్ రెడ్డిద స్తయ్య గౌడ్ అనంతప్ప ఆహ్వాన పత్రిక అందించడం జరిగింది ఈ కార్యక్ర మంలో రాజు పటేల్ నర్సింలు వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి నియోజకవర్గంలో జోరుగా కొనసాగుతున్న మాజీమంత్రి సంభాని హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్ర



సత్తుపల్లి, ఫిబ్రవరి 12 (మనం న్యూస్): ఏఐసిసి, టిపిసిసి పిలుపు మేరకు, రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర స్ఫూర్తితో మాజీ మంత్రి, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు సంభాని చంద్రశేఖర్ ఆదివారం సత్తుపల్లి నియోజకవర్గంలో 6వ రోజు హాథ్ సే హాథ్ జోడో అభియాన్ కార్యక్రమాన్ని సత్తుపల్లి పట్టణంలోని వెంగళరావు నగర్, గాంధీనగర్, విరాట్ నగర్, జవహార్ నగర్, ఎన్టీఆర్ నగర్ లలో కాంగ్రెస్ జెండా ఆవిష్కరణ చేసి ప్రతి గడప గడపకు తిరుగుతూ రాహుల్ గాంధీ సందేశ కరపత్రాన్ని అందించారు.అనంతరం ఆయా కాలనీల్లో నాయకులు ఏర్పాటు చేసిన సమావేశాలలో మాట్లాడుతూ బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాల ద్వందనీతి మరియు అధికారం కోసం బీఆర్ఎస్ పార్టీ గత ఎన్నికల్లో ఇచ్చిన ఈక్రింది మోసపూరిత హామీలను ప్రజలకు తెలియజేశారు.

1.అసంపూర్తి సాగునీటి ప్రాజెక్టులు, దోచి పెట్టిన కాళేశ్వరం
2.రైతుల నుంచి గుంజుకొన్న భూములకు పరిహారం ఇవ్వలేదు.
3. పోడు భూములకు పట్టాలు ఇస్తామని పత్తా లేని బీఆర్ఎస్
4. దళిత, గిరిజనులుకు మూడు ఎకరాలు భూమి హామీ.
5. పేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్ల హామీ
6. రైతు రుణమాఫీ హామీ
7. పెంచిన కరెంట్, బస్, రిజిస్ట్రేషన్ చార్జీలు
8. ధరణి పేరుతో రైతులకు దగా
9.నిరోద్యోగ భృతి హామీ
10. ఉద్యోగులకు సీపీఎస్ రద్దు చేయలేదు.

– బీజేపీ పార్టీ మోడీ మిత్రులు అదానీ, అంబానీ లకు లబ్ది చేకూరే విధంగా దేశ సంపద ఓడరేవులు, విద్యుత్ మరియు బొగ్గు గనులలో 30% అప్పనంగా బహుమతుల రూపంలో ఇచ్చారని, వారు తీసుకొన్న 72000ల కోట్లు రూపాయలు రుణ మాఫీ చేశారు కానీ ఒక్క పేద రైతుకి కూడా రుణ మాఫీ చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో స్టేట్ ఎస్సీ డీపీటీ కన్వీనర్ కొండూరు కిరణ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోళ్ళ అప్పారావు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కొర్రపాటి సాల్మన్ రాజు, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కాలం కృష్ణ, నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు హలావత్ వెంకటేశ్వర్లు, కల్లూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు పెద్దబోయిన దుర్గాప్రసాద్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు కృష్ణ కుమారి, కుమారి, వెంకటచారి తదితరులు పాల్గొన్నారు.

# కూసుమంచి గ్రోమోర్ ఎరువుల దుకాణంలో భారీ చోరీ



కూసుమంచి, ఫిబ్రవరి 12 (మనం న్యూస్): కూసుమంచి మండల కేంద్రంలో గల గ్రోమోర్ ఎరువుల దుకాణంలో భారీ చోరీ జరిగింది. గ్రోమోర్ ఎరువుల దుకాణంలో దుండగులు భారీ నగదు ఎత్తుకెళ్లారు. రెండవ శనివారం బ్యాంకు శలవు కావడంతో బ్యాంకు లో నగదు వేయడం కుదరలేదని షాప్ మేనేజర్ తెలిపారు. శనివారం రాత్రి సుమారు 12 గంటల సమయంలో చోరీ చేసి ఉంటారన్న అనుమానం వ్యక్తం చేశారు. దుకాణంలో చొరబడిన గుర్తుతెలియని వ్యక్తులు రూ.4 లక్షల నగదు దోచుకెళ్లారు. ఆదివారం ఉదయం షాపు తెరవడానికి వెళ్లిన షాప్ లో వర్కర్ . విషయం గ్రహించిన షాపు యజమాని పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నల్గొండ సూర్యాపేట-యాదాద్రి

# విద్యార్థుల ప్రతిభను వెలికి తీయడానికే ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్

హాలియా, ఫిబ్రవరి 12 (మనం న్యూస్) : విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించడానికి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన టాలెంట్ టెస్టులు ఎంతో ఉపయోగపడతాయని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కుర్ర శంకర్ నాయక్, జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు గుండా కృష్ణమూర్తి అన్నారు ఆదివారం భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) నాగార్జునసాగర్ నియోజకవర్గ కార్యదర్శి కోరే రమేష్ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్, స్థానిక జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ ప్రాంగణంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పోటీ ప్రపంచంలో విద్యార్థులు నిలవాలంటే కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి విద్యార్థులు ఎంచుకున్న లక్ష్యం వైపు ముందుకెళ్లాలని అన్నారు రాబోయే పబ్లిక్ ఎగ్జామ్ రాయటానికి విద్యార్థులకు ఈ టాలెంట్ ఎంతో ఉపయోగపడుతుందని తమ యొక్క భయాన్ని పరీక్ష హాల్లో ఎదురయ్యే పరిస్థితులను అర్థం చేసుకోవడానికి ఎంతో గాను ఉపయోగపడుతున్నాయని అన్నారు విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా ప్లాన్ ప్రకారం చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పిహెచ్ఎస్ ఉపాధ్యాయుడు షరీఫ్ ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి కారంపొడి ధనమ్మ, టజజీ మండల కమిటీ సభ్యులు ఆలేటి చందు, కళ్యాణ్ సాయి పండు తదితరులు పాల్గొన్నారు.




## ప్రతి ఒక్కరూ ప్రకృతిని కాపాడాలి - సి.వి.ప్రసాద్

నల్లగొండ, ఫిబ్రవరి 12 (మనం న్యూస్) : పకృతిని కాపాడేల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదనిప్రకృతి వనము వ్యవస్థాపకులు సి వి ప్రసాద్ అన్నారు.ఆదివారం లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ వారి అధ్వర్యములో లయన్స్ క్లబ్ రీజియన్ చైర్ పర్సన్ రీజియన్ 2 కోడె సతీష్ కుమార్ అధ్యక్షతన రీజియన్ మీట్ .నల్లగొండ పట్టనములోని యస్.వి.అర్. పంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 9 క్లబ్ ల కు సంబంధించిన సభ్యులు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ సంవత్సర కాలములో క్లబ్బుల ఆధ్వర్యంలో చేసిన వివిధ కార్యక్రమాలను గుర్తించి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅధిదిగా గ్యాటు ఏరియా లీడర్ జగిని భీమయ్య,జిల్లా గవర్నర్ తీగల మోహన్ రావు,విడిజి 2 యారాల ప్రభాకర్ రెడ్డి.మాజి జిల్లా గవర్నరులు గోలి అమరేందర్ రెడ్డి, నేతి రఘుపతి,కే.యన్.ప్రసాదు,జిల్లా నాయకులు.బండా సాగర్ రెడ్డి,శివశంకర్ ,సింహాద్రి,కే.వి. ప్రసాదు,నాగమని రెడ్డి,జోన్ చైర్ పర్సన్లు గట్టుపల్లి అశోక్ రెడ్డి,అలుగుబెల్లి ఆదిరెడ్డి,పెండ్యాల సరిత,లయన్స్ క్లబ్ ఆఫ్ నల్లగొండ అద్యక్షుడు చిలుకూరి రామకృష్ణ, అయా క్లబ్ ల అద్యక్షులు ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు. సమావేశ అనంతరం మెడికల్ చెక్ అప్ క్యాంపు, సాంస్క ృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

## క్లబ్ సేవలు అభినందనీయం




సూర్యాపేట టౌన్ ఫిబ్రవరి 12 మనం న్యూస్: దాతల సహాయంతో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి నందు ఉచిత అల్పాహార కార్యక్రమం ఆదివారం నాటికి 200 రోజులకు చేరిన తరుణంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గండూరి కృపాకర్ పాల్గొని మాట్లాడారు. లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని, ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం వచ్చే రోగులకు, వారి సహాయకులకు ప్రతి రోజు ఉదయం వేళలో అల్పాహారం అందించడం చాలా గొప్ప ఆలోచన అని, ఈ సందర్భంగా లయన్స్ క్లబ్‌కు తన సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ రమేష్‌చంద్ర, సూధాకర్ పివిసి సంస్థ ఎండీ మీలా మహదేవ్, జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు అప్పం శ్రీనివాస్, కిరణ్, శ్రీనివాస్, యుగేందర్, నగేష్, నర్సింహరెడ్డి, గణేష్ తదితరులు పాల్గోన్నారు.

**విద్యతో పాటు క్రీడలు అవసరం**

విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు అవసరమని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గండూరి కృపాకర్ అన్నారు. ఆదివారం టిటిడి కళ్యాణ మండపంలో జిల్లా చెస్‌పోటీలను ప్రారంభించి మాట్లాడారు. క్రీడలు మేదోశక్తిని, శారీరక ఉత్తేజాన్ని కల్గిస్తాయని పేర్కోన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా చెస్ పోటీలలో 15 సంవత్సరాలలోపు బాలబాలికలు అధిక సంఖ్యలో పాల్గోన్నారని పేర్కొనారు.

## పరీక్షల్లో ఉత్తీర్ణతకు సూచనలు



నడిగుడెం ఫిబ్రవరి 12 మనం న్యూస్: జరగబోయే పదవ తరగతి పరీక్షల్లో 10/10 శాతం సాధించేందుకు విద్యార్థులకు మండల కేంద్రంలోని కస్తూర్భ బాలికల విద్యాలయంలో ఆదివారం విజయిభవ ట్రస్ట్ వ్యవస్థాపకులు సైకాలజిస్టు చారుగండ్ల రాజశేఖర్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...... పరీక్షలను ప్రేమించు ఉన్నతంగా జీవించు అనే అంశంమీద వర్క్ షాప్‌లో అవగాహన కల్పించారు. లాఫింగ్ థెరఫి, యోగా, ఆరోగ్య సూత్రాలు, నిద్ర అవశ్యకత, చదువుకునే సూత్రాలు, ఏకగ్రత తో మేదస్సును పెంచుకునే శక్తి మార్గాలను వివరించారు. ప్రతి దశలో ఎదురైయ్యే కష్టాలు అపజయాలు రెండింటిని సమానంగా స్వీకరించి ముందుకెళ్లాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అప్పరావు, వెంకట్రమణ తదితరులు పాల్గోన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు



హాలియా, ఫిబ్రవరి 12 (మనం న్యూస్) : నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గంలో......హాలియా పట్టణ కేంద్రంలో.... శ్రీ లక్ష్మీనరసింహ స్వామి గార్డెన్స్ నందుపెద్దవూర మండలంలో...ఉట్లపల్లి గ్రామపంచాయతీకి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బి రెడ్డి బాల్ రెడ్డి- గీత గార్ల ఏకైక పుత్రిక భవ్య శ్రీ- అనిల్ రెడ్డి గార్ల వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన....కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుందూరు జై వీర్. వీరి వెంట.......బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి,హాలియా మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, వాసుదేవుల రవీందర్ రెడ్డి,శిశు పాల్ రెడ్డి,హాలియా మున్సిపాలిటీ 11వ వార్డ్ కౌన్సిలర్ వర్ర వెంకట్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు పగడాల నాగరాజ్ యాదవ్,నకిరేకంటి సైదులు మాదిగ, గుర్రం అమరేందర్ రెడ్డి,హనుమంత్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, సాజిద్, బూరుగు సైదులు, అంజి రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ కంచల మైసమ్మ దేవి బోనాల వేడుకలు - పాల్గొన్న పలు రాజకీయ పార్టీల ప్రముఖులు



బీబీనగర్, ఫిబ్రవరి 12 (మనం న్యూస్) : నెమురగొముల గ్రామ పరిధిలోని మీదితండాలో గల శ్రీ కంచల మైసమ్మ దేవి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం నిర్వహించిన బోనాల జాతర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా జడ్పీచైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, బీజేపీ పార్టీ రాష్ట నాయకుడు జిట్ట బాలకృష్ణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్ వేర్వేరుగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు పీఏసీఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, మెట్టు మోహన్ రెడ్డి, సర్పంచులు దారావత్ జయమ్మ వెంకటేష్, సుమతి, ఎంపీటీసీ ధీరావత్ బీమ్లా నాయక్, సింగిల్ విండో డైరెక్టర్ సంకూరి నాగరాజు, బీజేపీ మండల అధ్యక్షుడు సురకంటి జంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సురకంటి సతిరెడ్డి, నాయకులు కురిమిండ్ల కృష్ణారెడ్డి, పాలకూర జంగయ్య గౌడ్, ఆముదాల పాండు గౌడ్, సంకూరి మహిపాల్, సోమారం శంకర్, ఆముదాల రాజేందర్ గౌడ్, కడెం సాయిలు, సామల ప్రవీణ్ రెడ్డి, కోమిరె శ్రీకాంత్, సతీష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## 2కె వాక్ తాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి: బాపూజీ

సూర్యాపేట టౌన్ ఫిబ్రవరి 12 మనం న్యూస్: నేటి నుండి 17 వ తారికు వరకు నిర్వహించబోయే 2కె వాక్ తాన్ కార్యక్రమంలో ప్రజలందరు పాల్గోనాలని లీడ్ బ్యాంక్ మేనేజర్ బాపూజీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నేడు ఉదయం 8:30 గంటలకు బతుకమ్మ మినీ ట్యాంక్ బండ్ నుండి గాంధీ పార్క్ వరకు ఈ రన్‌ను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. వరల్డ్ బ్యాంకు ఆదేశానుసారం ప్రజలందరికి ఆర్థిక అక్షరాస్యత మీద అవగాహన కల్పించడానికి పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు, అయితే నేటి కార్యక్రమానికి కలెక్టర్ ఎస్ వెంకట్రావు పాల్గోని ప్రారంభిస్తారన్నారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి - డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి




నల్లగొండ, ఫిబ్రవరి 12 (మనం న్యూస్) : ప్రజల కోసం నిర్వహించే ఉచిత వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని నాగం ఫౌండేషన్ చైర్మన్, బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి అన్నారు.ఆదివారం యడవల్లి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నాగం ఫౌండేషన్ సహకారంతో యడవల్లి యూత్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ వైద్య శిబిరం లో వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా పంపిణీ చేశారు.అనంతరం అయన మాట్లాడుతూ మా నాగం హాస్పిటల్ ఆధ్వర్యంలో నల్లగొండ నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నాం ప్రజలందరూ వినియోగించి కోవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మీడియా కన్వీనర్ రవి గౌడ్,జిల్లా చేనేత సెల్ కన్వీనర్ తీరం దాసు కనకయ్య, జిల్లా శేఖర్ యూత్ ప్రెసిడెంట్ ముచ్చపోతుల నరేష్, లింగస్వామి,నాగార్జున,సైదులు, భోగరాజు శ్రీను,ఎడవల్లి యూత్ ఫౌండర్ కోర్వీ శ్రీనివాస్ ,డాక్టర్ స్వప్న, డాక్టర్ శ్రవణ్, డాక్టర్ శోభన్ బాబు, నగేష్, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యం పట్ల ప్రజలు శ్రద్ధ వహించాలి



సూర్యాపేట టౌన్ ఫిబ్రవరి 12 మనం న్యూస్: ఆరోగ్యం పట్ల ప్రతిఒక్కరు శ్రద్ధ వహించాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గండూరి కృపాకర్ అన్నారు. ఆదివారం పట్టణంలోని 45 వ వార్డులో గండూరి జానకమ్మ ఉచిత వాటర్ ఫ్లాంట్ సమీపంలో ఏర్పాటు చేసిన షుగర్, కొలస్ట్రాల్ ఉచిత పరీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... మన చుట్టూ ఉన్న పరిసరాలు, అపరిశుభ్రత, దుమ్ము, దుళి, కాలుష్యం వలన వ్యాధులు వచ్చే అవకాశం ఉందని, మనం తినే ఆహారంలో మాంస కృతులు, కారం, ప్రోటిన్లు, ఉండేలా శ్రద్ధ తీసుకోవాలని పేర్కొన్నారు. స్థానిక 37, 42 వార్డులలో క్యాంపు నిర్వహించినపుడు ప్రజల నుండి మంచి స్పందన లభించిందని తెలిపారు. పట్టణంలో ప్రముఖుల సహకారంతో ఈ కార్యక్రమం చేపట్టిన ట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ రమేష్ చంద్ర, వ్యాపారి పిషిక వీరయ్య, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు అప్పం శ్రీనివాస్, ఉపాధ్యాయులు నూకల వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, కిరణ్, ఉమేష్, గుండా సతీష్, రమేష్, యుగేందర్, వెంకన్న, విద్యాసాగర్, వేణు, తదితరులు పాల్గోన్నారు.

## రోడ్డు ప్రమాదంలో భార్య మృతి - భర్త పరిస్థితి విషమం



మాడుగులపల్లి, ఫిబ్రవరి 12 (మనం న్యూస్) :మాడుగులపల్లి మండలం కుక్కడం గ్రామ శివారులో మిర్యాలగూడ నందిపాడు గ్రామానికి చెందిన దైద లక్ష్మీ రేఖ మరియు ఆమె భర్త దైద వెంకన్న , ఆదివారం అయినందున నల్గొండ హాస్టల్లో తన కూతురు వద్దకు తమ మోటార్ సైకిల్‌పై వెళ్తుండగా సుమారు 2 :30 సమయంలో మిర్యాలగూడ నుంచి నల్గొండ వైపు వెళ్తున్న టీఎస్ 05 యూడీ 3559 లారీ అతివేగంగా అజాగ్రత్తగా వచ్చి ఇట్టి బైకును ఢీకొట్టగా దైద లక్ష్మీ రేఖ అక్కడే మృతి చెందగా తన భర్తకు విషమం మెరుగైన వైద్యం కోసం హైదరాబాదు ఆసుపత్రికి తరలింపు. మృతురాలి సోదరి అయిన లోకేశ్వరి ఫిర్యాదు మేరకు సంబంధిత లారీ డ్రైవర్ పై కేసు నమోదు చేసినట్లు మాడుగులపల్లి ఎస్ఐ కైగూరి నరేష్ తెలిపారు.

## చకిలం శ్రీనివాసరావు శతజయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలి



నల్లగొండ, ఫిబ్రవరి 12 (మనం న్యూస్) : ఈనెల 20న నల్గొండ పట్టణంలోని రామగిరి సెంటర్లో ఉన్న మాజీ ఎంపీ, ఎమ్మెల్యే సర్దార్ చకిలం శ్రీనివాసరావు విగ్రహం వద్ద నిర్వహించే ఆయన శతజయంతి ఉత్సవాలు విజయవంతం చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, శ్రీనివాసరావు తనయుడు చకిలం అనిల్ కుమార్ జిల్లా ప్రజలకు, అభిమానులకు పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని ఆయన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సకిలం శ్రీనివాసరావు శతజయంతి వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాటాడుతూ శతజయంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించి డాక్టర్ చకిలం పణికుమార్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. పార్టీలకు అతీతంగా అభిమానులు, ప్రజలు హాజరుకావాలని కోరారు. ఈ శతజయంతి ఉత్సవాలకు మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు మనవడు పివి ప్రభాకర్ రావు, కేరళ రాష్ట్ర పోలీస్ ఐజి చక్రం నాగరాజు హాజరవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మామిడాల రమేష్, చకిలం సునీల్ కుమార్, రంజిత్ కుమార్, సయ్యద్ ఫిరోజ్, యాదగిరిరావు ,బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులకు అవగాహన

సూర్యాపేట టౌన్ ఫిబ్రవరి 12 మనం న్యూస్: పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ నందు ఆదివారం ట్రాఫిక్ ఎస్సై నరేష్ వాహనదారులకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రతి ఒక్క వాహనదారుడు తమ వాహనానికి సంబంధించిన పత్రాలను తప్పనిసరిగా కలిగి ఉండాలని, నెంబర్ ప్లేట్, కాగితాలు సరిగా లేని వాహనాలను తనిఖీలలో పట్టుబడితే సీజ్ చేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా ప్రతిరోజు వాహన తనిఖీలు ఉంటాయని, విధిగా ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్‌ను పాటించాల న్నారు. మద్యం సేవించి వాహనం నడపడితే కఠిన చర్యలు తప్పవ ని హెచ్చరించారు. దీంతో పాటు సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, నిబంధనలకు విరుద్ధంగా వాహనాలలో టెప్‌రికార్డులు ఉంచడం, పాదచారులకు ఇబ్బంది కలుగజేయరాదని పేర్కొన్నారు. నెంబర్ ప్లేట్ లేని 22 వాహనాలను సీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది నరేందర్‌రెడ్డి, శ్రీకాంత్, అశోక్, వెంకట్‌రెడ్డి, ఆరీఫ్, సైదులు, సురేష్ తదితరులు పాల్గోన్నారు.

## యువతకు ఉచిత శిక్షణ



సూర్యాపేట టౌన్ ఫిబ్రవరి 12 మనం న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పోలీస్ కానిస్టేబుల్, ఎస్సై అభ్యర్థులకు సులభ పద్ధతిలో ఉచితంగా శిక్షణ అందిస్తు, పలువురి చేత శభాష్ అని పించుకుంటున్న అధ్యప వృత్తిలో కొనసాగుతున్న, బిఆర్ఎస్ పార్టీ నాయకుడు తండు రమేష్ సేవలు అభినందనీయమని పట్టణానికి చెందిన పలువురు ప్రశంసిస్తున్నారు. పేట పట్టణంలోని ఎస్వీ డీగ్రీ కళాశాలలో కామర్స్ బోధన చేస్తు తన వంతుగా సమాజానికి కొంత సేవ దృక్పదంతో సుమారు 200 మందికి ఉచిత శిక్షణ అందిస్తున్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...తెలిసిన విద్యను ఇతరులకు పంచడం ఎంతో ఆనందాన్ని ఇస్తుందని, అయితే కష్టపడితే సాధించలేనిది ఏమిలేదని అభ్యర్థులు మరిచిపోకుడదని హితవు పలికారు. ఎంతో ఒత్తిడిని త ట్టుకుని దానిని అధిగమించి ముందుకు సాగాలన్నారు. ఉచిత శిక్షణతో పాటు మెలకువలు తాము నేర్చుకుంటున్నామని, ఈ నెల 15 నుండి జరగబోయే ఈవెంట్లలో విజయం తమదేనని రమేష్ వద్ద నేర్చుకుంటన్న అభ్యర్థులు దీమాను వ్యక్తం చేస్తున్నారు.

## మహదేవపూర్ గ్రామంలో క్రికెట్ పోటీలను ప్రారంభించిన సర్పంచ్ వేణుగోపాల్



బీబీనగర్, ఫిబ్రవరి 12 (మనం న్యూస్) : మండలంలోని మహదేవపూర్ గ్రామంలో గల వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీలను స్థానిక సర్పంచ్ దేవరకొండ వేణుగోపాల్ ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ధర్మకర్తలు ఆకుల ప్రభాకర్, చెవుల సత్తిరెడ్డి, కందాడి వెంకట్రామిరెడ్డి, జస్వంత్ సింగ్, దండెం వెంకటేష్, మునిగల్ల బాలపుష్పకృష్ణ, ఉపసర్పంచ్ అనిత, వార్డు సభ్యులు మునిగల్ల మధు, వెంగల భాస్కర్ రెడ్డి, గాండ్ల అశోక్, యువజన నాయకులు స్వామిరెడ్డి, భాస్కర్ రెడ్డి, ఆకుల సాయి, పచ్చిమట్ల వంశీగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు టాలెంటు టెస్టు



బీబీనగర్, ఫిబ్రవరి 12 (మనం న్యూస్) : భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలోని కిడ్స్ కింగ్డమ్ పాఠశాల ఆవరణలో పదవ తరగతి విద్యార్థులకు మండల స్థాయి ట్యాలెంటు పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యవర్గ సభ్యుడు సందెల రాజేష్ ప్రశ్నాపత్రాన్ని విద్యార్థులకు అందజేసి మాట్లాడుతూ వార్షిక పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేసేందుకే జిల్లా వ్యాప్తంగా ట్యాలెంటు టెస్ట్ లను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు లోకదాసు పవన్ నాయకులు భగత్ శివ నరసింహ అధ్యాపకులు శేఖర్, ఇబిజోర్, దినేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## బొడ్రాయి నాభిశిల ప్రతిష్ఠాపనకు గౌడసంఘం విరాళం



ఆత్మకూర్(ఎం), ఫిబ్రవరి 12(మనం న్యూస్) : ఆత్మకూర్(ఎం) మండలంలోని గ్రామ బొడ్రాయి పునఃప్రతిష్ఠాపన కార్యక్రమానికి గౌడ సంఘం తరపున సంఘం అధ్యక్షులు పంజాల నరసయ్యాగౌడ్, డైరెక్టర్‌లు, నాయకుల చేతుల మీదుగా 2లక్షల పదహారువేల రూపాయలు గ్రామ సర్పంచ్ జన్నాయికోడె నగేష్‌కు ఆదివారం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ గౌడసంఘం పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు బీసు చందర్‌గౌడ్, పెద్దగౌడ్లు మల్లం లింగయ్య, మల్లం సత్యనారాయణ, దంతూరి వెంకన్న, పరకాల వెంకన్న, లోడి శంకర్, మాజీ అధ్యక్షులు లోడి రాములు, పంజాల ఐలయ్య, రంగ సత్యనారాయణ, పొనగాని జహంగీర్, డైరెక్టర్‌లు నాతి రాజు, పంజాల కృష్ణమూర్తి, బొడిగె వెంకన్న, బూడిద రాజు, నాతి బాలరాజ్, రంగ స్వామి, బత్తిని నరసయ్య, లోడి శ్రీనివాస్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి నూతన కమిటీ ఎన్నిక



ధర్మపురి,ఫిబ్రవరి 12 మనం న్యూస్ : మండలంలోని దోనూరు గ్రామంలో పద్మశాలి సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల పద్మశాలి సంఘం మచ్చ సత్యం ఆధ్వర్యంలో ఆదివారం రోజున ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి మండల అధ్యక్షులు మత్స సత్యం,ప్రధాన కార్యదర్శి గడ్డం అనిల్,ఉపాధ్యక్షులు జుంజురు అశోక్,కోశాధికారి అయ్యోరి సత్యం,సంయుక్త కార్యదర్శి కూడిక్యాల రాజేశం పాల్గొని కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. దోనూర్ గ్రామ పద్మశాలి సంఘం అధ్యక్షులు ఆసం హనుమాన్లు,ఉపాధ్యక్షులు సిరిమల్ల శేఖర్,ప్రధాన కార్యదర్శి ఆడెపు వేణుగోపాల,కోశాధికారి ఆడేపు గంగాధర్,సంయుక్త కార్యదర్శి ఆడేపు శ్రీనివాస్,గౌరవాధ్యక్షులు సాట్ల రాజన్న,సలహాదారులు సిరిమల్ల సుధాకర్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## విద్యుత్ షాక్‌తో గేదె మృతి



రామగిరి,ఫిబ్రవరి 12 మనం న్యూస్ : విద్యుత్ షాక్‌తో గేదె మృతి చెందిన సంఘటన ఆదివారం మండలంలోని కల్వచర్ల గ్రామంలో చోటు చేసుకుంది. కల్వచర్ల గ్రామానికి చెందిన బాధితుడు ఓర్రే హరీష్ తెలిపిన వివరాల ప్రకారం శనివారం రాత్రి తన ఇంటి దగ్గర గల షెడ్డు లో మేత వేసి కట్టి వేశాడు. షెడ్డులో ఏర్పాటు చేసిన విద్యుత్ తీగకు తగిలి విద్యుత్ షాక్‌తో అక్కడికక్కడే గేదె మృతి చెందిందని తెలిపారు. మృతి చెందిన గేదె విలువ సుమారుగా రూ.60వేలు ఉంటుందని బాధితుడు హరీష్ తెలిపారు. బాధితుడిని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని సర్పంచ్ గంట పద్మ వెంకట రమణారెడ్డి కోరారు.

## కరాటే పోటీల్లో హుజూరాబాద్ విద్యార్థుల ప్రతిభ



హుజూరాబాద్‌టౌన్, ఫిబ్రవరి 12,(మనం న్యూస్) : జిల్లా కేంద్రంలో ఇటీవల జరిగిన గుజురియా కరాటే అసోసియేషన్ ఆద్వర్యంలో జరిగిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో హుజూరాబాద్ విద్యార్థులు పాల్గొని అత్యుత్తమ ప్రతిభను కనబర్చి మోడల్స్‌ను సాధించినట్లు కరాటే మాస్టర్ ఎస్కే జలీల్ తెలిపారు. ఈ కరాటే పోటీల్లో ఏడుగురు విద్యార్థులు పాల్గొనగా కట్టాస్, స్పారింగ్ విభాగాల్లో ప్రతిభను కనబర్చి గోల్డ్, సిల్వర్ మోడల్స్‌ను సాధించారు. మోడల్స్ సాధించిన విద్యార్థులను ప్రజాప్రతినిధులు, అధికారులు అభినందించారు.

## పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి

హుజూరాబాద్‌టౌన్, ఫిబ్రవరి 12,(మనం న్యూస్) : ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్ల నెలల తరబడి పెండింగ్‌లో ఉన్న బిల్లులను ప్రభుత్వం తక్షణమే చెల్లించాలని తెలంగాణ ఎంప్లాయీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎంఏ ఖాద్రీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పదవి విరమణ పొందిన ఉద్యోగుల పీఆర్సి ఏరియర్స్, గ్రాట్యుటి వివిధ రకాల చెల్లింపుల కోసం నెలల తరబడి ఎదురు చూస్తున్నారని, అకాల మరణం చెందిన ఉద్యోగ, ఉపాధ్యాయుల మరణాంతరం ఆర్థిక చెల్లింపుల కోసం వారి కుటుంబ సభ్యుల నెలల తరబడి కార్యాలయాల చుట్టూ తిరుగుతుండడం చాలా బాధకరంగా ఉందని ఆవేధన వ్యక్తం చేశారు. జీతాలు, ఇతరత్రా బిల్లులను సత్వరమే చెల్లించాలని చేయాలని విజ్ఞప్తి చేశారు.

## క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ముదుగంటి



రాయికల్ ,ఫిబ్రవరి12( మనంన్యూస్)రాయికల్ మండలంలోని ఉప్పుమడుగు అయోధ్య స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను ఆదివారం బిజెపి జిల్లా నాయకులు ముదుగంటి రవీందర్ రెడ్డి , డాక్టర్ ఎల్ పూర్ణచంద్ర రావు తో కలిసి టాస్ వేసి క్రికెట్ మ్యాచ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానవుని జీవితంలో ఎంతో ముఖ్యమైనవి మానసిక ఉల్లాసం, శారీరక దారుఢ్యం కలుగుతుందని, స్నేహాన్ని పెంపొందిస్తాయని, యువత క్రీడల్లో ముందుకు సాగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో యువత క్రికెట్ మ్యాచ్ టీం ప్లేయర్స్, ఆర్గనైజర్స్,తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీలో చేరికలు



కొత్తపల్లి, ఫిబ్రవరి 12 (మనం న్యూస్): దూబల శ్రీనివాస్ బిజెపి అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ ఆధ్వర్యంలో చామన్ పల్లి గ్రామానికి చెందిన పలువురు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ సమక్షంలో ఆదివారం బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా బిజెపి తీర్థం పుచ్చుకున్న చామనపల్లికి చెందిన దూడం రమేష్, వేల్పుల గంగాధర్ రావు, గుజ్జరి కుమార్, కచ్చు వేణులకు సంజయ్ కుమార్ పార్టీ కండువాలు కప్పి, సాదరంగా ఆహ్వానించారు. అనంతరం బండి మాట్లాడుతూ చామన్ పల్లి గ్రామంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు దాసరి రమణారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి ఊగిలే సుధాకర్ పటేల్, కరీంనగర్ రూరల్ మండలం అధికార ప్రతినిధి దూడం శ్రీనివాస్, నాయకులు బూర్ల రాజు, దాసరిమహేష్, దూడం గణేష్, దూడం అరవింద్, దూడం వెంకటేశం, మిట్టపల్లి బాలరాజు, దీకొండ మహేష్, దూడం అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 16నఅర్చక ఉద్యోగ వెల్ఫేర్ బోర్డు తొలి భేటీ



కరీంనగర్ కలెక్టరేట్, ఫిబ్రవరి12( మనంన్యూస్): ఈ నెల 16నఅర్చక ఉద్యోగ వెల్ఫేర్ బోర్డు తొలి భేటీ జరుగనుందనివెల్ఫేర్ బోర్డు సభ్యుడు జక్కాపురం నారాయణ స్వామి ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ తెలంగాణ అర్చక ఉద్యోగ వెల్ఫేర్ బోర్డు తొలి సమావేశం ఈ నెల 16న హైదరాబాద్ లో ఏర్పాటు చేసింది. అయితే, ఈ సమావేశంపై అర్చకులు, ఉద్యోగులు మాత్రం ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. ఈ నెల 16న జరిగే సమావేశంలో అర్చకులు, ఉద్యోగులతో పాటు ధూప దీప నైవేద్య అర్చకులకు మేలు జరిగే అవకాశం ఉంటుందని వెల్ఫేర్ బోర్డు సభ్యుడు జక్కాపురం నారాయణ స్వామి ఆశాభావం వ్యక్తం చేశారు. అందరి ఆలోచనలు, అవసరాలు ముఖ్యంగా ధూప దీప నైవేద్య అవసరాలపై ఈ సమావేశం దృష్టికి తీసుకువెళ్లి ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ అర్చక, ఉద్యోగుల వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయడం, అందులో తమను సభ్యులుగా నియమించడం పట్ల తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు, ప్రభుత్వ సలహాదారు రమణా చారి, పురపాలక శాఖ మంత్రి కెటిఆర్, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ అనిల్ కుమార్, ఇందుకు సహకరించిన తెలంగాణ అర్చక ఉద్యోగ జేఏసీ అర్చక సమాఖ్య అధ్యక్షులు గంగు ఉపేంద్ర శర్మలకు బోర్డు సభ్యులు జక్కాపురం నారాయణస్వామి, కాండూరు కృష్ణమాచారి, చిలకమర్తి శ్రవణ్ కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మంత్రి పువ్వాడ అజయ్ చొరవతో ఫైరింజన్ మంజూరు



ఖమ్మం గాంధీచౌక్, ఫిబ్రవరి 12 (మనం న్యూస్) : ఖమ్మం వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలోని ఫైర్ స్టేషన్కు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రత్యేక చొరవతో ఎట్టకేలకు ఫైరింజన్తో పాటు సిబ్బందిని కేటాయించడం పట్ల ఖమ్మం ఏఎంసీ చైర్పర్సన్ డా.దోరెపల్లి శ్వేత, ఏఎంసీ ఉన్నత శ్రేణి కార్యదర్శి రుద్రాక్షల మల్లేశం, సిబ్బందితో పాటు జిల్లా మార్కెటింగ్ అధికారి కే.నాగరాజు తదితరులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఖమ్మం ఏఎంసీ చైర్పర్సన్ శ్వేత మాట్లాడుతూ మార్కెట్కు పత్తి, మిర్చి,తదితర పంటలు తీసుకువచ్చే రైతులకు అగ్నిప్రమాదాలనుండి తమ పంటలను కాపాడుకునేందుకు గాను మంత్రి అజయ్ ఫైరింజన్ తో పాటు సిబ్బందిని నియమించడం గొప్ప విషయమన్నారు. ఖమ్మం మార్కెట్ ప్రాంగణంలో ఉన్న ఫైర్ స్టేషన్కు చాలా ఏండ్లుగా ఫైరింజన్తో పాటు సిబ్బంది లేక మార్కెట్కు పంటలు తీసుకొచ్చే రైతులు, అధికారులు, ప్రజలు ఏక్షణంలో ఏం జరుగుతుందోనన్న ఆందోళనలో ఉండేవారని, రైతుల కష్టాలు తెలిసిన మంత్రి అజయ్ ప్రత్యేకంగా చొరవ తీసుకుని మార్కెట్లో ఎలాంటి అగ్ని ప్రమాదాలకు తావులేకుండా ఉండేలా ఫైరింజన్ను తక్షణమే మంజూరు చేయడం అబినందనీయమని వారు అన్నారు.

## శివాలయ ధ్వజస్తంభానికి పంచలోహ తొడుగు ఏర్పాటు



కరీంనగర్, ఫిబ్రవరి 12 (మనం న్యూస్): కరీంనగర్‌లోని భగత్ నగర్ శ్రీ హరిహర క్షేత్రమైన శివాలయంలోని ధ్వజస్తంభానికి ఆదివారం పంచలోహ తొడుగును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పంచలోహ తొడుగు కార్యక్రమాన్ని జరిపారు. అనంతరం ఈ కార్యక్రమ నిర్వహణకు విరాళం అందించిన రాచకొండ చక్రధర్‌రావును ఆలయ కార్యనిర్వహణాధికారి కె.కాంతారెడ్డి, ఆలయ అర్చకులు ఘనంగా సన్మానించి, స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా శివాలయంలో స్పర్శ దర్శనం ఏర్పాటు చేయాలని పలువురు భక్తులు కోరగా, అర్చకులకు సంప్రదించి మహా శివరాత్రి నుంచి స్పర్శదర్శన భాగ్యం కలిగించేలా చర్యలు తీసుకుంటామని ఆలయ ఇవో తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అర్చక సిబ్బంది మూర్తి శర్మ, చాణిక్యశర్మ, శ్రీనివాస్ శర్మ, గడప నాగరాజు గురుస్వామి, భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



తిమ్మాపూర్, ఫిబ్రవరి 12 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండి కాలనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1997-98 ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్ననాటి మిత్రులను కలుసుకుని ఆనందంగా గడిపారు. ఒకరికొకరు ఆప్యాయంగా పలుకరించుకుని క్షేమ సమాచారాలు, ప్రస్తుత పరిస్థితులను తెలుసుకున్నారు. అనంతరం విద్యాబుద్ధులను నేర్పిన గురువులను, విశ్రాంత ఆర్మీ అధికారి బిస్మిల్లాఖాన్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు సుజాత, రమాదే వి, జితేందర్, రావుగోపాలరావు, అంకూస్, సత్తమ్మ, సత్యానారాయణలతో పాటు పూర్వ విద్యార్థులు బరిగెల ఆంజనేయులు, ప్రవీణ్, మహేష్, నవీన్, వేణు, ఆశోక్, రవూఫ్, జనార్ధన్, మహేష్, అనిల్, సందానందం, అంజిరెడ్డి, ప్రభ, శ్రీలత, వరలక్ష్మీ, రమాదేవి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే కందాళ

### - అనునిత్యం అందరికీ అందుబాటులో ఖమ్మం రూరల్ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బెల్లం వేణు



ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 12 (మనం న్యూస్) : ఖమ్మం రూరల్ మండలం లోని ఏదులాపురం గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం అయినా అంబటి కిరణ్ కుమార్ 2,50,000అంబటి ఉష రూ. 2,50,000 తల్లి కొడుకులైనా ఇద్దరికీ కిడ్నీ మార్పిడి ఆపరేషన్ కోసం ఖమ్మం రూరల్ మండలం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బెల్లం వేణు సహకారంతో నిమ్స్ హాస్పటల్ కి పేదల పెన్నిధి అన్నా అంటే చాలు నేనున్నా అనే నేత నిరంతరం పేద ప్రజల కోసం పరితపించే నాయకుడు పాలేరు శాసనసభ్యులు ఉపేందర్ రెడ్డి సిఫారసు ద్వార, మొత్తం 5,00,000 రూపాయల ఎల్ వో సి ఇప్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలోని బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు నారపాటి రమేష్ గరుడ రమేష్ చక్రాల నాగేశ్వరరావు కోయిల రవి కోయిల యాకయ్య అట్టూరి వీరబాబు టేకుమట్ల వీరభద్రం పొన్నెకంటి విజయ్ ఏర్పుల బుచ్చి రాములు ఏర్పుల లాలయ్య ఏర్పుల జీవన్ నారపాటి మురళి నారపాటి రామయ్య,

## కరీంనగర్

### పెద్దపల్లి

ఈ నెల 14న గ్రామపంచాయతీలో జరిగిన

## అవినీతిపై విచారణ




వీణవంక-ఫిబ్రవరి12 (మనం న్యూస్): మండలంలోని బొంతుపల్లి గ్రామపంచాయతీలో ఇటీవల జరిగిన పలుఆర్థిక అవినీతి కేసులపై దర్యాప్తు జరుపడానికి అధికారుల బృందం ఈ నెల 14న ఉదయం11:45లకు రాబోతున్నట్లు డివిజనల్ పంచాయతీ అధికారి జి. లత ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామంలోని జిపీ కార్యాలయంలో జరిగిన అవినీతి పై ఫిర్యాదు చేసిన చదువు జితేందర్‌రెడ్డి తో పాటు గ్రామసర్పంచ్, పంచాయతీ కార్యదర్శి లు సంబంధిత రికార్డులతో కార్యాలయంలో సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు.

## శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయానికి విరాళం



వీణవంక-ఫిబ్రవరి 12 (మనం న్యూస్): మండలంలోని మామిడాలపల్లి గ్రామంలోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయానికి సిరిపురం అనిల్‌కుమార్ రజిత దంపతులు పదివేల రూపాయలు విరాళం ను ఆలయ అర్చకులు సంతోషచార్యులు, నర్సింహచార్యుల సమక్షంలో వైస్ చైర్మన్ గాదె రమణారెడ్డికి శనివారం అందజేశారు. అర్చకులు ఆ దంపతులకు ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ప్రభుత్వ విప్ పాడి కౌశిక్‌రెడ్డికి శుభాకాంక్షలు



వీణవంక-ఫిబ్రవరి12 (మనంన్యూస్): శాసనమండలి సభ్యులు పాడికౌశి క్‌రెడ్డి ని ఇటీవల ముఖ్యమంత్రి కెసీఆర్ రాష్ట్ర ప్రభుత్వ విప్‌గా నియ మించడం పట్ల ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు నాగిడి సంజీవరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కౌశిక్‌రెడ్డి కి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరంఆయన మండలంలోని ఘన్ముక్ల గ్రామంలో మాట్లాడుతూ యువ నాయకుడు కౌశిక్‌రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గంలో మరింత బలోపేతం అవుతుందని, రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో హుజురాబాద్ నియోజకవర్గంనుండి శాసనసభ్యుడిగా కౌశిక్‌రెడ్డి ఘన విజయం సాధిస్తాడని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## మోసపూరిత ప్రకటనలు నమ్మవద్దు



వీణవంక-ఫిబ్రవరి08, మనం న్యూస్: సామాజిక మాద్యమాల్లో వచ్చే మోసపూరిత ప్రకటనల పట్ల నిరుద్యోగులు జర జాగ్రత్తగా ఉండాలని మండల భాజాపా యువ మోర్చా నాయకులు మోర్తాల రఘువరణ్ అన్నారు. ఆదివారం ఆయన హిమ్మత్‌నగర్ గ్రామంలో మా ట్లాడు తూ ఇంట్లో కూర్చోని సంపాదిం చండి అంటూ పత్రికలు, సోషల్‌మీడియాలో వచ్చే ప్రకటనలు చూసి అమాయకప్రజలు, నిరుద్యోగులు లక్షలాదిరూపాయలు మోసపోతున్నారని అన్నారు. లక్ష రూపాయలు డిపాజిట్ చేయండి. స్వయం ఉపాధి కోసం మిషన్ తో పాటు ముడిసరుకులు అందిస్తాం.. మీరు తయారు చేసిన వస్తువులను మేమే కొంటామని పలు ప్రైవేట్ కంపెనీలకు చెందిన వారు అమాయకుల దగ్గర నుండి లక్షలాది రూపాయలు వసూలు చేసుకొని ఉడాయించారని అన్నారు. కేవలం పదివేల రూపాయల మిషన్ ఇచ్చి చేతులు దులుపుకొని ఆఫీస్‌లు ఎత్తేశారని బాధితులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. గత ఆరు నెలల క్రితం వత్తులు తయారు చేసే మిషన్ అమ్మి వారి వద్ద నుండి లక్షలాది రూపాయలు వసూలు చేసి ఉడాయించిన ఘటనలు కోకొల్లలు. , అలాగే నెలకు 15వేల రూపాయలు ఇస్తామని మీ బ్యాంకు ఖాతాను వాడుకుంటామని సైబర్‌నేరగాళ్లు చెప్పగా నమ్మిన అమాయకప్రజలు వారి బ్యాంకు ఖాతా నెంబర్‌లను ఇచ్చి గత కొన్ని నెలలు వారు అందించిన డబ్బులను తీసుకోవడం జరిగిందన్నారు. తదుపరి పోలీసుల చట్టవిరుద్ధంగా లక్షలాది రూపాయల అక్రమ లావాదేవీలు నిర్వహించి ఇతర ఖాతాలో డబ్బు కొల్లగొట్టారని, ఇందుకు బాధ్యులు మీరేనని బాధితులను సైబర్ పోలీసుల వీరిని సైబర్ మోసాల చట్టం కింద అరెస్ట్ చేశారు. ఇలాంటి కేసులు ఎక్కువగా విద్యావంతులైన హైదరాబాద్ నగరంలో జరుగడం విశేషం.ఇలా సరికొత్త రీతిలో అమాయక ప్రజలు, నిరుద్యోగులు మోసంపోవడం అత్యంత బాధాకరమని ఇలాంటి మోసపూరితమైన ప్రకటనలు నమ్మి ఎవరు మోసపోవద్దని సూచించారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవు

కోనరావుపేట ఫిబ్రవరి 12 (మనం న్యూస్): శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చర్యలు తప్పవని చందుర్తి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ఎ.కిరణ్ కుమార్ హెచ్చరించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేటలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అవాంఛనీయ ఘటనలకు పాల్పడే వారు ఎంతటి వారైనా సరే చట్టరీత్యా కేసులు నమోదు చేయనున్నట్లు తెలిపారు. కోనరావుపేట మండల కేంద్రంలోని వైన్స్ సమీపంలో పరశురాములు అనే వ్యక్తిపై ఇటీవల జరిగిన దాడి ఘటనలో నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. బాధితుని ఫిర్యాదు మేరకు మండల కేంద్రంలోని కమాన్ వద్ద మెరుగు లక్ష్మణ్, ముదం ప్రసాద్‌లను అదుపులోకి తీసుకున్నట్లు మరో ఇద్దరు నిందితులు పరారీలు ఉన్నట్లు సిఐ వివరించారు.

## మహబూబ్‌నగర్
### నారాయణపేట-వనపర్తి

## విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శి ఎస్ఎఫ్ఐ



నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 12, మనం న్యూస్: నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో నేషనల్ హైస్కూల్లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించే ఎస్ ఎస్ సి టాలెంట్ టెస్ట్ పేపర్‌ను జిల్లా విద్యాధికారి గోవిందు రాజులు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి గోవిందరాజులు, ఎస్ఎఫ్ఐ ఉమ్మడి మాజీ జిల్లా అధ్యక్షులు ఆర్ శ్రీనివాసులు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం తార సింగ్ లు మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ వారు నిర్వహించే ఈ టాలెంట్ టెస్ట్ విద్యార్థులకు ఎంతో గాను ఉపయోగపడుతుందని భవిష్యత్తులో మరిన్ని టాలెంట్ టెస్ట్ లు ఎస్ఎఫ్ఐ వాళ్ళు నిర్వహించాలని ఆయన అన్నారు అదేవిధంగా ఎస్ఎఫ్ఐ విద్యారంగ సమస్యల పైన పోరాటాలే కాకుండా విద్యార్థుల్లో దాగినటువంటి సృజనాత్మకతను వెలికి తీయడానికి ఈ ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తామన్నామని వారు అన్నారు. ఈ టాలెంట్ పేపర్ ని ప్రముఖ విద్యావేత్తలు అయినటువంటి చుక్కారామయ్య ప్రొఫెసర్ నాగేశ్వర్ తయారు చేశారని వారన్నారు. ఎస్ఎస్సి చదువుతున్న విద్యార్థులు బోర్డ్ ఎగ్జామ్ లో భయానికి ఆందోళనకు గురికా వద్దని మనోధైర్యం నింపేటందుకే విద్యార్థులకు ప్రత్యేకంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా టాలెంట్ టెస్ట్ పరీక్ష నిర్వహిస్తున్నామని వారు అన్నారు. విద్యార్థుల నైపుణ్యతను వెలికి తీయడం కోసం ఇలాంటి టెస్టులు విద్యార్థులకు ఉపయోగపడతాయని వారు అన్నారు. భారత విద్యార్థి ఫెడరేషన్ విద్యార్థి సంఘం చదువుతూ పోరాడు చదువుకై పోరాడు అనే నినాదం పనిచేస్తుందని చదువుతున్నప్పుడు సమస్యలు ఎదురైనప్పుడు పోరాటం చేయాలని విద్యార్థులను విద్యార్థుల సమస్యలు ఎక్కడ ఉంటే అక్కడ ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం తాలూకా నియోజకవర్గంలో అన్ని మండలాల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు ఉంటే ఎస్ఎఫ్ఐ దృష్టికి తీసుకురావాలని విద్యార్థులను కోరారు. ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్ రాసిన విద్యార్థులను పేపర్లను వారి యొక్క మార్కులను ప్రకటించి జిల్లా ప్రథమ బహుమతి 3000 రూపాయలు ద్వితీయ బహుమతి 2000, తృతీయ బహుమతి 1000 రూపాయలు ఇస్తూ జిల్లాలో టాప్ టెన్ లో మార్కులు వచ్చిన వారికి ప్రత్యేకంగా అభినందిస్తూ వారికి బహుమతులు ఇస్తామని అదేవిధంగా తాలూకా ప్రథమ స్థాయి ద్వితీయ తృతీయ మండల ప్రథమ ద్వితీయ బహుమతులతో పాటు స్కూలు మొదటి బహుమతి కూడా ఇస్తామని వారన్నారు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కార్తీక్, ఎస్ఎఫ్ఐ నాయకులు అభిలాష్,కురుమూర్తి, చందు, గణేష్ల దితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టీవీఎం పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

మధిర, ఫిబ్రవరి 12 (మనం న్యూస్): మధిర తేళ్ల వసంతయ్య స్మారక ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు పూర్వ విద్యార్థి సంఘం 45వ సమ్మేళనం ఆత్మీయ వాతావరణం లో నిర్వహించబడింది. ముందుగా ఖమ్మం జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు , డాక్టర్ వాసిరెడ్డి రామనాథం , పూర్వ విద్యార్థి సంఘ అధ్యక్షులు పుతుంబాక శ్రీకృష్ణ ప్రసాద్ , ప్రధాన కార్యదర్శి మాధవరపు నాగేశ్వరావు , కార్యనిర్వాహక బాధ్యులు అవ్వ వెంకట రమణ రావు , మధిర బాబులా , పుల్లకండం చంద్రశేఖర్ , యడవల్లి నాగభూషణ ం, మండవ వాసు , మక్కెన నాగేశ్వరరావు , చెరుపల్లి శ్రీధర్ , మొదలగు తేళ్ల వసంతయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు .ఉన్నత స్థాయికి ఎదిగిన పాఠశాల పూర్వ విద్యార్థులకు కమల్ రాజు చేతుల మీదు గా సన్మానం నిర్వహించబడింది. అనంతరం 1984-85, 1985-86, 1986-87 ఎస్ఎస్సి బ్యాచ్ ల పూర్వ విద్యార్థులకు సన్మానం జరిగింది. వివి ధ అం శాలలో మెరిట్ సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు పథకాలు మరి యు నగ దు బహుమతులు రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరా వు ఫౌండేషన్ చైర్ పర్సన్ నందిని చేతుల మీదుగా అందజేయబడ్డాయి.

## బైక్ స్కిడ్ అయి కింద పడిపోయిన ముగ్గురు యువకులు



పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 12 (మనం న్యూస్): పాల్వంచ పట్టణం కుంటి నాగుల గూడెం గ్రామ సమీపంలో బైక్ స్కిడ్ అయి ముగ్గురు యువకులు కిందపడిపోయారు పాయారు.ఒకరి పరిస్థితి సీరియస్గా ఉన్నది.ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి.వీరు పాత కొత్తగూడెం.పక్కన పెనుబల్లి గ్రామానికి చెందిన యువకులు.కోరం పెద్దిరాజు(26),కోరం రాజు (18)లకు తీవ్ర గాయాలయ్యాయి.మట్ట కృష్ణకు (29)పరిస్థితి సీరియస్ గా ఉండడంతో అటుగా దారిలో వస్తున్న కారు,లో ఎక్కించుకొని పాల్వంచ గవర్నమెంట్ హాస్పిటల్ తీసుకెళ్లడం జరిగింది.కోరం రాజులు ప్రజాపంథా నాయకులు నిమ్మల రాంబాబు మిగతా ఇద్దరిని ఆటోలో ఎక్కించుకొని వైద్యం నిమిత్తం పాల్వంచ గవర్నమెంట్ హాస్పిటల్ కి తీసుకెళ్లి మానవత్వం చాటుకున్నారు పాల్వంచ దమ్మపేట సెంటర్ నుండి కుంటి నాగుల గూడెం వరకు రోడ్డు విస్తరణ సెంట్రల్ లైటింగ్,డివైడర్స్ శంకుస్థాపన చేసినప్పటికీ ఇప్పటివరకు పనులు ప్రారంభం కాకపోవడంతో ఎక్కువగా హెవీ వెహికల్స్ ఈ ప్రధాన రహదారిపై రద్దీగా నిత్యం తిరగడంతో రోడ్డు గుంతల మయం గా మారడంతోనే ఈ ఘటన చోటుచేసుకుందని స్థానికులు తెలియజేశారు. ఆర్‌బి అధికారులు,స్థానిక ఎమ్మెల్యే స్పందించి రోడ్డు పనులు వెంటనే ప్రారం భించాలని లేదా రోడ్డుపై ఉన్న గుంతలను వెంటనే మరమత్తులు చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# జర్నలిస్టులపై ఎందుకో చిన్నచూపు?



వైరా టౌన్, ఫిబ్రవరి 12 (మనం న్యూస్): 9 ఏళ్లలో మూడవ సారి ఇళ్ళ స్థలాల కోసం దీక్షలు చేపట్టిన జర్నలిస్టులు. దశాబ్దాలుగా పత్రిక, ఎలక్ట్రానిక్ మీడియాలో పని చేస్తున్న జర్నలిస్టులకు కనీసం ఇళ్ళ స్థలాలైనా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 9 ఏళ్లలో వైరా జర్నలిస్టులు మూడవ సారి దీక్షలు చేపట్టారు. జర్నలిస్టుల పోరాటాన్ని అభినందించాలి. వైరా పట్టణం దిన దినాభి వృద్ధి చెందుతూ మునిసిపాలిటీ గా రూపాంతరం చెందింది. రాజకీయ, విద్యా,వ్యాపార రంగాలలో జిల్లా లోనే ప్రత్యేకత సంతరించుకున్న వైరా లో జర్నలిస్టుల ది కూడా ప్రత్యేక స్థానమే. జాతీయ ,ప్రాంతీయ రాజకీయ పార్టీల ప్రముఖుల కు పుట్టిల్లు గా వైరా ప్రాముఖ్యత కలిగి ఉన్నది.వారి ఎదుగుదలలో జర్నలిస్టుల పాత్ర ,సహకారం కూడా అంతే ప్రాముఖ్యం కలిగి ఉంది. కానీ ఎందుకో జర్నలిస్టులకు చిన్న చూపు ఎదురౌతుంది. 80 వ దశకం లోనే జర్నలిస్టుల సమీకరణకు,వారి చైతన్యం కోసం ప్రత్యేక శిక్షణా తరగతులను నిర్వహించిన చరిత్రా, పత్రికా రంగం లో ఉద్ధండులైన సంపాదకులు వెూటూరు హనుమంతరావు, సి రాఘవా చారి, కొండు భట్ల రామచంద్ర మూర్తి లతో శిక్షణ కల్పించిన ఘనత కలిగినా,అది జర్నలిస్టుల చరిత్రగా నే ఉన్నది. కానీ జర్నలిస్టుల జీవితాలకు,జీవన విధానానికి గౌరవం దక్కలేదు. తెలంగాణ రాష్ట్ర సాధనలో జర్నలిస్టుల ది అమోఘమైన పాత్ర అని చెబుతున్న నేటి ప్రభుత్వం కూడా వారి పట్ల చిన్న చూపు కంటే, ఇంకా ఏదైనా తక్కువ పదం ఉపయోగిస్తే బాగుంటుంది. ప్రభుత్వం చిత్తశుద్ధి ఆలోసిస్తే వైరా లో జర్నలిస్టుల కు ఇచ్చే ఇళ్ళ స్థలాల భూమి సమస్య కానే కాదు. ప్రభుత్వం క్రీడా ప్రాంగణాల కోసం వార్డు వార్డు న స్థలాల కోసం అన్వేషించించింది . ఆ మాత్రం అన్వేషణ ఇన్నేళ్లుగా ఆందోళనలు,పోరాటాలు ,ఆమరణ నిరహార దీక్షలు,రిలే నిరాహారదీక్షలు చేస్తున్న జర్నలిస్టుల కోసం జరగక పోవటం దురదృష్ట కరం. 2015 లో ఎం ఆర్ ఓ కార్యాలయం ముందు ఆమరణ దీక్ష, 2018 ఎన్నికలకు ముందు వైరా క్రాస్ రోడ్డు లో 10 రోజులు రిలే నిరాహారదీక్షలు చేపట్టిన సందర్భం లో ప్రస్తుత శాసన సభ్యులు రాములు నాయక్ శిభిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు, సినీ లెజెండ్ నందమూరి బాలకృష్ణ కూడా శి భిరం లో కొద్ది సేపు కూర్చుని సంఘీభావం తెలిపారు. ప్రతిపక్ష రాజకీయ పార్టీల సంఘీ భావం,అండదండలు ఎప్పుడూ ఉంటున్నా యి. ముఖ్యమంత్రి కెసిఆర్ అనేక సభల్లో చెప్పిన,జర్నలిస్టు యూనియన్ల కు హామీ ఇచ్చిన మాట నిలుపుకోవాలి. జిల్లా కేంద్రం లో జర్నలిస్టు లకు ఇళ్ళ స్థలాలు ఇస్తున్నామని ప్రకటించటం,జిల్లా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆ పని వేగవంతం చేయటం అభినందనీయం. మండల వ్యవస్థ ఏర్పడినప్పటి నుండి జర్నలిస్టులు కూడా మండల స్థాయిలో పని చేస్తున్నారు. ప్రభుత్వం కూడా వారిని గుర్తించి అక్రిడేషన్ కార్డులు ఇస్తున్నది.అందువలన ఒక వ్యవస్థలో పని చేస్తున్న వారిని సమానంగా చూడాలి. జిల్లా కేంద్రాలు,మండల కేంద్రాల దృష్టితో కాక జర్నలిస్టులందరూ ఒకటేనన్న బావన తో చూడాలని కోరుతున్నాము. మంత్రి పువ్వాడ వైరా నియోజక వర్గ బి ఆర్ ఎస్ సమావేశం లో మాట్లాడుతూ ఖమ్మం లో ఎప్పుడు మీటింగ్ పెట్టినా ఇంతమంది జర్నలిస్టులు కనబడరని,వైరా లో ఇంతమంది జర్నలిస్టులు రావటం అభినందనీయం అని కితాబు ఇచ్చా రు. ఆ దృష్టి కోణాన్ని జర్నలిస్టుల సంక్షేమం, ఇళ్ళ స్థలాలు,ఇళ్ళ నిర్మాణం విషయం లో చూపించి మా అందరి అభిమానం పొందగలుగు తారని కోరుకుందాం.

# పేరుకే ఫోర్త్ ఎస్టేట్.. రాత మారట్లేదు




వైరా టౌన్, ఫిబ్రవరి 12 (మనం న్యూస్): సమాజంలో ఫోర్త్ ఎస్టేట్ గా ప్రత్యేక స్థానం కలిగిన జర్నలిస్టులు ఆర్థిక స్థితిగతుల్లో మెజార్టీ జర్నలిస్టు లు దయనీయ స్థితిలో ఉన్నారని జర్నలిస్టుల దీక్షకు మద్దతు తెలిపిన పలు పార్టీల నాయకులు కుల సంఘాల నాయకులు పేర్కొన్నారు..జర్నలిస్టుల అపరిష్కృత సమస్యల పరిష్కారం కోసం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సాధన కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే దీక్షలు ఆదివారం నాలుగో రోజుకు చేరుకుంది .. ఈ దీక్షకు సిపిఐ పార్టీ వైరా నియోజకవర్గ ఇన్చార్జి ఎర్రబాబు వైరా మండల కార్యదర్శి యానాల గోపాలరావు షేక్ షరీఫ్ గారపాటి అశోక్ అంతేగాక సిపిఎం పార్టీ కొనిజర్ల మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు ఏఐటీయూసీ కార్యదర్శి రజాక్మియా భూక్యా వీరభద్రం తో పాటుగా వైరా మున్సిపాలిటీ నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు దేవరకొండ శ్రీనివాసరావు కుదురుపాక దర్గయ్య మండల నాయకులు కుదురుపాక శ్రీహరి రాచమల్ల శ్రీనివాసరావు మంచి కంటి శంకర్ శ్రీకాకుళం శ్రీరంగం శ్రీహరి తదితరులు దీక్షకు మద్దతు తెలిపారు ఆర్ టి ఐ నాయకులు డేవిడ్ వెంకటలక్ష్మితో పాటు ఓర్సు శీను నల్లగట్ల బాబు తదితరులు

శిబిరానికి మద్దతుగా సంఘీభావం తెలిపారు వారు మాట్లాడుతూ సమాజంలో ఫోర్త్ ఎస్టేట్ గా పిలువబడే జర్నలిస్టులు ఆర్థిక స్థితిగతుల్లో దయనీయ పరిస్థితుల్లో నేటికీ ఉన్నారని పత్రికల ద్వారా టీవీ ఛానల్ ద్వారా ఎన్నో మానవీయతను చాటి చెప్పే వార్తలు ప్రసారం చేసిన జర్నలిస్టుల రాతలు నేటికీ మారడం లేదని ప్రభుత్వం వారికి న్యాయం చేయటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

# వైద్య సేవలను మరింత విస్తృతం చేస్తాం

నేలకొండపల్లి, ఫిబ్రవరి 12 (మనం న్యూస్): ప్రజల మనిషి మార్కిస్ట్ పార్టీ మహనీయుడు నూతక్కి గంగాధరరావు సేవా కమిటీ ఆధ్వర్యంలో వైద్య సేవలను మరింత విస్తృతం చేస్తామని నిర్వాహకుల ఏటుకూరి రామారావు అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక సిపిఎం కార్యాలయం రావెళ్ల సత్యనారాయణ భవనంలో నూతక్కి గంగాధర్ రావు సేవా కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నెల నెల వైద్య శిబిరాన్ని ప్రముఖ వైద్యులు డాక్టర్ కొల్లి అనుదీప్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏటుకూరి మాట్లాడుతూ నూతక్కి గంగాధరరావు ఆశయ సాధన కోసం ప్రజా సమస్యలపై ఉద్యమించడంతోపాటు సేవా కార్యక్రమాలను కూడా మరింత విస్తృతం చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ వైద్య శిబిరంలో 108 మంది షుగర్, బీపీ వ్యాధిగ్రస్తులకు వైద్య చికిత్సలు అందించగా శ్రీ శ్రీనివాస డయాబెటిక్ సెంటర్ వారు రక్త పరీక్షలు నిర్వహించారు. వసుంధర ఒకేషనల్ కాలేజీ విద్యార్థులు ల్యాబ్ టెక్నీషియన్ అనిల్ కుమార్ వైద్య సేవలకు సహకరించారు. మ్యాక్స్ విజన్ ఖమ్మం కంటి ఆసుపత్రి వారు 54 మంది రోగులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ప్రతి నెల నిర్వహించే ఈ వైద్య సేవలను మండల ప్రజలతోపాటు చుట్టూ ప్రక్కల మండలాలకు చెందిన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ కొల్లి అనుదీప్ ఎండి (జనరల్ మెడిసిన్) డాక్టర్ కే ధర్మేంద్ర (ఎంబిబిఎస్) వైద్య సేవలు అందించారు. ఈ వైద్య శిబిరంలో వైద్య శిబిరం నిర్వాహకులు కె.వి రామిరెడ్డి, గుడవర్తి నాగేశ్వరరావు, కట్టెకోల వెంకటేశ్వర్లు దుగ్గి వెంకటేశ్వర్లు పగిడికత్తుల నాగేశ్వరరావు, సిరికొండ ఉమామహేశ్వరి, బెల్లం లక్ష్మి, సిరికొండ నాగేశ్వరరావు, కూచిపూడి శ్రీదేవి, అపర్ణ, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.




## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి తుమ్మల



కూసుమంచి, ఫిబ్రవరి 12 (మనం న్యూస్): ఆదివారం పాలేరు నియోజకవర్గ పర్యటనలో భాగంగా మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కూసుమంచి మండలం ఈశ్వరమా దారం గ్రామ ఉప సర్పంచ్ మందడి రామిరెడ్డి - పద్మ ద్వితీయ కుమారుడు చి' దినేష్ రెడ్డి - చి'ల'సౌ' శ్రావణి ల వివాహ కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే కూసుమంచి మండలం హిరమన్ తండా కు చెందిన అజ్మీరా జాను - జ్యోతి ల చి'ల'సౌ' రూప - ఆదిత్య ల వివాహ కార్యక్రమాల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి నారు . ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ జూకూరి గోపాలరావు, కూసుమంచి ఎంపీటీసీ సభ్యులు మాదాసు ఉపేందర్, మాజీ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ యడవల్లి ముత్తయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు బండి జగదీశ్, బారి వీరభద్రం, రేలా వెంకట రెడ్డి, లాడెన్ బాయ్, ముదిగొండ ఎల్ ఏ సి ఎస్ చైర్మన్ తుపాకుల యాలగొ ండ స్వామి, కొండా మహి పాల్, సంద్ర ఉపేందర్, శ్రీను, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నాగర్‌కర్నూల్
### గద్వాల-కల్వకుర్తి

## ప్రముఖ వైద్యులు శీలం పాపారావును పరామర్శించిన ప్రొఫెసర్ కోదండరాం

ఖమ్మం, ఫిబ్రవరి 12 (మనం న్యూస్): ఖమ్మం జిల్లా ప్రముఖ వైద్యులు, టీజేఎస్ ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ శీలం పాపారావు మాతృమూర్తి శీలం లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో తుది శ్వాస విడిచిన సంగతి తెలిసినదే . వారి స్వగృహంలో ప్రొఫెసర్ కోదండరాం డాక్టర్ పాపారావును కలిసి పరామర్శించారు . ఈ కార్యక్రమంలో టీజేఎస్ వైరా నియోజకవర్గం ఇంచార్జి నునావత్ రవీందర్ , ఖమ్మం జిల్లా ఉప అధ్యక్షులు జంగ్గి పల్లి రవి తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు .

## జట్ల శేషారత్నం భౌతికకాయానికి సిపిఎం నాయకులు ఘన నివాళి..

కొణిజర్ల, ఫిబ్రవరి 12 (మనం న్యూస్): కొనిజర్ల మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకులు జట్ల సత్యం సతీమణి శేషారత్నం వయసు 70 సంవత్సరాలు ఆదివారం ఉదయం అకాల మృతిచెందారు శేషారత్నం పార్థివ దేహం పై సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పూలమాల లేసి ఘనంగా నివాళులర్పించారు సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, కార్యదర్శి వర్గ సభ్యులు మచార్ల భారతి తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు తాళ్ళపల్లి కృష్ణ మండల కార్యదర్శి చెరకు మల్లి కుటుంబరావు, మండల కమిటీ సభ్యులు చింతపల్లి ప్రసాద్, శాఖ కార్యదర్శి జట్లా రవి తదితరులు సంతాపం తెలిపారు.

## పలు శుభకార్యాలకు హాజరైన ప్రముఖ వైద్యులు డా.కోట రాంబాబు

మధిర, ఫిబ్రవరి 12 (మనం న్యూస్): కెవిఆర్ హాస్పిటల్ అధినేత ప్రముఖ వైద్యులు కోటా రాంబాబు మధిర నియోజకవర్గం లో జరిగిన పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. మొదటిగా బోనకల్ మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో దామాల ఫ్రాన్సిస్, సుశీల దంపతుల కుమార్తె స్నేహాలత ప్రధానం వేడుకకు హాజరై కాబోయే నూతన వధువును ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మధిర మండలం కృష్ణాపురం గ్రామంలో గొల్లమండల నాగభూషణం మనుమడు, మనుమరాలు నూతన వస్త్రాలంకరణ, పంచల వేడుకకు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. నిధానపురం గ్రామంలో చిన్న వెంకటేశ్వర్లు కుమారుడు కిరణ్, ఝాన్సి ల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## గ్రామ దీపికలు, ఐకెపి, పంచాయతీల ఈ-కంప్యూటర్ ఆపరేటర్లు,

సత్తుపల్లి, ఫిబ్రవరి 12 (మనం న్యూస్): మహిళా సంఘాలను ప్రోత్సహిస్తూ, మహిళల ఆర్థిక అభివృద్ధికి బాటలు చూపుతూ, ఆర్థిక అభివృద్ధి చైతన్య పరిచే కార్యక్రమాలను ప్రతి మహిళకు తెలియజేస్తు, గ్రామాల్లో గ్రామ దీపికలుగా పనిచేస్తున్న వీఎవోలు గౌరవ వేతనం ప్రస్తుతం 3900 రూపాయ లుగా ఉన్నదని, ఈ వేతనాన్ని పెంచి వారిని ఆదుకోవాలని సత్తుపల్లి శాస నసభ్యులు వీరయ్య ఆదివారం జరిగిన శాసనసభలో ప్రస్తావించారు. ఐకెపి, పంచాయతీలలో కంప్యూటర్ ఈ-ఆపరేటర్ల వేతనాలను పెంచాలని, గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న కార్యదర్శులు అందరినీ జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా రెగ్యులర్ చేసి, పెంచిన ప్రొహిబిషన్ కాలాన్ని, వారి సర్వీసు కాలంగా పరిగణించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సభాపర్వంలో కోరారు.

## వాటర్‌ప్లాంట్‌ను బహుకరించిన పడాల శ్రీనివాస్

ఆత్మకూర్(ఎం), ఫిబ్రవరి 12(మనం న్యూస్) : మండలంలోని మోదుగుబావిగూడెంలో వాటర్‌ప్లాంట్‌ను ఆలేరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, రాష్ట్ర నాయకులు పడాల శ్రీనివాస్ ఆదివారం బహుకరించి ప్రారంభించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ అధికార పార్టీ ఎమ్మెల్యే ఈ మండలానికి చేసింది ఏంలేదని అన్నారు. మోదుగుబా విగూడెంకు ఇంతవరకు బీటి రోడ్డు లేకపోవడమే బీఆర్ఎస్ అభివృద్ధి ఏంటో తెలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తడిసిన మల్లారెడ్డి, రాష్ట్ర కిషబూన్ మోర్చా కార్యవర్గసభ్యులు బొట్టు అబ్బయ్య, గ్రాశాఖ బూత్ అధ్యక్షులు వీరస్వామిగౌడ్, మండల ప్రధానకార్యదర్శులు కళ్యాణ్, రవీందర్, నాతి బిక్షపతి, మండల ఉపాధ్యక్షులు పిక్క పరుషరాం, మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు బండి ఉప్పలయ్యగౌడ్, మువమోర్చా మ ండల అధ్యక్షులు పొనగాని రవీందర్,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదానం

భద్రాచలం, ఫిబ్రవరి 12 (మనం న్యూస్): భద్రాచలం ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో మణుగూరు మండలానికి చెందిన గర్భిణీ మహిళ రేష్మ, చర్ల మండలానికి చెందిన గర్భిణీ మహిళ మీడియం జయలక్ష్మి లకు , అలాగే పట్టణంలోనే ప్రైవేట్ హాస్పిటల్లో ఆపరేషన్ కోసం రక్తపరిమాణం తక్కువగా ఉన్న మహిళకు అత్యవసరంగా రక్తం ఎక్కించాలని వైద్యులు సూచించడంతో రక్తం కోసం ట్రస్ట్ ను ఆశ్రయించగా వెంటనే స్పందించి ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ సభ్యులు వనమా నవీన్ కుమార్ ద్వారా ఓ పాజిటివ్ బ్లడ్ రక్తాన్ని, సుమంత్ ద్వారా ఏ పాజిటివ్ బ్లడ్ రక్తాన్ని, కోమటిరెడ్డి చైతన్య ద్వారా ఓ పాజిటివ్ బ్లడ్ రక్తాన్ని రక్తదానం చేయించి ప్రాణాపాయ స్థితిలో ఉన్న గర్భిణి మహిళలను ఆదుకున్నారు. ట్రస్ట్ వ్యవస్థాపకులు కొప్పుల. మురళి మాట్లాడుతూ యువత విద్యార్థులు స్వచ్ఛందంగా రక్తదానం చేయడానికి ముందుకు రావాలని కోరారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని

కొణిజర్ల, ఫిబ్రవరి 12 (మనం న్యూస్): కొనిజర్ల మండలంలో సిద్దిక్ నగర్ లో ఇటీవల మృతి చెందిన ఎర్రమల సావిత్రమ్మ కుటుంబ సభ్యులను ఆదివారం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పరామర్శించి ఓదార్చారు. సావిత్రమ్మ కుమారుడు మాధవరెడ్డి తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శిగా పనిచేస్తున్నారు. మాధవరెడ్డి తో పాటు యరమల సత్యనారాయణ రెడ్డిని, కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు. అనారోగ్యంతో బాధపడుతున్న గోపారం సొసైటీ మాజీ వైస్ చైర్మన్ శాకం కృష్ణారెడ్డిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. సిపిఎం పార్టీ సీనియ ర్ నాయకులు సంక్రాత్రి మధుసూదన్ రావు ను లాలాపురం గ్రామంలో మ ధుసూదన్ రావు గారి గృహం నందు పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్య వీరభ ద్రం, కొణిజర్ల మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు, రై తు సంఘం జి ల్లా సహాయ కార్యదర్శి చింత నిప్పు చలపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

**- ముఖ్యమంత్రి హామీ తక్షణమే అమలు చేయాలి**

**- మంత్రి చొరవ చేయాలి**

భద్రాచలం, ఫిబ్రవరి 12 (మనం న్యూస్) : భద్రాచలం నియోజకవర్గంలో నివాసం ఉంటూ జర్నలిస్టు వృత్తిలో కొనసాగుతున్న వారందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలని సిపిఎం భద్రాచలం నియోజకవర్గం కన్వీనర్ మచ్చా వెంకటేశ్వర్లు తెలిపారు. సిపిఎం భద్రాచలం పట్టణ విస్తృత సమావేశం ఎం.బి నర్సారెడ్డి అధ్యక్షతన చంద్రరావు భవన్ భద్రాచలంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల టిఆర్ఎస్ రాష్ట్ర ఆవిర్భావ సదస్సు సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ జర్నలిస్టులందరికి ఇంటి స్థలాలు ఇస్తామని ప్రకటించారు. రాష్ట్ర మంత్రి పదవితో ఖమ్మం పట్టణంలో విలేకరులకు ఇంటి స్థలాలు ఇవ్వటానికి ఏర్పాట్లు జరుగుతున్నట్లుగా కథనాలు ఉన్నాయి. కేవలం ఖమ్మం పట్టణనికే కాకుండా ఉమ్మడి ఖమ్మం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జర్నలిస్టులుగా వృత్తి నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరికి ఇంటి స్థలం ఇవ్వాలని సిపిఎం కోరుతుందని అన్నారు 2017 లోనే ముఖ్యమంత్రి ప్రకటన




చేశారని, ఇప్పటికే చాలా ఆలస్యం అయిందని ఇప్పటికైనా కార్యరూపం కాల్చాలని కోరారు. కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా ఎంతో ఆశతో ఎదురుచూస్తున్న జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇవ్వటం ద్వారా వారిని ఆదుకున్న వారు అవుతారని అన్నారు. జర్నలిస్టుల సెలక్షన్లో ఆంక్షలు లేకుండా అందరికీ ఇవ్వటం ద్వారా న్యాయం జరుగుతుందని కోరారు ముఖ్యమంత్రి హామీతో విలేకరులంతా ఆనందోళన ఉన్నారని ఇప్పుడు ఒక ప్రాంతానికో ఒక పట్టణానికి పరిమితం కాకుండా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న గ్రామీణ పట్టణ విలేకరులకు అందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నూతన కలెక్టర్ కార్యాలయం దగ్గరలో విలేకరుల ఇంటి స్థలం కోసం ఐదు ఎకరాల స్థలం ప్రభుత్వ విప్పు రేగా కాంతారావు సర్వతో స్థల నిర్ణయం జరిగినట్టుగా ప్రచారం ఉన్నదని దానిని వెంటనే అమలులోకి తీసుకురావాలని కోరారు ఇళ్ళ స్థలాల ఎంపిక విషయంలో విధివిధానాల విషయంలో జర్నలిస్టులు యూనియన్లు సీనియర్ జర్నలిస్టులను సమావేశపరిచి వారితో చర్చించి నిర్ణయం తీసుకోవాలని కోరారు జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల విషయంలో జాప్యం చేయవద్దని అలా జరిగితే జర్నలిస్టులందరితో కలిపి ప్రజా ఉద్యమం నిర్వహిస్తామని ఆయన తెలిపారు తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి జిల్లా కమిటీ సభ్యులు ఎవరైనా పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్ బాబు వై వెంకట రామారావు పి సంతోష్ కుమార్, పట్టణ కమిటీ సభ్యులు డి సీతాలక్ష్మి, బి కుసుమ,యు జ్యోతి, జీవనజ్యోతి, జీ లక్ష్మీకాంత్,ఎన్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీకీ కార్యకర్తలే బలం

**మండల కోఆర్డినేటర్ శివకృష్ణ**



ఏన్కూరు, ఫిబ్రవరి 12 (మనం న్యూస్): జనసేన పార్టీ చేపట్టబోయే మూడవ విడత క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నియోజకవర్గ జనసేన నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు, అభిమానులందరూ విజయవంతం చేయాలని ఆ పార్టీ వైరా నియోజకవర్గ నాయకులు, ఏన్కూరు మండల కోఆర్డినేటర్ బొగ్గారపు శివకృష్ణ కోరారు. ఆదివారం మంటల కేంద్రంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నట్లు తెలిపారు. అదేవిధంగా గతంలో జనసేన సభ్యత్వం తీసుకున్నవారు రెన్యువల్ చేయించుకోవాలని, కొత్తగా సభ్యత్వం తీసుకోవాలనుకునేవారికి ఇదోక మంచి అవకాశమన్నారు. జనసేన పార్టీ ఇప్పటివరకు ప్రమాదవశాత్తు మరణించిన 96 మంది కార్యకర్తలకు ప్రమాద భీమా కింద రూ. 4.80 కోట్ల రూపాయలు అందించినట్లు తెలిపారు. ప్రమాదవశాత్తు గాయపడిన 169 మంది జనసైనికులకు రూ. 60 లక్షల రూపాయలు అందించారన్నారు. ఇప్పటివరకు మొత్తం 5.40 కోట్ల రూపాయలు అందజేసినట్లు గుర్తుచేశారు. కార్యకర్తల చేయూతనిచ్చే ఏకైక పార్టీ జనసేన అన్నారు. కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందన్నారు.

## వ్యవసాయ విద్యుత్ సరఫరా నిర్దిష్ట సమయం ప్రకటించాలి

**తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**

ఖమ్మం, ఫిబ్రవరి 12 (మనం న్యూస్) : అగ్రికల్చర్ విద్యుత్ సరఫరాకు నిర్దిష్ట సమయం ప్రకటించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఖమ్మం మంచి కంటి హాల్లో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ అధ్యక్షతన జరిగిన తెలంగాణ రైతు సంఘం జిల్లా విస్తృత సమావేశంలో బొంతు రాంబాబు మాట్లాడుతూ విద్యుత్ సరఫరా సమయం పూట, పూట మారి రోజు కొకతీరుగా సరఫరా సమయం మారడం వల్ల రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వ్యవసాయానికి అవసరమైన విద్యుత్ సరఫరా చేసి పంటలు ఎండిపోకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు వేగవంతం చేయాలని అన్నారు. రైతులకి వాట్సప్ సమాచారం ద్వారా అప్పటికప్పుడు విద్యుత్ సరఫరా సమయం ప్రకటించడం, అర్ధరాత్రి , తెల్లవారుజాము సమయంలో రైతులు పంట పొలాలు చుట్టూ తిరిగి సాగు నీరు అందించేందుకు నిద్రాహారాలు మాని ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. మరోవైపు తెలంగాణ రాష్ట్రంలో పగటి పూట ఎండలు తీవ్రత పెరుగుతుందని, భవిష్యత్తులో మరింతగా విద్యుత్ సరఫరా సమస్యలు తలెత్తే అవకాశం ఉందని, విద్యుత్ సరఫరా పై ప్రభుత్వం దాగుడుమూతలు మాని స్పష్టమైన ప్రకటన చేసి రైతుల ఇబ్బందులు తొలిగించాలని కోరారు. సాగర్ ఆయకట్టు చివర సాగు



భూములకు సాగునీరు అందించాలని కోరారు. సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ, ఎస్ కె మీరా, సహాయ కార్యదర్శులు చింతనిపు చలపతిరావు, గుడవర్తి నాగేశ్వరరావు, రచ్చా నరసింహారావు, రావుల రాజాబాబు, చెరకుమల్లి కుటుంబరావు, శీలం సత్యానారాయణరెడ్డి, ఊరడి సుదర్శన్ రెడ్డి, మందా సైదులు, తూళ్ళూరి రమేష్, తోట నాగేశ్వరరావు, గొల్లపూడి కోటేశ్వరరావు, మల్లెంపాటి రామారావు, తమ్మినేని వెంకటయ్య, ఐనాల రామలింగేశ్వరరావు, కొల్లేటి ఉపేందర్, కందుల భాస్కరరావు, ఇట్టూరి అశోక్, యనమద్ది రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్‌కు మంత్రి పువ్వాడ శుభాకాంక్షలు

ఖమ్మం, ఫిబ్రవరి 12 (మనం బ్యూరో) : వరంగల్ ముద్దు బిడ్డ, మేధావి, బడుగు, బలహీన వర్గాల నాయకులు బండ ప్రకాష్ తనకున్న రాజకీయ అనుభవం, పరిజ్ఞానంతో డిప్యూటీ చైర్మన్ పదవికి మరింత వన్నె తేవాలని, తెలంగాణ శాసన మండలి ప్రతిష్టను పెంచాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆకాంక్షించారు.శాసన మండలి డిప్యూటీ చైర్మన్‌గా ఎన్నికైన బండ ప్రకాష్‌కు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. టి.ఆర్.ఎస్ పార్టీ ఎంపీగా, ఎమ్మెల్సీగా విశేషమైన సేవలు అందించి, ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీస్సులతో డిప్యూటీ చైర్మన్‌గా ఎన్నిక కావడం గొప్ప అవకాశం అన్నారు.బండ ప్రకాష్ డిప్యూటీ చైర్మన్‌గా ఉన్నతమైన సేవలు అందించి ఆ పదవికి, తెలంగాణ శాసన మండలికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## మహాశివరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయాలి



తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 12 (మనం న్యూస్) : శ్రీ వీర కాశీపట్నం విశాలాక్షి అన్నపూర్ణ సమేత ద్వాదశి జ్యోతిర్లింగ విశ్వేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో పిండిప్రోలు గ్రామంలో ఎంతో ప్రసిద్ధిగాంచిన శ్రీ వీర కాశీపట్నం లో మహాశివరాత్రి వేడుకలను అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహిస్తున్నట్లు దేవాలయ వ్యవస్థాపకులు కాశి పట్నం పీఠాధిపతి దేవాలయ ధర్మకర్తలు చైర్మన్ పూజారి మడికంటి వీరభద్ర స్వామి -- సుగుణ (గురుమాత) మడి కంటి శంకర్ గురు స్వామి --నాగమణి ధర్మపత్నిలచే శివాలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఫిబ్రవరి 18 తేదీన ఉదయం 3 గంటల నుండి మధ్యాహ్నం 1.గంట వరకు స్వామి వారికి పంచామృతం అభిషేకం నిర్వహించబడును రాత్రి 9 .30 గంటల నుండి శివపార్వతుల కల్యాణం నిర్వహించబడును రాత్రి 12 గంటల లింగోద్వ లింగోద్ధ వ కార్యక్రమం నిర్వహించబడును పూజా సామాగ్రి లడ్డు ప్రసాదం దేవాలయం నందు లభించబడును శివపార్వతుల కళ్యాణం లో పీతల మీద కూర్చుని దంపతులు దేవస్థానం నిర్వాహకులను సంప్రదించగలరు దీనిలో భాగంగా మహాశివరాత్రి ఉత్సవాలను అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కరపత్రం ఆవిష్కరించారు.

## మతోన్మాదులు నుంచి ప్రేమికులకు రక్షణ కల్పిస్తాం: ఏఐఎస్ఎఫ్



ఖమ్మం, ఫిబ్రవరి 12 (మనం న్యూస్): ప్రస్తుతం దేశంలో బీజేపీ పాలనలోని విశ్వవిద్యాలయాల కేంద్రంగా ఫిబ్రవరి 14 అంతర్జాతీయ ప్రేమికుల దినోత్సవం సందర్భంగా ప్రేమికులపై దాడికి పాల్పడుతున్న మతోన్మాద శక్తులను తరిమికొడతామని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటికాల రామకృష్ణ పిలుపునిచ్చారు..స్థానిక ఖమ్మం గిరి ప్రసాద్ భవన్‌లో ఏఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ దేశంలోని విశ్వవిద్యాలయాలు కేంద్రంగా చదువుకుంటున్న విద్యార్థులు ప్రజాస్వామ్య బద్దంగా రాజ్యాంగం కల్పించిన హక్కు తోని ఇష్టపడి కులాంతర,మతంతార,వివాహాలను చేసుకోవడానికి ప్రయత్నిస్తున్న విద్యార్థుల పైన మతోన్మాద శక్తులు ఆర్ఎస్ఎస్ బజరంగ్దళ్ ఏబీవీపీ విశ్వవిద్యాలయాల కేంద్రంగా పార్కుల కేంద్రంగా ప్రజాస్వామ్యాన్ని ఖుని చేస్తూ ప్రేమికులపై దాడి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఈనెల 14న జరగబోయే అంతర్జాతీయ ప్రేమికుల దినోత్సవం రోజున విశ్వవిద్యాలయాల కేంద్రంగానే పార్కుల కేంద్రంగానే ప్రేమికుల పై దాడి చేస్తే సహించేది లేదు అన్నారు. అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ తోడుగా ఉంటుందని తెలియజేశారు. దేశంలో వివిధ రాష్ట్రాల్లో జరుగుతున్న ఘటనలు ఆధారంగా మతోన్మాద శక్తులకు హెచ్చరించారు. ఇకపై ప్రజాస్వామ్య దేశంలో రాజ్యాంగపరమైన హక్కులపై దాడి చేస్తే రాజ్యాంగ హక్కుల్ని కాపాడుకునే దానికోసం విద్యార్థులను ఐక్యం చేసి పోరాటాలు నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ధర్మవరపు యువరాజు సతీష్ జిల్లా నాయకులు బిట్టు చందులాల్ వెంకటేష్ గోపి నరేందర్ నాగరాజు పాల్గొన్నారు.

## తెలుగు సంస్కృతిని విదేశీ వారికి

**వివాహం ద్వారా పరిచయం చేసిన కొండ బాల నిఖిల్**



తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 12 (మనం న్యూస్) : విదేశీ వారికి తెలుగు సంస్కృతి సాంప్రదాయాలను వివాహం ద్వారా పరిచయం చేసిన కొండ బాల నిఖిల్. తిరుమలాయపాలెం మండల కేంద్రానికి చెందిన ప్రముఖ న్యాయవాది కొండ బాల కళాధర్, ఉమాల దంపతులకు కూతురు కుమారుడు కాగా కూతురు వివాహం ఇటీవల జరగగా కుమారుడు అమెరికాలో ఎంఎస్ విద్యను పూర్తి చేసి అక్కడే ఉద్యోగాన్ని సంపాదించి స్థిరపడిన కొండ బాల నిఖిల్ అమెరికా దేశానికి చెందిన వధువు కేరి ఎంచుకొని ప్రేమ వివాహం చేసుకున్నాడు. సంవత్సరకాలం తర్వాత పుట్టిన ఊరుని పెరిగిన ప్రాంతాన్ని మర్చిపోకుండా తన వివాహ మహోత్సవాన్ని భారతదేశంలో తెలుగు సంస్కృతి సాంప్రదాయాలను కుటుంబ బంధుత్వాన్ని తన జీవిత భాగస్వామికి తెలియజేసే విధంగా హిందూ సాంప్రదాయాల ప్రకారం ఖమ్మం నగరంలోని స్వర్ణ భారతి కళ్యాణ మండపంలో ఆదివారం అట్టాసంగా మొదటి సంవత్సర వివాహ మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. నిఖిల్ తాత కొండ బాల సీతారామయ్య లక్ష్మీ బాయ్ వారసత్వాన్ని మర్చిపోకుండా నిఖిల్ వధువు కేరి వివాహ మహోత్సవాన్ని ప్రముఖులు బందు మిత్రుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. నూతన వధూవరులను ఎందరో ప్రముఖులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నిఖిల్ తల్లిదండ్రులు కొండ బాల కళాధర్ ఉమా తమ్ముళ్లు టిడిపి జిల్లా నాయకులు కొండబాల కరుణాకర్ శ్యామ్ అశోక్ బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## పలు శుభకార్యాలకు హాజరైన ప్రముఖ వైద్యులు

**బీఆర్ఎస్ జిల్లా నాయకులు డా.కోట రాంబాబు**

బోనకల్, ఫిబ్రవరి 12 (మనం న్యూస్) : మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో దామాల ప్రాన్సిస్, సుశీల దంపతుల కుమార్తె స్నేహాలత ప్రధానం వేడుకకు హాజరై కాబోయే నూతన వధువును ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం వివిధ గ్రామాల్లో పర్యటించి వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో దోర్నాల సంతోష్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# సమాజ సేవలో ప్రతి ఒక్కరూ ముందుండాలి

**రామానుజవరం సర్పంచ్ శీలం కోటరెడ్డి**

తల్లాడ, ఫిబ్రవరి 12 (మనం న్యూస్): తల్లాడ మండలం రామనుజవరం గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు బొగ్గుల రామకృష్ణ రెడ్డి- వెంకట్రావమ్మ దంపతులు వివాహా దినోత్సవ సందర్భంగా ఏన్కూరు మండలం కొత్త మేడేపల్లి గ్రామంలో గిరిజన గుత్తికోయలకు దోమల బెడదనుండి ఆ గ్రామ ప్రజలుకు విముక్తి కల్పించడం కోసం దోమ తెరలను 60 కుటుంబాలకు 150 దోమ తెరలు,గర్భిణీ బాలింతలకు పల్లీలు, బెల్లం, పప్పు చెక్కలు, స్వీట్లు,ఖూౌదీ,చిన్నారులకు కేకులు ,చాక్లెట్లు, సున్నుండలు,పలు రకాల తిను బండారాలు రామనుజవరం సర్పంచ్ శీలం కోటరెడ్డి చేతుల మీదుగా గిరిజన గుత్తి కోయలకు పంపిణీ చేశారు.ముందుగా సర్పంచ్ శీలం కోటరెడ్డి, దాతలకు పలు రకాల గునుగు తంగేడు, అడవి పూలతో తమ గ్రామానికి ఘన స్వాగతం పలికారు..అనంతరం సర్పంచ్ శీలం కోటరెడ్డి కొత్త మేడేపల్లి గ్రామాన్ని కలియ తిరిగి వారి ఇండ్లను,ఆహారవు అలవాట్లను, జీవన విధానాన్ని



గుత్తికోయలను అడిగి తెలుసుకున్నారు..అలాగే గుత్తి కోయల జీవన విధానం,జీవన శైలి చూసి ఆశ్చర్యానికి గురిచేసింది అని,ఇప్పుడు ఉన్న సాకేతిక పోకడలను వదులుకొని పురాతన ఆహారపు అలవాట్లులను అవలంభిస్తున్నారని ఆయన అన్నారు.

ఈ సందర్భంగా సర్పంచ్ శీలం కోట రెడ్డి మాట్లాడుతూ నిరుపేద గుత్తి కోయలకు బొగ్గుల రామకృష్ణ రెడ్డి -వెం కట్రావమ్మ దంపతులు వారి పెళ్లిరోజుని పురస్కరించుకుని దోమ తెరలను బహుకరించడం ఆనందదాయకంగా ఉందని,ప్రతి ఒక్కరూ సమాజానికి తమ వంతు సహకారం అందించాలని,ఆయన అన్నారు..ఈ కార్యక్రమంలో రామనుజవరం మాజీ ఉప సర్పంచ్ యన్నం శ్రీనివాస రెడ్డి మా రత్తమ్మ స్వచ్ఛంద సేవా సొసైటీ,, నిర్వాహకులు ఇశ్నపల్లి శ్రీనివాస్, వార్డు సభ్యులు బోగ్గుల రామకృష్ణ రెడ్డి,వెంకట్రావమ్మ,సమాజ సేవకురాలు సైదమ్మ, .గుత్తికోయలు సుక్కి,బీమ్లు,అడమా, ఉంగి, రాజ్ కుమార్ గంగరాజ్, ఐతా, పోచమ్మ,గంగా, బూద్రి, నింగి,చిన్నారులు, గర్భిణీ, బాలింతలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం కొత్తగూడెం

గ్రామాల్లో సేవాలాల్ జయంతిని

## ఘనంగా జరుపుకోవాలి

**జీవన్‌లాల్‌ను కలిసిన కామేపల్లి బీఆర్ఎస్ నాయకులు**



కామేపల్లి, ఫిబ్రవరి 12 (మనం న్యూస్): గ్రామాల్లో శ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని ఘనంగా జరుపుకోవాలని ఇన్కమ్ టాక్స్ కమిషనర్ లావుడియా జీవన్ లాల్ పిలుపునిచ్చారు.ఆదివారం మండల బి.ఆర్.ఎస్ నాయకులు తాళ్లగూడెం స్టేజ్ వద్ద ఇన్కమ్ టాక్స్ కమిసినర్ లావుడియా జీవన్ లాల్‌ను మర్యాదపూర్వకంగా కలిసి బొకేను అందచేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అజ్మీర రాందాస్,మాజీ మండల అధ్యక్షుడు అంతోటి అచ్చయ్య, సూడా డైరెక్టర్ బండారు కృష్ణ, ఇల్లందు మార్కెట్ డైరెక్టర్ వాంకుడొత్ నరేష్,అజ్మీరా రమేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు



తల్లాడ, ఫిబ్రవరి 12 (మనం న్యూస్): తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంలో పంచాయతీ సెక్రటరీగా విధులు నిర్వహిస్తున్నటువంటి పోరళ్ళ వేణు వివాహము వైష్ణవితో శనివారం రాత్రి వారి స్వగృహం జరిగింది. ఈ వివాహనికి కార్యక్రమానికి తల్లాడ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి దీవించారు,నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉన్నతమైన స్థితిలో ఉండాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీంద్రారెడ్డి, సొసైటీ చైర్మన్ వీర మోహన రెడ్డి,రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు దుగ్గిదేవర వెంకట్ లాల్ బాలపేట,అంబేద్కర్ నగర్ గ్రామపంచాయతీల సర్పంచ్ లు కోసూరి వెంకట నరసింహారావు,జొన్నలగడ్డ కిరణ్ బాబు,సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు, మండల నాయకులు దొడ్డ చిన్న శ్రీనివాసరావు,వరపర్ల ఉదయ్,తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు₹ తదితరులు పాల్గొన్నారు.

## మండలి వైస్ ఛైర్మన్‌కు ఎంపీ వద్దిరాజు అభినందన

**- నూతన విప్‌లకు శుభాకాంక్షలు**



ఖమ్మం, ఫిబ్రవరి 12 (మనం బ్యూరో): తెలంగాణ రాష్ట్ర శాసనమండలి (లెజిస్లేటివ్ కౌన్సిల్) వైస్ ఛైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన బండ ప్రకాష్ కు రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అభినందించారు. ఆదివారం శాసనమండలిలో ఆయన వైస్ చైర్మన్ గా ఎన్నికైన అనంతరం ఎంపీ రవిచంద్ర పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక శుభాభినందనలు చెప్పారు. అదే విధంగా మండలిలో విప్ లుగా నియమితులైన శంభీపూర్ రాజు, పాడి కౌశిక్ రెడ్డి లను కూడా ఎంపీ రవిచంద్ర అభినందించారు. ఈ సందర్భంగా మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్ తదితర ప్రముఖులు సైతం ఉన్నారు.

## రైతు పంటకు గిట్టుబాటు ధర గ్యారంటీ చట్టం, వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం చేసి అమలుపర్చాలి



తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 12 (మనం న్యూస్) : అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం ఏ ఐ పి కె ఎస్ , అఖిల భారతప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఏ ఐ పి కె ఎం ఎస్ పాలేరు డివిజన్ నిర్మాణ జనరల్ బాడీ ఆదివారం దమ్మాయిగూడెంలో జరిగింది.ఏ ఐ పి కె ఎస్ రాష్ట్ర నాయకులు గుర్రం అచ్చయ్య, ఏఐపీకేఎంఎస్ జిల్లా కార్యదర్శి అందిన వెంకయ్య ప్రసంగిస్తూ, ఉపాధి కూలీలకు అమలు చేయాలని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి కూలీలకు 200 రోజులు పని దినాలు కల్పించాలని రోజు వేతనం 600 రూపాయలు ఇవ్వాలని వారు అన్నారు. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర చట్టం చేయాలని వారు డిమాండ్ చేశారు. విద్యుత్తు కోతలు లేకుండా 24 గంటలు ఇవ్వాలనివారు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో బడ్జెట్లోరైతాంగానికి కోటవీధించడం అన్యాయమని అన్యాయమని ఇది రైతులకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తుందని వారు అన్నారు.ఏ ఐ పి కె ఎస్ జిల్లా అధ్యక్షులు మలీదు నాగేశ్వరరావు,ఏ ఐ పి కెఎం ఎస్ జిల్లా అధ్యక్షులు ఖ శివలింగం, ఏ ఐపి కె ఎం ఎస్ జిల్లాకార్యదర్శి బందెల వెంకయ్య, ఏ ఐ పి కె ఎస్ రాష్ట్ర నాయకులు కమ్మకోమటి నాగేశ్వరరావు, డివిజన్ అధ్యక్షులు మారుతి మల్లయ్య, డివిజన్ నాయకులు రెంటాల యాదగిరి,కుర్రా వెంకన్న వీర్ల వెంకటప్పారావు, సోమనపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని ప్రసంగించారు.అరునోదయ రాష్ట్ర నాయకులు ఆరెంపల వెంకన్న, డివిజన్ నాయకులు కత్తుల మల్లయ్య, మహంకాళి వెంకన్న, ఉసిల్ల నరసయ్య పాటలు పాడారు.

## సోషల్ వెల్ఫేర్ ఎడ్యుకేషన్‌కు సంబంధించిన సమస్యలు అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే సండ్ర



సత్తుపల్లి, ఫిబ్రవరి 12 (మనం న్యూస్) : సోషల్ వెల్ఫేర్ ఎడ్యుకేషన్ కు సంబంధించి సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించిన సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య. సానుకూలంగా స్పందించి సమాధానం ఇచ్చిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి .

## నాగంపై పరోక్షంగా సెటైర్లు వేసిన ఎమ్మెల్యే మర్రి

- వాళ్లు చేయరు వేరేవాళ్లను చేయనివ్వరు
- మీలాగా పెళ్లిళ్లు విడదీయలేదు
- పేదలకు వివాహాలు చేస్తున్న
- ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి



నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 12, మనం న్యూస్: మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత నాగం జనార్ధన్ రెడ్డిపై పరోక్షంగా ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి సెటైర్లు వేశారు. జిల్లా కేంద్రంలో జరిగిన సామూహిక వివాహాలలో ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ నాగంపై పరోక్షంగా సెటైర్లు వేశారు. ఓట్ల రాజకీయం కోసం పెళ్లిళ్లు చేస్తున్నారని రాజకీయ విమర్శలు చేస్తూ తనను పెళ్లిళ్ల పేరయ్యగా అభివర్ణిస్తున్నారని ఇదేనా పద్దతి అని మర్రి అభ్యంతరం వ్యక్తం చేశారు. నేను పెళ్లిళ్ల పేరయ్యనే పేదరికంలో ఉన్న అక్కలకు, చెల్లెళ్లకు, తమ్ముళ్లకు అండగా నిలిచి వాళ్ల ఇబ్బందికర పరిస్థితుల్లో ఆదుకోవడానికి అండగా నిలుస్తూ పెళ్లిళ్లు చేస్తున్నానని మర్రి వివరించారు. వాళ్లు చేయరు చేసే వారిని చేయనివ్వరు. పెళ్లిల్లు చెడగొడ్డటానికి చూస్తారని నేను అలాంటి వ్యక్తిని కాదని మొదట్లో పెళ్లిళ్లు చేస్తున్న సందర్భంగా మైదానం ఇవ్వకుండా ఇప్పుడు విద్యుత్ కనెక్షన్ ఇవ్వకుండా చేశారని ఇలా అన్ని ఇబ్బందులు పెట్టిన సామూహిక వివాహాలు చేసి ఇప్పుడు 5వ సారి వైభవోపేతం గారాజకీయాలకు సంబంధం లేకుండా వివాహాలు చేస్తున్నానని ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి అన్నారు.

## ఘనంగా శ్రీ దుర్గా మాత, కట్ట మైసమ్మల విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం



ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 12 (మనం న్యూస్): ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన శ్రీ దుర్గా మాత , గిద్దె చెరువు కట్ట మైసమ్మల విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం రాత్రి 12 గంటల నుంచి ఆదివారం ఉదయం 10-00గంటల వరకు దుబ్బుల కళాకారుల బృందం పట్నాలు వేసి దుర్గా మాతను కొలిచారు. అనంతరం ఘనంగా బోనాల జాతర నిర్వహించారు. ఎల్లారెడ్డి పేట సర్పంచ్ నేవూరి వెంకట్ రెడ్డి సొంత ఖర్చులతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండల కేంద్రంలోని ప్రజలతో పాటు ఇతర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. దుర్గా మాత, కట్ట మైసమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన బోనాల జాతర విశేషంగా ఆకట్టుకుంది. బోనాల ప్రదర్శన సందర్భంగా బోనాల రాజేష్ కళాబృందంచే వివిధ వేషధారణలు, పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు, డిజె పాటలతో హోరెత్తించారు. దుబ్బుల కళాకారులు యాదగిరి, శ్రీనివాస్, దేవరాజ్ బాలయ్య, రాజయ్య, శ్రీనివాస్ మహేష్ , దేవరాజు, సాయి , నర్సింలు బందం శ్రీ దుర్గా మాత వద్ద నిర్వహించిన కార్యక్రమాలను ప్రజలు భక్తి శ్రద్ధలతో, ఆసక్తిగా తిలకించారు. కార్యక్రమాల అనంతరం జాతరకు హాజరైన భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, మాజీ సర్పంచ్ మమతా వెంకట్ రెడ్డి , బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బండారి బాల్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు నందికిషన్, సద్ది లక్ష్మారెడ్డి, రావుల ముత్యంరెడ్డి, లింగారెడ్డి, ఎల్లారెడ్డి, మల్లారెడ్డి తదితరులు పాల్గొని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## యాదాద్రికి పోటెత్తిన భక్తులు....

-ఘనంగా స్వాతి నక్షత్ర పూజలు...

-నిత్యరాబడి రూ.48,81,724



యాదగిరిగుట్ట, ఫిబ్రవరి 12(మనం న్యూస్): యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ దేవస్థానానికి శని, ఆదివారాలు సెలవు కావడంతో భక్తులు అధిక సంఖ్యలో రాష్ట్రం నలుమూలల నుండి వచ్చి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల రద్దీతో క్యూలైన్లు కిటకిటలాడాయి. గుట్ట తిరు వీధులు భక్తుల రద్దీతో వాహనాలు కిక్కిరిసిపోయాయి. స్వామి వారి దర్శనానికి రెండు నుండి మూడు గంటల సమయం పట్టడంతో భక్తులు నిరీక్షించాల్సివచ్చింది. స్వామివారి జన్మనక్షత్రం స్వాతి నక్షత్రం కావడంతో స్వామివారికి శతఘటాభిషేకం ఘనంగా నిర్వహించారు.

**స్వామివారికి శాస్త్రోక్తంగా సాంప్రదాయ పూజలు...**

ఏకశిఖరవాసునికి నిత్య పూజలు సాంప్రదాయ రీతిలో కొనసాగాయి. వేకువ జామున స్వామివారిని సుప్రభాతంతో మేల్కొలిపి గర్భాలయంలోని స్వయంభువులకు పంచామృతాభిషేకం నిర్వహించారు. తులసీ దళాలను అర్పించారు. స్వామివారి మండపంలో నిత్య కళ్యాణం, హోమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్రధాన ఆలయ ముఖమండపంలో సువర్ణ పుష్పార్చనలు, అష్టోత్తరాలు నిర్వహించారు. సాయంత్రం అలంకార వెండి జోడి సేవ సహస్ర నామార్చనలు కొనసాగాయి. కొండపైన అనుబంధ ఆలయమైన రామలింగేశ్వరస్వామి ముఖమండపంలో స్ఫటిక లింగానికి నిత్య పూజా కైంకర్యాలు నిర్వహించారు. అనుబంధ ఆలయం పాతగుట్ట శ్రీ లక్ష్మీనర్సింహ్మస్వామి వారి సన్నిధిలో నిత్య పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు.

**నిత్యరాబడి...**

స్వామివారికి వివిధ శాఖల నుండి రూ.48,81,724 నిత్య ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

# 220 జంటలు.. ఒకేసారి ఒక్కటైన వేళ

- ఘనంగా, అంగరంగ వైభవంగా సామూహిక వివాహాలు
- సుందరంగా తీర్చిదిద్దిన కళ్యాణవేదిక
- జనసంద్రమైన జడ్పీ హైస్కూల్
- పాల్గొన్న లోకసభ, రాజ్యసభ నేతలు నామ నాగేశ్వర్‌రావు, కేశవరావు, ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు, జడ్పీ చైర్మన్ శాంత కుమారి, చైర్మన్లు శుభాష్ రెడ్డి, సాయిచంద్, కలెక్టర్, ఎస్‌పీ, ఎమ్మెల్యే మర్రి, జక్కా రఘునందన్‌రెడ్డి







నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 12, మనం న్యూస్: నాగర్‌కర్నూల్‌లో 220 జంటలు ఒకే సారి వధూవరులు ఒక్కటయ్యారు. ఈ వధూవరులందరూ సామూహిక వివాహాలలో తమ వివాహాలను జరుపుకున్నారు. అంగరంగ వైభవంగా వేలాది మంది బంధుమిత్రులు, స్నేహితులు, పురప్రముఖులు, టీఆర్ఎస్ నాయకుల మధ్య ఘనంగా పెళ్లి వేడుక జరిగింది. సామూహిక వివాహాలు నాగర్‌కర్నూల్ చరిత్రలో మైలురాయిగా నిలిచాయి. జడ్పీ హై స్కూల్ ప్రాంగణం అంత జన సముద్రంలా నిండి పోయింది. వివాహాలు అద్భుతంగా సకల సౌకర్యాలతో వేద మంత్రాల మధ్య, వేద బ్రహ్మణుల పూజలతో లక్ష్మీ నరసింహస్వామి సాక్షిగా 220 జంటలు ఒక్కటయ్యారు. ఈ వే డుక చూడముచ్చటగా, సుందరంగా, మంగళవాయిద్యాలతో అట్టహాసంగా ఘనంగా జరిగాయి. ఈ వివాహాలు ఎంజేఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ పార్టీ లోక్‌సభ నేత నామ నాగేశ్వర్‌రావు, రాజ్యసభ పక్షనేత సెక్రటరీ జనరల్ కేశవరావు, ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు, సంస్థల చైర్మన్లు శుభాష్ రెడ్డి, గాయకుడు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ సాయిచంద్, కలెక్టర్ ఉదయ్ కుమార్, ఎస్‌పీ మనోహర్, ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి, డైరెక్టర్లు జక్కా రఘునందన్‌రెడ్డి, మర్రి జమున పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ నేత నామనాగేశ్వర్‌రావు పెళ్లిళను ఉద్దేశించి మాట్లాడుతూ చాలా సంతోషంగా ఉందని, నా జీవితంగా ఒకే సారి ఇన్ని పెళ్లిళ్లు చూడడం మొదటి సారి అని, బడుగు బలహీన వర్గాల పేదలకు పెళ్లిళ్లు చేయడం, సేవ దృక్పథంతో చేస్తున్న పని అని కొనియాడారు. మర్రి జనార్ధన్ రెడ్డి ఎమ్మెల్యేకు అండగా ఉండాలని ఆయన కోరారు. ఎమ్మెల్యే కుటుంబం, ఎంజేఆర్ ట్రస్ట్ చేస్తున్న కృషి వల్ల వివాహాలు జరగడం, పాఠశాలలు కట్టించడం, విద్య, వైద్యం పట్ల కృషి చేయడం అభినందనీయమని అన్నారు. రాజ్యసభ పక్షనేత పార్టీ సెక్రటరీ జనరల్ కేశవరావు మాట్లాడుతూ బీదలకు పెళ్లిళ్లు చేయడం, సమాజానికి ఎంతో మేలు జరుగుతుందని, నిజమైన సేవ అంటే ఇదేనని ఇంత వైభవంగా పెళ్లిళ్లు చేయడం అభినందనీయమని అన్నారు. మర్రి జనార్ధన్ రెడ్డి కృషి మరువలేనిదని అన్నారు. ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు మాట్లాడుతూ సామూహిక వివాహాలు బృహత్తర కార్యక్రమం అని, ఇది గొప్ప వేడుక అని, చాలా గొప్పగా నిర్వహించడం అభినందనీయమని, నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. మర్రి జనార్ధన్ రెడ్డి ప్రజలు రుణం తీర్చుకోవడానికి, లోక కళ్యాణం కోసం ఈ సామూహిక వివాహాలు చేయడం ప్రజా సేవ అని కొనియాడారు. సేవ కోసం ఎంజేఆర్ ట్రస్ట్ చెపట్టం అభినందనీయమని మర్రి జనార్ధన్‌రెడ్డిని కుటుంబ సభ్యులను అభినందించారు. ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ అత్యంత వైభవంగా 220 జంటలు ఒక్కటై ఒకేసారి, ఒకే వేదికపై పెళ్లిళ్లు చేస్తున్నామని అన్నారు. మానవ సేవయే మాధవ సేవగా మా నాన్న పేరిట ఈ ట్రస్ట్ స్థాపించామని, అందులో భాగంగానే 5వ పర్యాయంగా ఈ పెళ్లిళ్లు చేయడం జరిగిందని తెలిపారు. సమాజంకు ఉపయోగపడాలని ఒక జంటకు 2లక్షల చెప్పున ఖర్చు చేసి అన్ని సౌకర్యాలతో పెళ్లిళ్లు చేయిస్తున్నామని, పేదలకు సేవ చేయాలని లక్ష్యంతో ముందుకు వెళ్తున్నానని అన్నారు. అన్నారు. ఇవే కాకుండా పాఠశాలలు నిర్మిస్తున్నానని వివరించారు. తన వ్యాపారంతో వచ్చిన సంపాదనలో ఖర్చు చేస్తున్నానని అన్నారు. రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిపించారని ఎన్నికల హామీలు అన్ని నెరవేరుస్తున్నానని అన్నారు. ముత్యాల పందిరిలో బ్రహ్మణుల చేత , 6 ఎకరాల స్థలంలో 220 మండపాలు వేసి ఒకే కళ్యాణ వేదిక సమకూర్చి ముత్యాల తలంబ్రాలతో 220 జంటలకు కళ్యాణం చేశామని వివరించారు. పెద్దవాళ్ల, సంపనున్నల పెళ్లిళను తీసిపోనికుండా సామూహిక వివాహాలు జరిపించానని అన్నారు. దాదాపు 30వేల మంది హాజరు అయ్యారని నా జీవితంలో మరచిపోలేని ఘట్టం అని అందరు వదూవరులను ఆశీర్వదించి వెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, పుర ప్రముఖులు, వివిధ గ్రామాల ప్రజలు, వధూవరుల బంధు, మిత్రులు వేలాదిగా హాజరయ్యారు.

# అవిశ్వాస తీర్మానం వైపు మొగ్గేనా??











ఇల్లందు, ఫిబ్రవరి 12 (మనం న్యూస్) : ఇల్లందు 16వ వార్డు కౌన్సిలర్ గిన్నారపు రజిత ఆదివారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో వారు తెలిపిన వివరాల ప్రకారం మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు మేము మహిళా కౌన్సిలర్లు అన్న కనీస మర్యాద లేకుండ ప్రవర్తించిన తీరు మహిళ కౌన్సిలర్లు మనసు శోభకు గురై కొంతకాలం భరించి తీసుకున్న నిర్ణయం లో భాగంగా అవిశ్వాస తీర్మానానికి శ్రీకారం చుట్టామని వారు తెలిపారు, మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు.పట్ట పగలు ఇల్లందు ప్రజానీకం చూస్తుండగానే నీ అనుచరులు మహిళా కౌన్సిలర్ల ఇళ్ళ మీద చేసిన దాడి తోనే ప్రజలకు అర్థం అవుతుంది మహిళా కౌన్సిలర్ల మీద నీకు ఎంత చిన్నచూపు ఉందనేది..మహిళా కౌన్సిలర్ల ఆత్మగౌరవాన్ని 10 లక్షల రూపాయలతో పోల్చడం అనేది సిగ్గుమాలిన చర్య అని 16వ వార్డు కౌన్సిలర్ గిన్నారపు రజిత ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు గిన్నారపు రజిత మాట్లాడుతూ నా వార్డులో జరిగిన ప్రతి పని కూడా శాసన సభ్యురాలు బానోత్ హరి ప్రియ నాయక్ పూర్తి సహాయ సహకారాలతోనే జరిగింది. తప్ప కేవలం నీ ఒక్కడితోనే జరగలేదు అని మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు పై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు . ప్రజాస్వామ్యంలో ఉంటూ ప్రజలతో మమేకమై ఉండవలసిన మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు నీవు మహిళల ఆత్మ గౌరవాన్ని దళిత గిరిజన మహిళా కౌన్సిలర్ల ఆత్మగౌరవాన్ని 10 లక్షల రూపాయలతో పోల్చడం ఒక సిగ్గుమాలిన చర్య. 24 మంది కౌన్సిలర్లు కలిసి నిన్ను చైర్మన్గా నిలబెట్టారు అంతమాత్రాన నువ్వేమీ ఇల్లందు పట్టణానికి ఏదో బిగ్ బాస్ రేంజ్ లో నేనే ఉత్తముడిని అనుకుంటూ నీతోటి కౌన్సిలర్ల మీద నీ అనుకూల అనుచరుల వర్గం తోటి కౌన్సిలర్ ఇళ్ళ మీద దాడి చేయడం నీకే చెల్లిందని దుయ్యబట్టారు. నా వార్డులో లలితా కళామందిర్ నుండి రోడ్డు ఓపెన్ చెయ్ షాపింగ్ కాంప్లెక్స్ ఇవన్నీ గౌరవ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ తెలంగాణ రాష్ట్ర పురపాలక శాఖ మంత్రివర్యులు శ్రీ కేటీఆర్ గారి దృష్టికి తీసుకువెళ్లి ప్రభుత్వంతో మాట్లాడి సమస్యలు పరిష్కారమయ్యేలా కృషిచేయాలని చొరవ చూపి ఆ తర్వాత అభివృద్ధి చేయడం జరిగిందే తప్ప కేవలం ఇందులో నీవు పొడిచింది ఏమీ లేదు నీ ఇంటి సొమ్ముతో నీ సొంత డబ్బులతో చేసింది అభివృద్ధి కాదు నువ్వు నిజంగా అభివృద్ధి అనేది చేసి ఉంటే నీవు అందరితో మంచిగానే ఉంటే మహిళల ఆత్మగౌరవానికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా దురుసుగా ప్రవర్తించకుండా ఉండేది ఉంటే ఈరోజు అవిశ్వాస తీర్మానం ఎందుకు తెరమీదకి వచ్చేది..??? నీ తప్పులు కప్పిపుచ్చుకోవడానికి పది లక్షల రూపాయలు అమ్ముడు పోయావంటూ మహిళల పట్ల చిన్నచూపుతో నీవు చేస్తున్న విష ప్రచారం నీలో ఉన్న ధన దాహానికి నిదర్శనం... నీవు నిజంగా మహిళల ఆత్మగౌరవాన్ని నిలబెట్టే వ్యక్తి అయితే ఇల్లందు పట్టణ ప్రథమ పౌరుడిని చెప్పుకుంటూ తిరిగే నీవు ఈరోజు నీతోటి కౌన్సిలర్ల మీద మహిళా కౌన్సిలర్ల మీద మహిళా కౌన్సిలర్ ఇంటి మీద నీ అనుచరులతో దాడి చేయించడం ఎంతవరకు కరెక్టు..?? ఈ ఒక్క సంఘటనతో అర్థమయిపోతుంది మహిళా కౌన్సిలర్ల మీద నీకు ఎంత చిన్నచూపు ఉందో ఈరోజు బహిరంగం గానే నీ మీద అవిశ్వాస తీర్మానం పెట్టినామని తెలిసి ప్రజాక్షేత్రంలో ప్రజలందరూ చూస్తుండగానే పట్టపగలు కౌన్సిలర్లు ఇల్ల మీదని అనుచరులతో దాడి చేయించిన నీవు నీ నుండి ప్రాణహాని ఉందని భయంతోనే అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టిన తర్వాత మా ప్రాణాలను రక్షించుకోవడానికి మేము బయటకు రాలేదు.. దానికి నీవు పెట్టిన పేరు క్యాంపు రాజకీయాలు... క్యాంపు రాజకీయాలు, నీ బినామీలకు కాంట్రాక్టర్లు అంటగట్టడాలు అది కేవలం నీకే సాధ్యం మాకు సాధ్యం కాదు... అనగానే అభివృద్ధి అనేది చేసి ఉంటే నీలో ఇంత వ్యతిరేకత ఎందుకు కొంతమందితో మొదలైన ఈ వ్యతిరేకత రోజుకి ఎందుకు పెరిగిపోతుంది నన్ను మించిన వాడు లేడనుకుంటూ ఇల్లందుకు నేనే తోపు అనుకుం టూ నీ ఇష్టం వచ్చిన రీతిలో నీవు నీ అనుచ రులు రెచ్చిపోవడం ఇల్ల ందు పట్టణ ప్రజలు గమ నిస్తూనే ఉన్నారు... బహిరంగంగానే మహిళా కౌన్సిలర్ల ఇంటిముందు నీవు ఈరోజు దాడి చేయించిన వ్యక్తివి అలాంటి నీవు మహిళా కౌన్సిలర్లు మానసికంగావేదించావు అనేది నీవు చేసిన ఈ సంఘటనతో ఇల్లందు ప్రజలకు అర్థం అయిపోతుంది. ఏనాడు భారత రాష్ట్ర సమితి పార్టీకి వ్యతిరేకం గాని మా ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ కి గాని ఏ రోజు వ్యతిరేకం కాదు ఇప్పటికీ ఎప్పటికీ మా అడుగులు ఎమ్మెల్యే బానోత్ హరి ప్రియ నాయక్ వైపే,నిర్వహించారు.





## వరంగల్ ఆర్టీసీ నూతన బస్టాండ్ నిర్మాణంపై అసెంబ్లీలో మాట్లాడిన ఎమ్మెల్యే నన్నపునేని



వరంగల్, ఫిబ్రవరి 12, మనం ప్రతినిధి : వరంగల్ ఆర్టీసీ నూతన బస్టాండ్ నిర్మాణం, ఆర్టీసీతో వివిద అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీల బాగస్వామ్యం పై అసెంబ్లీలో వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆదివారం మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ కి ఉజ్వల భవిష్యత్ కోసం ఒక కొత్త పుంతలో నడిపించాలనే ఉద్దేశ్యంతో గతంలో పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్ షిప్ అనే సిస్టం ఉండేది, కుడా నుండి గవర్నమెంట్ పార్టనర్ షిప్ తో వరంగల్ తూర్పు లో 74.50 కోట్లతో నూతన బస్టాండ్ నిర్మాణానికై రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, సంబందిత శాఖ మంత్రి, మున్సిపల్ శాఖా మంత్రి జీఓ ఇవ్వడం జరిగింది కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ నిధులతో ఈ నిర్మాణం చేపట్టడం జరుగుతుంది జీ ప్లస్ వన్, 32 బస్ షెల్టర్స్, మిగతాదంతా మల్టిప్లెక్స్ జోన్ ఏర్పాటు చేయడం జరుగుతుంది ఆర్టీసీ ఆదాయాన్ని పెంచేదిగా ఇవి ఉపకరిస్తాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ అభివద్ధికి కుడా, హుడా, ఇతర ప్రభుత్వ సంస్థలతో భాగస్వామ్యంతో పనిచేస్తే ఆదాయ వనరులు పెంచుకునేందుకు మంచి అవకాశం ఉంటుందని మంత్రి కి సూచన చేస్తున్నానని అన్నారు. శనివారం అసెంబ్లీలో ఆర్ఎంపి, పిఎంపి ల గూర్చి వారి సమస్యలపై వరంగల్ తూర్పు శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ మాట్లాడిన సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోని ఆర్ఎంపి, పిఎంపి డాక్టర్లు అభినందనలు తెలియజేస్తూ ఆదివారం అన్ని జిల్లాలలో ముఖ్యమంత్రి కేసిఆర్, ఐటీ పురపాలక శాఖ మాత్యులు కేటీఆర్, హెల్త్ మినిస్టర్ హరీష్ రావు కు అసెంబ్లీలో ఆర్ఎంపి, పిఎంపిల గూర్చి మాట్లాడినటువంటి వరంగల్ అభివద్ధి ప్రధాత మన ప్రియతమ నాయకులు నన్నపునేని నరేందర్ కు వరంగల్ చౌరస్తా సెంటర్లో ఆదివారం ఉదయం చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు బూర్గుల రాజేశ్వరరావు, వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బండి రమేష్, సిటీ అధ్యక్షులు మామిడి ఈశ్వరయ్య, సిటీ సెక్రెటరీ బుద్ధి లక్ష్మీనారాయణ, ఖిలా వరంగల్ మండల అధ్యక్షులు నరేంద్రుల శ్రీనివాస్, సిటీ జాయింట్ సెక్రెటరీ దిద్ది సురేష్, కోట యాదగిరి, వరంగల్ మండ అధ్యక్షులు రాజేందర్, కంచ రాజేష్, నయీమ్ పాషా, వరంగల్ జిల్లా డాక్టర్లు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసి ఎమ్మెల్యే నరేందర్ కు కతజ్ఞతలు తెలిపారు.

## సోషల్ వెల్ఫేర్ ఎడ్యుకేషన్‌కు సంబంధించిన సమస్యలు అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే సండ్ర



సత్తుపల్లి, ఫిబ్రవరి 12 (మనం న్యూస్) : సోషల్ వెల్ఫేర్ ఎడ్యుకేషన్ కు సంబంధించి సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావి ంచిన సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య. సానుకూలంగా స్పందించి సమాధానం ఇచ్చిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి .

## కేంద్ర ప్రభుత్వం పామాయిల్ సాగుకు కనీస మద్దతు ధర కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయాలి

- ఉద్యానపంటలు ఆయిల్‌ఫామ్ - కొబ్బరి సాగుపై సమస్యలను గురించి శాసనసభలో ప్రస్తావించిన సత్తుపల్లి ాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య
- లేవనెత్తిన ప్రశ్నలపై సానుకూలంగా స్పందించి సమాధానమిచ్చిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

సత్తుపల్లి, ఫిబ్రవరి 12 (మనం న్యూస్) : ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్న రైతులు కనీసం మద్దతు ధర కల్పించకపోవడంతో 20 వేల రూపాయలు ఉన్న ధర 12 వేలకు పడిపోవడం పట్ల రైతులు ఆందోళన చెందుతున్నారని ఆయిల్ ఫామ్స్ సాగును ప్రోత్సహిస్తూ అన్ని పంటలకు ఇస్తున్న మాదిరిగా గిట్టు బాటు ధర కల్పించటం కొరకు కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రభుత్వం డిమాండ్ చేయాలని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య శాసనసభలో ప్రస్తావించారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి సత్తుపల్లికి విచ్చేసిన సందర్భంలో సత్తుపల్లి నియోజకవర్గంలో పామాయిల్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు హామీ తెలపగా ప్రస్తుతం, వేంసూరు మండలం కల్లూరుగూడెం గ్రామ సమీపంలో 25 ఎకరాల భూమిని సేకరించడం కూడా జరిగిందని, సత్వరమే ఫ్యాక్టరీ నిర్మాణ పురోగతి జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 5000 ఎకరాలకు పైగా కొబ్బరి తోటలు విస్తరించి ఉన్నాయి. అంతర పంటలు కూడా వేస్తోన్నారు. అయినా తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడా కొబ్బరి బోర్డు లేదు. ఏపీ- తెలంగాణకు కలిపి విజయవాడలో ఉంది. ఉద్యాన పంటలకు కోతులు బెడద ఎక్కువగా ఉందని సమస్యను అధిగమించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ద్వారా గతంలో వ్యవసాయ పనులకు అవసరమగు లింక్ రోడ్ల నిర్మాణం చేపట్టేవా రని, వ్యవసాయ పనులకు వెళ్లి రావడానికి వ్యవసాయ ఉత్పత్తులను తీసుకు రావడానికి అవసరమైన రోడ్లు ఎక్కువ మొత్తంలో ధ్వంసమై ఉన్నా యని, వ్యవసాయ మార్కెట్ కమిటీలు వసూలు చేస్తున్న సేస్ లను వ్యవసాయ లింక్ రోడ్ల నిర్మాణాలకు వినియోగించే విధంగా ప్రణాళిక చేయాలన్నారు.

**వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సమాధానం:**

ఆయిల్ ఫామ్ సాగు మద్దతు ధర కనీసం 15 వేల రూపాయలు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వంపై ఇప్పటికే డిమాండ్ ను రాష్ట్ర ప్రభుత్వం, వ్యవసాయ సంఘాలు చేయడం జరిగిందని, దీనిపై కేంద్ర ప్రభుత్వంపై పోరాడుతామని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ఆయిల్ ఫామ్ ప్యాక్టరి నిర్మాణ పురోగతి రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ ఫీడ్ కు కేటాయించడం జరిగిందని త్వరలోనే నిర్మాణ పనులు జరుగుతాయన్నారు. వ్యవసాయం మార్కెట్ కమిటీల నిధుల నుండి వ్యవసాయ పనులకు అవసరమయ్యే లింక్ రోడ్ల నిర్మాణ పనులను చేయాలని కోరారని, వ్యవసాయ మార్కెట్ కమిటీల ఆదాయాన్ని రాష్ట్ర ప్రభుత్వ ఆదాయంగా భావిస్తామని, అయినా వ్యవసాయ అవసరాలను గుర్తించి ఇప్పటికే పంచాయతీరాజ్ శాఖలో పూర్తి చేసిన పనులను పరిశీలించి, అవసరమైన వ్యవసాయ పనుల లింక్ రోడ్లను పూర్తి చేస్తామన్నారు. కోతుల బెడదను అధిగమించేందుకు ప్రత్యేక నిపుణులతో కోతుల ఫ్యామిలీ ప్లానింగ్ విషయంపై చర్యలు తీసుకుంటున్నామన్నారు. కొబ్బరిబోర్డును ఏర్పాటు చేయటంపై శాస్త్రవేత్తలను నిపుణులు అడిగి తెలుసుకుని తెలంగాణ కొబ్బరిబోర్డు ఏర్పాటుపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## డిజిటల్ వ్యవస్థకనుగుణంగా జర్నలిస్టులు అప్‌డేట్ కావాలి

- వక్తలు అల్లం నారాయణ, ఘంటా చక్రపాణి, బుచ్చన్న, కె శ్రీనివాస్
- ముగిసిన రెండు రోజుల జర్నలిస్టు శిక్షణ తరగతులు




భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్ర వరి 12 (మనం ప్రతినిధి) : ప్రపంచంలో డిజిటల్ టెక్నాలజీ రోజురోజుకూ కొత్తపుంతలు తొక్కుతున్న నేపథ్యంలో, జర్నలిస్టులు నిత్యం అప్ డేట్ కావాలని, వక్తలు తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ, టిఎస్ పిఎస్సీ మాజీ చైర్మన్ ఘంటా చక్రపాణి, ఆంధ్రజ్యోతి ఎడిటర్ కె శ్రీనివాస్, ప్రముఖ సీనియర్ జర్నలిస్టు బుచ్చన్నలు జర్నలిస్టులకు సూచించారు. తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో కొత్తగూడెంలోని సింగరేణి మహిళా కళాశాలలో రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు జరిగిన కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ, జర్నలిజం విభాగంలో ప్రపంచంలో నిత్యం మార్పులు చోటు చేసుకుంటూ, దూసుకుపోతున్న తరుణంలో, జర్నలిస్టులు సమకాలీనంగా మార్పు చెందాలని , జర్నలిజంలో ముఖ్యంగా విశ్వసనీయత ముఖ్యమని, విశ్వసనీయతే కొలమానంగా పనిచేస్తే జర్నలిజంలో పదికాలాలపాటు నిలదొక్కుకోవచ్చని తెలిపారు. సమాచార సేకరణలో క్షేత్రస్థాయి పరిశీలన అనేది జర్నలిజంలో చాలా ముఖ్యమైన ఘట్టమని, అది లేకపోతే వార్తకు సంబంధించి పూర్తి విషయ సంగ్రహణ లోపించే ప్రమాదం ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి ఎండి ఫైనాన్స్ బలరాం, జిఎం పర్సనల్ అందెల ఆనందరావు, తెలంగాణ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ గడల శ్రీనివాసరావు, టియుడబ్ల్యుజె టిజెఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కల్లోజి శ్రీనివాస్, షఫి, టెంజూ అధ్యక్ష, కార్యదర్శులు వట్టికొండ రవి, సిహెచ్ నరసింహారావు, సీనియర్ జర్నలిస్టులు సబ్బతి శివమూర్తి, కొలిపాక చంద్రశేఖర్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే విసిరిన సవాల్‌కు సిద్ధమేనా?

- ఆరోపణ నిరూపిస్తారా తోక ముడుస్తారా..
- లేకపోతే చెప్పు దెబ్బలు, బహిరంగ క్షమాపణ చెప్పాలి
- అబద్దాలు పదే పదే చెబితే నిజం కావు
- ఎన్నికల్లో ఓడిన నెలకే రాంచంద్రునాయక్ పరార్
- వలస పక్షివైన నీకు ఎమ్మెల్యే, ఎంపీను విమర్శించే స్థాయి లేదు
- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ గుడిపూడి నవీన్ రావు



మరిపెడ, ఫిబ్రవరి 12 (మనం న్యూస్): కాంగ్రెస్ పార్టీ అధిష్టానికి డోర్నకల్లో సరైన నాయకుడు లేక పక్క జిల్లాల నుంచి అరువు తెచ్చుకుంటున్నారని, పెళ్లి కొడుకు లేని బారాత్ లాంటి కాంగ్రెస్ పార్టీ రాష్టంలో రేవంత్ రెడ్డి పుణ్యాన పూర్తిగా పతన స్థాయికి చేరుకుందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ గుడిపూడి నవీన్ రావు ఎద్దెవా చేశారు. ఆదివారం ఆయన మరిపెడ మండల కేంద్రంలోని అతిథి గృహంలో కాంగ్రెస్ ఇన్చార్జ రాంచంద్రు నాయక్ డోర్నకల్ ఎమ్మెల్యేపై చేసిన వాఖ్యలను ఖండించారు. పీసీసీ ఛీఫ్ రేవంత్ రెడ్డి చేసిన ఆరోపణలపై ఎమ్మెల్యే రెడ్యానాయక్ విసిరిన సవాల్కు జవాబేదని, ఆధారాలు ఉంటే నిరూపించాల్సిందిగా మిడియా ముఖంగా నిలదీశారు. లేని పక్షంలో రాంచంద్రునాయక్, బలరాం నాయక్, రేవంత్ రెడ్డి చెప్పుదెబ్బలు తిని బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. గడచిన ఎనమిదేళ్లలో నియోజకవర్గం అన్ని రంగాల్లో విశేషంగా అభివృద్ధి చెందిందన్నారు. కాంగ్రెస్ హయాంలో బీడు బారిన నేలలు నేడు భారాసా హయాంలో సస్యశ్యామ లంగా మారాయన్నారు. రైతుల కోసం ఎన్నో పథకాలు విజయవంతంగా అమలు చేస్తు రైతును రాజు చేసిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిది కాదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ హయాంలో కరెంటు కోతలు, అప్పుల చావులు, వలస జీవితాలు, నిట్టూర్చిన బతుకులు ఇది సగటు మనిషి జీవన చిత్రం అని గుర్తు చేశారు. ఇక్కడి ప్రజల అభివృద్ధి కాంక్షించి తెరాసాలోకి వెళ్లి అనతి కాలంలో నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి ఇక్కడి మిర్చి తొటల్లో పక్క రాష్టాల కూలీలకు ఉపాధిని ఇచ్చే స్థాయికి రైతును పెంచింది రెడ్యానాయక్ కాదా అన్నారు. ఎండిన బావులు, ఎంత లోతు వేసిన పడని బోర్లతో విసిగిపోయిన నేలను కాళేశ్వరం జలాలు తెప్పించి తడిపిన ఘనత రెడ్యానాయక్ది కాదా.. ఆపద అంటే సీఎంఆర్ఎఫ్, ఎల్వోసీ ద్వారా ఆదుకుంటుంన్నది రెడ్యానాయక్,కేసీఆర్ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. రోడ్లు, భవనాలు, విద్యాలయాలు, గురుకులాలు, మోడల్ మార్కెట్లు, పంచాయతీ భవనాలు, అంతర్గత రహదారులు, ఇలా ఎన్నో మౌళిక వసతులు డోర్నకల్కు గడచిన ఎనమిదేళ్లలో తీసుకొచ్చిన ఘనత రెడ్యానాయక్కే దక్కుతుందన్నారు. పసి పిల్లల సంక్షేమం, బాలల సంరక్షణ, అనాథ బాలలకు చేయూత, బడి పిల్లలకు చేయూత, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ ఇవన్ని ఎవరు ఇస్తున్నారో ప్రజలకు తెలియదా అని ప్రశ్నించారు. రెడ్యానాయక్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు ప్రశాంత జీవనం కొనసాగిస్తున్నారని, చుట్టపు చూపుగా వచ్చి పోయే మీలాంటి నాయకులతో శిఖరం ఒరగదని అన్నారు. నేడు నీవు కదలకుండా కారులో వచ్చి పోతున్న రోడ్లన్నీ రెడ్యానాయక్ చొరవతో వచ్చినవే అని, అభివృద్ధి నిరంతర ప్రక్రియ అని ఒక్కసారి చేసి ఆపేది కాదని అన్నారు. నిధులకు మించిన పనులు నియోజకవర్గంలో జరుగుతున్నాయని, మొత్తం జిల్లాలోనే డోర్నకల్ అభివృద్ధిలో ముందుస్థానంలో నిలిచినట్లు అధికారిక ఘణాంకాలు చెబుతున్నాయ న్నారు. ప్రచార ఆర్భాటాల కోసం అవాకులు చవాకులు మాట్లాడితే ఇక్కడి ప్రజానీకం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. ప్రజల మధ్య ఉంటూ ప్రజల కోసమే అహర్నిషలు కృషి చేస్తున్న నాయకుడిపై విమర్శలు చేసే అర్హత లేదన్నారు. నియోజకవర్గంలోని ఆకేరు, మున్నేరు, పాలేరు వాగులపై ఎన్నో చెక్డ్యాంలు నిర్మించి రైతులకు సాగు నీరు అందిస్తుంటే కళ్లు మూసుకుపోయి ఉన్నావా అన్నారు. విద్య కోసం ప్రధాన్యత ఇచ్చి వెనుకబడిన గిరిజనుల కోసం సోషల్ వెల్ఫేర్ గురుకులం అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి హయాంలో కొట్లాడి తెచ్చింది ఎమ్మెల్యే రెడ్యానాయకే అని, ఆనాడు కనీసం బలరాం నాయక్ క్రియా శీల రాజకీయాల్లో కూడా లేరని గుర్తుచేశారు. అదే విధంగా మరిపెడ కేంద్రంలో ప్రభుత్వ జూనియర్కళాశాల, డిగ్రి కళాశాలలు కంటికి కనిపించకపోతే కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు.

**మూడు పార్టీలకు తాబేదారు రాంచంద్రునాయక్...**

రాష్టానికి ఎంతో చేస్తున్న కేసీఆర్, కేటీఆర్లను విమర్శించిన బండి సంజయ్, షర్మిల వాఖ్యలపై బారాసా మానుకోట జిల్లా అధ్యక్షురాలు స్పందిస్తే బీజేపీ, వైఎస్ఆర్టీపీ పార్టీల తరపున రాంచంద్రునాయక్ స్పందించడలంలో ఆంతర్యం ఏమిటో కాంగ్రెస్ కార్యకర్తలు అర్థం చేసుకోవాలన్నారు. తాను ఉన్న పార్టీని మరచి బండి సంజయ్, షర్మిల తరపున వకాల్తా తీసుకోవటం, కాంగ్రెస్లో టికెట్ రాదని, బీజేపీకి షర్మిల పార్టీ టికెట్ కోసం చిల్లర మాటలు మాట్లాడుతున్నారన్నారు. ఇక నువ్వు చేసిన వాగ్దానాల సంగతి ఏమిటని గత సారి గెలిచినా ఓడినా ప్రజలతోనే ఉండి గాంధీ ఆస్పత్రి నడుపుతూ ఐదురూపాయలకే వైద్యం చేస్తానన్నావు, ఎటుపోయింది నీ ఆస్పత్రి, ఏమైంది ఐదురూపాయల వైద్యం అని ప్రశ్నించారు. ఆస్పత్రి భవనం 6నెలల కిరాయి కూడా ఇవ్వకుండా పరారైన రాంచంద్రునాయక్ అభివృద్ధి ప్రదాత అయినా రెడ్యానాయ్ప ఆరోపణలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కేంద్ర మాజీ మంత్రి బలరాం నాయక్ కు రాజకీయ బిక్ష పెట్టింది డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ కాదా అని.. వారినే ఒకసారి ఆత్మ విమర్శన చేసుకోవాలన్నారు. నీ సొంత పార్టీ వారే మాకు స్థానిక నాయకుడు కావాలని రాంచంద్రునాయక్కు వ్యతిరేకంగా అదిష్టానానికి అర్జి పెట్టుకుంటుంటే మతి భ్రమించి... ఎమ్మెల్యే రెడ్యానాయ్ప అబద్దపు మాటలు మాట్లాడి రాజకీయ పబ్బం గుడుపుకోవాలనుకుంటే ఇక్కడి ప్రజలు నమ్మె పరిస్థితి లేదన్నారు. అసలు రేవంత్ రెడ్డి యాత్ర పెద్ద అనుమానస్పదంగా ఉందని కాసేపు బస్సులో, కాసేపు నడుచుకుంటు చేస్తున్న యాత్రని ఎమనాలో వారే ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. గత ఉప ఎన్నికల్లో డిపాజిట్లు కూడా రాకపోవటంతో పీసీసీ పదవి కోల్పోతాడన్న భయంతో ఈ యాత్ర చేపట్టిన మాట వాస్తవం కాదా అన్నారు.

ఇలానే అవాస్తవాలు మాట్లాడుతూ పోతుంటే వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి రాష్టంలో నాలుగు సీట్లకే పరిమితమవుతు ందన్నారు. ఆయన వెంట ఎంపీపీ గుగులోత్ అరుణ రాంబాబు, మునిసిపల్ వైస్ చైర్మెన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, వార్డు కౌన్సిలర్లు శ్రీను, బయ్య భిక్షం, హతిరాం, ఎడెళ్లి పరశురాములు, కిషన్, కో ఆప్షన్ షేక్ మక్సూద్, భారాసా నాయకులు పానుగోతు వెంకన్న, షేక్ హుస్సేన్, మాచర్ల భద్రయ్య, రేఖ దర్గయ్య, పట్టణ ఎస్టీ సెల్ అధ్యక్షుడు జాటోత్ బాలాజీ, మైనార్టీ సెల్ అధ్యక్షుడు లతీఫ్, దంటకుంట సర్పంచ్ గుగులోత్ భరత్, తదితరులున్నారు.

## తెలంగాణలో బీజేపీ జెండా ఎగురడం ఖాయం



తొర్రూరు, ఫిబ్రవరి 12 (మనం న్యూస్): ప్రజా గోస-బీజేపీ భరోసా యాత్ర లో బాగంగా ఈ రోజు తొర్రూర్ లో స్థానిక అంబేద్కర్ నగర్ లో బిజెపి శక్తి కేంద్రం ఇంఛార్జి మంగళపల్లి యాకయ్య ఆధ్వర్యంలో స్ట్రీట్ కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజెపి రాష్ట్ర నాయకులు నియోజకవర్గ ఇన్చార్జి పెదగాని సోమయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజల మనోభావాలు గౌరవించి స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం కావడంలో కీలక పాత్ర పోషించిన బీజేపీ ని ప్రజలు ఆదరించి ఆశీర్వదించడానికి సిద్ధం గా ఉన్నారని తెలిపారు.ప్రదాని నరేంద్ర మోడీ అవినీతి రహిత సుపరిపాలన పట్ల తెలంగాణ ప్రజలు సానుభూతి తో ఉన్నారని ఆయన తెలిపారు.కరోనా విపత్తు వేళా ప్రపంచ వ్యాప్తంగా కరోనా నివారణ వ్యాక్సిన్ అందించి ఆదుకున్నారు అని తెలిపారు.భారత్ ను విశ్వ గురువు స్థానంలో నిలిపేందుకు ప్రధాని నరేంద్ర మోడీ గారు నిరంతరం కృషి చేస్తున్నారు అని తెలిపారు.పేదల ఆరోగ్యం కోసం ఐదు లక్షల వరకూ చెల్లించి వైద్యం అందించేలా ఆయుష్మాన్ భారత్ పథకం రూపొందించి ప్రజారోగ్యం పట్ల నిబద్ధత తో పని చేస్తున్నారు అని తెలిపారు.రైతులకు కిసాన్ సమ్మాన్ యోజన పథకం ద్వారా ఆర్థిక సాయం,ఫసల్ బీమా యోజన పథకం ద్వారా పంటల బీమా పథకాలు అందిస్తూ ఆదుకుంటున్నారని తెలిపారు.రాష్ట్రంలో కేసీఆర్ సర్కారు పన్నుల మీద పన్నులు వసూలు చేసి ప్రజలపై తీవ్ర ఆర్థిక భారం మోపి సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్నారు అని తెలిపారు.అనేక హామీలను ఇచ్చి మరిచిపోయారు అని తెలిపారు.కేసిఆర్ సర్కారు అసమర్థ పాలన వల్ల రాష్ట్రంలో ప్రజలు తీవ్ర ఆర్థిక భారం తో ఇబ్బందులు పడుతున్నారు అని తెలిపారు.కేసిఆర్ సర్కారు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎత్తి చూపడం కోసం ఈ నెల 10నుండి 25వరకు ఈ స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లను ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు.రాబోయే ఎన్నికల్లో బీజేపీ ఆధ్వర్యంలో పేదల ప్రభుత్వం ఏర్పాటు కావడం ఖాయమని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, జిల్లా కార్యదర్శి పరుపాటి రాం మోహన్ రెడ్డి, అధికార ప్రతినిధి,15వ వార్డు కౌన్సిలర్ కొలుపుల శంకర్, అర్బన్ ప్రధాన కార్యదర్శి పైండ్ల రాజేష్, బూత్ అధ్యక్షులు ఎస్.శ్రీనాథ్,కె.శివ,బి.శివసాయి, మంగళపళ్ళి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహిళ అదృశ్యం



పెద్దవంగర, ఫిబ్రవరి 12 (మనం న్యూస్): పెద్దవంగర మం డలంలోని చిన్నవంగర గ్రామానికి చెందిన కనుకుంట్ల ఎల్లమ్మ వయసు 50 సంవత్సరాలు, గత రెండు రోజులుగా కనిపించడంలేదు, ఈ ఫోటోలోని ఉన్న వ్యక్తి ఆచూకీ తెలి సినవాళ్లు ఈ క్రింది నెంబర్లకు ఫోన్ చేయగలరు, 9603086853, 9553143528

# బీఆర్ఎస్ ప్రజలకు చేసిందేమీ లేదు




చేర్యాల, ఫిబ్రవరి 12, మనం న్యూస్: బీఆర్ఎస్ పార్టీ జనగామ నియోజకవర్గ అభి వృద్ధికి, ప్రజలకు ఎనిమిదేళ్ల కాలంలో చేసిం దేమీ లేదని బీజేపి సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి బూరుగు సురేష్ గౌడ్ అన్నారు. ఆదివారం ప్రజాగోస బీజేపి భరోసా స్ట్రీట్ కార్నర్ సమావేశాన్ని పోతిరెడ్డిపల్లి, పెద్దరాజు పేట శక్తి కేంద్రం ఇంచార్జ్ అప్పల బాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా బూరుగు సురేష్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో అవినీతి పాలన, భూ బకాసురుల పాలన కొనసాగుతుందన్నారు. రాష్ట్ర ఏర్పాటు కోసం అన్ని వర్గాల ప్రజలు పోరాటం చేశారని, కేవ లం కేసీఆర్, కవిత, హరీష్‌రావు, కేటీఆర్‌తోనే రాలేదని, నేడు కుటుంబ పాలన చేస్తూ రాష్ట్ర ప్రజలను ఆగం చేస్తున్నారన్నారు. ప్రపంచం లోనే భారత దేశాన్ని శక్తివంతమైన దేశంగా తీర్చిదిద్దిన ఘనత కేవలం ప్రధాని మోదీకే దక్కుతుంద న్నారు. ప్రధాని మోదీ ప్రవేశపెడు తున్న సంక్షేమ పథకాలు గ్రామాలలోని చిట్ట చివరి మనిషికి చేరాలనే ఉద్దేశ్యంతో ముం దుకు సాగుతున్నామన్నారు. జనగామ ఎమ్మె ల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి గ్రామాలకు ఒక్క రూపాయి కూడా ఇచ్చిన దాఖాలు లేవని, పోతిరెడ్డిపల్లి, పెద్దరాజుపేటలో ఉన్న సిసి రోడ్ల నుండి స్మశాన వాటిక వరకు కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్మించినవే అన్నారు. జనగామ నియోజకవర్గ అభివృద్ధికి కేసీఆర్ ఎన్ని డబ్బు లు ఇచ్చాడు, కేంద్ర ప్రభుత్వం ఎన్ని నిధులు ఇచ్చిందో బహిరంగ చర్చకు ముత్తిరెడ్డి యాద గిరిరెడ్డి రావాలని ఆయన పిలుపునిచ్చారు. కేంద్రం నుండి వచ్చే నిధులను రాష్ట్ర ప్రభు త్వం పక్కదారి పట్టిస్తూ గ్రామాలకు చేరకుండా చేస్తుంద న్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అవినీతి పాలనను ప్రజల్లోకి తీసుకువెళ్లి తెరాస పార్టీని భూ స్థాపితం చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో బీజేపి మండల అధ్యక్షులు కాశెట్టి పాండు పటేల్, రాష్ట్ర నాయకులు అంకుగారి శశిధర్‌రెడ్డి, బీజేపి జిల్లా అధికార ప్రతినిధి నర్ర మహేందర్‌రెడ్డి, బూత్ అధ్యక్షులు భానురెడ్డి, నరేష్‌రెడ్డి, గణేష్ గౌడ్, సీనియర్ నాయకులు దండ్యాల లక్ష్మారెడ్డి, ముచితంల సిద్ధారెడ్డి, చేర్యాల రూరల్ మండల ప్రధాన కార్యదర్శి వడ్లకొండ సంజీవులు గౌడ్, బీజేవైయం మండల అధ్యక్షులుఉ మాచర్ల ప్రవీణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# హమాలీ వర్కర్స్‌ను ప్రభుత్వమే ఆదుకోవాలి




బయ్యారం, ఫిబ్రవరి 12 (మనం న్యూస్): హమాలీ వర్కర్స్‌ను ప్రభుత్వమే అన్నివిధాలుగా ఆదుకోవాలని తెలంగాణ ప్రగతిశీల మిల్ మరియు హమాలీ వర్కర్స్ పెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు భూమన్న ప్రభు త్వాన్ని కోరారు. ఆదివారం మండలంలోని గందంపల్లిలో నిర్వహించిన మహబూబాబాద్ జిల్లా మ హాసభలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ... తెలంగాణాలో హ మాలి కార్మికులు అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారికి గవర్నమెంట్ నుండి ఎలాంటి సౌకర్యాలు అందడం లేదని పని ప్రదేశాల్లో ఎలాంటి ఇబ్బందికర పరిస్థి తులు ఎదురైనా ఎవరూ పట్టించుకోవడం లేదని వారికి ఇన్సూరెన్స్ గానీ బీమా సౌక ర్యాన్ని కూడా పని చేయించుకుంటున్న యజమానులు కల్పించ డం లేదని దీంతో పని ప్రదేశాలలో దెబ్బలు తగిలి అంగవైకల్యానికి గురైన యజమానులు వారిని పట్టించు కోకుండా వదిలేస్తున్నారని దీంతో వారు ఎలాంటి పని చేయకుండా నేడు అనేకమ ంది కార్మికులు తీవ్ర ఇబ్బం దులను ఎదుర్కొ ంటున్నా రని వీరికి ప్రభుత్వము ఎలాంటి సౌకర్యం కల్పించ డం లేదని ఆవేదన వ్యక్తం చేశారు తెలంగాణ రాష్ట్రం లో హమాలీ కార్మికులు దినదిన గండంగా వాళ్ళ బ్రతుకును కొనసాగిస్తున్నారని ఏ రోజు ఏమి జరుగుతుందో అర్థం గాని పరిస్థితి ఉందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పం దించి హమాలీ కార్మి కులకు అన్నిరకాల జీవోలు స్వచ్ఛందంగానే వర్తింపజేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి హెచ్ లింగ్య జిల్లా ఉపాధ్యక్షులు జబ్బర్ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గార్ల, బయ్యారం మండల కార్యదర్శులు నందగిరి వెంకటేశ్వర్లు జి సక్రు తెలంగాణ ప్రగతిశీల మిల్ అండ్ హామాలి వర్కర్స్ ఫెడరేషన్ నాయకులు పసనాది సత్యం, పందిపోటు వెంకన్న రెడ్డి రాజుల నర సయ్య మాచర్ల వెంకన్న దబ్బా వీరన్న దబ్బా వెంకన్న కోడి లింగన్న దబ్బా వెంకట నర్సు తోటకూరి రామకృష్ణ చల్ల కృష్ణ నిరంజన్ శంకర్ సైదులు సురేష్ పాల్గొన్నారు.

# నిరుపేద వధువుకు పుస్తెమట్టెల పంపిణీ



కొండపాక, ఫిబ్రవరి 12, మనం న్యూస్: కుకునూరుపల్లి మండల పరిధిలోని మేదినీపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని హనుమాన్‌నగర్ గ్రామానికి చెందిన దాసరి నర్సింహులు కుమార్తె వివాహానికి కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొప్పునూరి వీరేశం పుస్తెమట్టెలు అందజేసి తన ధాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు తను తోచినంతలో సాయం చేయడం ఎంతో సంతోషం కలిగిస్తుందన్నారు. నిరుపేద కుటుంబాలను సాయం చేయడం మానవ సేవే మాధవ సేవగా భావిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మంగోల్ డీలర్ షాహిన్, ముష్టం నాగరాజు, కిషన్, లగిశెట్టి మహేందర్, బాల్‌రాజు, కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు తాడెం అనిల్ పాల్గొన్నారు.

# సిద్దిపేట

## ఫార్వర్డ్ బ్లాక్ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి



చేర్యాల, ఫిబ్రవరి 12, మనం న్యూస్ః ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ 19వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐఎఫ్‌బి రాష్ట్ర నాయకులు అందె బీరన్న, ఏఐఎఫ్‌బి జిల్లా అధ్యక్షులు పుల్లని వేణులు కోరారు. ఈనెల 23 నుండి 26వ తేదీ వరకు హైదరాబాద్‌లోని సుందరయ్య కళా నిలయంలో నిర్వహించనున్న మహాసభల వాల్‌పోస్టర్‌ను ఆదివారం వారు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ భారత ప్రజలకే సర్వాధికారాలు అనే నినాదంతో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్‌ను రాజకీయ పార్టీగా ప్రకటించారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టడంలో ఈ మహాసభలు ఉపయోగపడుతాయన్నారు. ప్రజా సంఘాలు, విద్యార్థులు అధిక సంఖ్యలో మహాసభలకు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చేర్యాల మండల పట్టణ కార్యదర్శి ఒగ్గు తిరుపతి, జిల్లా నాయకులు ఆత్మకూరి హరికృష్ణ, నంగి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## చైతన్య కళా సమాఖ్య నూతన కమిటీ ఎన్నిక

తొర్రూరు, ఫిబ్రవరి 12 (మనం న్యూస్): పట్టణంలో ఉన్న చైతన్య కళా సమాఖ్య 30 సంవత్సరాలుగా ఆహ్వానిత నాటక సమాజాల ద్వారా నాటిక పోటీలను నిర్వహిస్తూ ప్రజల ఆదరాభిమానాలను చూరగొంటుంది అని చెప్పారు. జాతీయ స్థాయి ఆహ్వానిత నాటిక పోటీలను వచ్చే మార్చి నెలలో 12 నుండి 16 వరకు ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చైతన్య కళా సమాఖ్య నూతన కార్యవర్గం ఏర్పాటును ఆదివారం ప్రకటించారు. అధ్యక్షులు గా మన్నూరు ఉమా, అసోసియేట్ అధ్యక్షులు గా మంగళంపల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు గా కల్వకొలను జనార్దన్ రాజు,పట్నం శెట్టి శ్రీశైలం, బోలగాని శ్రీనివాస్, రాయిశెట్టి వెంకన్న, దొంగరి శంకర్, ప్రధాన కార్యదర్శి సుంకరనేని పినాక పాణి,ఆర్గనైజింగ్ కార్యదర్శి బుదారపు శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి బాతుక బుచ్చి రామయ్య, కోశాధికారిగా గడల శ్రీనివాస్, సహాయ కార్యదర్శి పెరుమాళ్ల రవి, ఇమ్మడి.రాం బాబు,తీగల కృష్ణారెడ్డి, జినుగ విప్లవ రెడ్డి, గట్టు నవీన్,రాయిశెట్టి యాకేం దర్,పోతుల వెంకటేశ్వర రెడ్డి,కార్యదర్శులుగా గాండ్ల వెంకన్న,గజ్జల ఉపేం ద్ర చారి, వజిన పెల్లి దీప, యం యస్ బాను, మా శెట్టి రమేష్, బొల్లి కృపా ల్, కార్యవర్గ సభ్యులు ,మంగళంపల్లి మురళి ధర్మారపు నాగన్న,మహంకాళి మల్లేష్, కార్యవర్గ సభ్యులు మంగళంపల్లి మురళి ధర్మారపు నాగన్న మహంకాళి మల్లేష్ మాచర్ల వెంకన్న, పొన్నోజు సోమలింగాచారి సలహా కమిటీ సభ్యులుగా లింగాల వెంకట్ నారాయణ గౌడ్, జినుగా సురేందర్ రెడ్డి బొంపల్లి లక్ష్మణరావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

## భట్రాజు సంఘం జిల్లా అధ్యక్షునిగా దేవేందర్ రాజు



తొర్రూరు, ఫిబ్రవరి 12 (మనం న్యూస్): భట్రాజు సంఘం జిల్లా నూతన అధ్యక్షునిగా ప్రతి కంఠం దేవేందర్ రాజు ఏకగ్రీ వంగా ఎన్నిక య్యారు.ఆదివారం డివిజన్ కేంద్రంలోని చాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో భట్రాజు సంఘం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. దానిలో భాగంగా జిల్లా నూతన కార్యవ ర్గాన్ని ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షునిగా ఎన్. మనోహర్ రాజు, ప్రధాన కార్యదర్శిగా భాస్కరుని శ్రీనివాసరాజు, కోశాధికారిగా నారాయణరాజు, ఉపాధ్యక్షునిగా సంజీవరాజు, సహాయ కార్యదర్శిగా పి. కృష్ణమోహన రాజు, కార్యవర్గ సభ్యులుగా డి. కొండం రాజు, పి. సాహితి, కె. లక్ష్మి లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.జిల్లా నూతన అధ్యక్షుడు ప్రతి కంఠం దేవేందర్ రాజు మాట్లాడుతూ....భట్రాజు సామాజిక వర్గానికి గొప్ప చరిత్ర ఉందని, కవులు, రచయితలుగా రాజుల కొలువుల్లో ఉంటూ వారి మంచిని పద్య రూ పంలో రాసి, ఆ గ్రంథాలను అంకితమిచ్చి సాహిత్యాన్ని సుసంపన్నం చేశార ని గుర్తు చేశారు.నన్నయ భట్టు, నారాయణ భట్టు, డిండిమ భట్టు ఆ కోవకు చెందిన వారేనని గుర్తు చేశారు. నియామకానికి సహకరించిన రాష్ట్ర నాయకు లకు దేవేందర్ రాజు కృతజ్ఞతలు తెలిపారు. ప్రతినిధులు కృపాకర్ రాజు, యుగేందర్ రాజు, భాస్కర్ రాజు, కిరణ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## బండా ప్రకాష్‌కు సముచిత గౌరవం



తొర్రూరు, ఫిబ్రవరి 12 (మనం న్యూస్): బండా ప్రకాష్ కు శాసనమండలి డిప్యూటీ చైర్మన్‌గా అవకాశమిచ్చి సీఎం కేసీఆర్ సముచిత గౌరవం కల్పించారని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి గొడుగు శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు చిల్లా సహదేవ్ అన్నారు.శాసనమండలి డిప్యూటీ చైర్మన్ గా ఎన్నికైన బండా ప్రకాష్ ను తొర్రూరు మండల ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు కొత్తూరు రమేష్ ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాదులో ముదిరాజ్ మహాసభ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు.మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా గొడుగు శ్రీనివాస్, సహదేవ్ మాట్లాడుతూ..ముదిరాజ్ సామాజిక వర్గం నుంచి కీలక నాయకునికి సీఎం కేసీఆర్ గౌరవం కల్పించడం గర్వకారణమని తెలిపారు. ముదిరాజ్ సామాజిక వర్గం, మత్స్యకారుల జీవన ప్రమాణాలు పెంపొందించడంలో బండా ప్రకాష్ ఎనలేని కృషి చేశాడని గుర్తు చేశారు. రాజ్యసభ సభ్యునిగా, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షునిగా సామాజిక వర్గ అభ్యున్నతికి పాటుపడ్డాడని తెలిపారు. గొప్ప నాయకత్వ లక్షణాలు కలిగిన ప్రకాష్ వంటి నేతలకు గౌరవం కల్పించాల్సిన బాధ్యత సమాజంపై ఉందన్నారు. సీఎం కేసీఆర్ కు ముదిరాజ్ సామాజిక వర్గంపై ఎనలేని నమ్మకం ఉందని, మత్స్యకారులకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ అభివృద్ధి పథంలో తీసుకెళ్లడంలో సీఎం కృషి ఎనలేనిదని తెలిపారు.కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు రొయ్యల నాగేశ్వరావు ముదిరాజ్, తొర్రూరు మండల ప్రధాన కార్యదర్శి గంధం చంద్రమూర్తి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహానికి హాజరైన ఎంపీటీసీ సాయిని ఝాన్సీ

పెద్దవంగర, ఫిబ్రవరి 12 (మనం న్యూస్): నూతన వధూవరులను ఎంపీటీసీ సాయిని ఝాన్సీ ఆశీర్వదించారు, ఆదివారం రోజున మండల కేంద్రంలోని సాయి గార్డెన్ లో జరిగిన పోచారం గ్రామ వాస్తవ్యులు కాలేరు మల్లయ్య కూతురు నర్మదా భరత్ ల వివాహ మహోత్సవానికి వడ్డేకొత్తపల్లి ఎంపీటీసీ సాయిని ఝాన్సీ రవి హాజరై అక్షింతలు వేసి ఆశీర్వదించారు, ఈ కార్యక్రమంలో నాయకులు నూనావత్ బాలు నాయక్, కొండేరు కృష్ణమూర్తి, ధరావత్ రవి కూకట్ల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాకిస్థాన్‌పై భారత్ ఘనవిజయం..

## అలా జరుగుతుందని మేము అస్సలు ఊహించలేదు

### కెప్టెన్ రోహిత్ శర్మ



న్యూఢిల్లీ: నాగ్‌పూర్ వేదికగా ఆసీస్‌తో జరిగిన తొలి టెస్టులో టీమ్ఇండియా ఇన్నింగ్స్ 132 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ విజయంతో బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో భారత్ 1-0 ఆధిక్యంలో నిలిచింది. తొలి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా 10 వికెట్ల నష్టానికి 177 పరుగులు చేయగా.. భారత్ 400 పరుగులు చేసి ఆలౌటైంది. రెండో ఇన్నింగ్స్‌లో ఆసీస్ 91 పరుగులకే కుప్పకూలింది. మ్యాచ్ ముగిసిన అనంతరం భారత కెప్టెన్ రోహిత్ శర్మ మాట్లాడాడు. రెండో ఇన్నింగ్స్‌లో ఆసీస్ ఒక్క సెషన్‌లోనే కుప్పకూలుతుందని అస్సలు ఊహించలేదని పేర్కొన్నాడు. 'ఆస్ట్రేలియా కేవలం ఒక్క సెషన్‌లోనే కుప్పకూలుతుందని మేము అస్సలు ఊహించలేదు. బౌలింగ్‌లో తీవ్రంగా కష్టపడాలని మేము ముందే నిర్ణయించుకున్నాం. సెషన్ సెషన్‌కు ఆసీస్‌పై పట్టు సాధించాలని ప్రణాళిక వేసుకున్నాం. కానీ, ఆసీస్ ఒకే సెషన్‌లో ఆలౌట్ అవుతుందని అస్సలు అనుకోలేదు. పిచ్‌పై ఎటువంటి బౌన్స్ లేకపోవడం నాకు ఆశ్చర్యాన్ని కలిగించింది. ఏది ఏమైనప్పటికీ, మా బౌలర్లు అద్భుతంగా బౌలింగ్ చేశారు. ఈ క్రెడిట్ అంతా వారికే దక్కాలి' అని రోహిత్ అన్నాడు.పిచ్‌ను భారత బౌలర్లకు అనుకూలంగా తయారు చేశారని వచ్చిన వార్తలను రోహిత్ కొట్టిపడేశాడు. 'ఆస్ట్రేలియా జట్టు మానసిక స్థితి గురించి నాకు తెలియదు. మేం ఇలాంటి పిచ్‌లపై ఆడాలని కోరుకుంటున్నాం. గత 3-4 సంవత్సరాలుగా ఇటువంటి పిచ్‌లపైనే ఆడుతున్నాం. మేమ ందరం ఇలాంటి పిచ్‌లపై ఆడుతూ పెరిగాం. కాబట్టి, డ్రెస్సింగ్ రూమ్‌లో పిచ్‌ల గురించి మాట్లాడటం లేదు. భారత్‌లోని పిచ్‌లపై పరుగులు సాధించాలంటే ఒక ప్రణాళిక ఉండాలి. స్పిన్ బౌలింగ్‌ను ఎదుర్కొంటున్నప్పుడు ఫుట్‌వర్క్ బాగుండాలి. విభిన్నంగా ఆడుతూ బౌలర్లపై కూడా ఒత్తిడి తీసుకురావాలి' అని హిట్‌మ్యాన్ వివరించాడు.

- అర్ధశతకంతో రాణించిన రోడ్రిగ్స్



కేప్‌టౌన్: మహిళల టీ20 వరల్డ్ కప్‌లో భారత జట్టు శుభారంభం చేసింది. పాకిస్థాన్‌తో కేప్‌టౌన్‌లో జరిగిన మ్యాచ్‌లో టీమిండియా 7 వికెట్ల తేడాతో ఘన విజయాన్ని సాధించింది. పాక్ జట్టు తొలుత 150 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించగా.. 3 వికెట్లు కోల్పోయి 19 ఓవర్లలోనే ఛేదించింది. భారత బ్యాటింగ్‌లో జెమీమీ రోడ్రిగ్స్ (53) అర్ధశతకంతో రాణించి భారత విజయంలో కీలక పాత్ర పోషించారు. షెఫాలీ వర్మ (33), రీచా ఘోష్ (31) కూడా రాణించారు. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ (16), యాస్తికా భాటియా(17) రాణించలేకపోయారు. పాక్ బౌలర్లలో నష్రా సంధు 2 వికెట్లు, సదియా ఇక్బాల్ ఒక వికెట్ చొప్పున పడగొట్టారు.

మొదట బ్యాటింగ్ చేసిన పాక్ జట్టు 149 పరుగులు చేసింది. కెప్టెన్ బిస్మాహ్ మరూఫ్ (68, 55బంతుల్లో), అయేషా నసీమ్ (43, 25బంతుల్లో) రాణించడంతో పాక్ భారత్‌కు 150 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. ఆరంభంలోనే భారత బౌలర్లు పాక్‌ను 12.1 ఓవర్లలో 68/4కు తగ్గించారు. కానీ పాక్ ద్వయం అద్భుతంగా రికవరీ చేసింది. పాక్ బ్యాటర్లలో జవేరియా ఖాన్ (8), నిదా దర్ (0), సిద్రా అమీన్ (11), మునీబా అలీ (12) నిరాశపరిచారు. భారత బౌలర్లలో రాధా యాదవ్ 2.. దీప్తి శర్మ, పూజా వస్త్రాకర్ చెరో వికెట్ పడగొట్టారు.

## కొత్త స్పిన్నర్‌ను రంగంలోకి దింపనున్న ఆసీస్



న్యూఢిల్లీ: నాగ్‌పూర్‌లో భారత్‌తో జరిగిన తొలి టెస్టులో ఘోర ఓటమిపాలైన ఆస్ట్రేలియా.. మిగిలిన మ్యాచ్‌లో ఇలాంటి ఫలితాలు పునరావృతం కాకుండా ఉండేందుకు జాగ్రత్తలు తీసుకుంటోంది. మొదటి టెస్టులో స్పిన్నర్లు కీలకపాత్ర పోషించారు. మ్యాచ్‌లో మొత్తం 30 వికెట్లు పడితే అందులో 23 స్పిన్నర్లు పడగొట్టినవే. సిరీస్‌లో మిగిలిన మ్యాచ్‌లలోనూ స్పిన్ ప్రధాన అస్త్రంగా మారనుందని అంచనాకి వచ్చిన ఆసీస్ కొత్త స్పిన్నర్‌ని రంగంలోకి దింపుతోంది. తొలి టెస్టు కోసం తుది జట్టులో చోటు దక్కని లెగ్ స్పిన్నర్ మిచెల్ స్వెప్సన్ స్థానంలో మరో ఎడమ చేతి వాటం మాట్ కుహ్నెమాన్‌ను జట్టులోకి తీసుకుంది. ఈ స్పిన్నర్ ఇప్పటివరకు అంతర్జాతీయంగా టెస్టు మ్యాచ్‌లు ఆడలేదు. నాలుగు వన్డేల్లో ఆరు, 36 టీ20ల్లో 27 వికెట్లు పడగొట్టాడు.'మొదటి టెస్టు ప్లేయింగ్‌లో మిచెల్ స్వెప్సన్‌కు చోటు దక్కలేదు. ఇప్పుడు అతడి భార్య ప్రెగ్నెంట్‌గా ఉంది. దీంతో ఆమె బాగోగులు చూసుకోవటానికి స్వెప్సన్ బ్రిస్బేన్‌కు తిరిగి వెళ్లనున్నాడు. అతడి స్థానంలో కుహ్నెమాన్ మిగిలిన మ్యాచ్‌లకు అందుబాటులో ఉంటాడు. ఢిల్లీ టెస్టు (రెండో టెస్టు)లో పిచ్ స్పిన్‌కు అనుకూలంగా ఉంటే ఆ మ్యాచ్‌లో నాథన్ లైయన్, టాడ్ మార్ఫీతో కలిసి కుహ్నెమాన్ స్పిన్ బాధ్యతలు పంచుకునే అవకాశం ఉంది' అని క్రికెట్ ఆస్ట్రేలియా అధికారిక ప్రకటనలో తెలిపింది. మరోవైపు, తొలి టెస్టులో విఫలమైన డేవిడ్ వార్నర్ స్థానంలో ఫామ్‌లో ఉన్న ట్రావిస్ హెడ్‌ని రెండో టెస్టులో తుది జట్టులోకి తీసుకుంటారని తెలుస్తోంది. ఫిబ్రవరి 17 నుంచి ఢిల్లీ వేదికగా రెండో టెస్టు ప్రారంభం కానుంది.

## ఆసీస్ జట్టుపై దుమ్మెత్తిపోస్తున్న మీడియా..



న్యూఢిల్లీ: ఇండియా వర్సెస్ ఆస్ట్రేలియా తొలిటెస్ట్ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా ఘోరంగా ఓడిపోయింది. ఇన్నింగ్ 132 పరుగుల తేడాతో ఓడిపోవడాన్ని ఆస్ట్రేలియా మీడియా జీర్ణించుకోలేకపోతోంది. ఆసీస్ టీమ్‌పై దారుణంగా విమర్శలు చేస్తోంది. ఈ ఓటమిని 'అవమానకరమైన ఓటమి'గా అభివర్ణిస్తోంది. రెండో టెస్టుకు మార్పులతో బరిలోకి దిగాలని సూచించింది. స్పిన్‌తో ఆసీస్‌కు చుక్కలు చూపించిన అశ్విన్, రవీంద్ర జడేజాలపై ప్రశంసలు కురిపిస్తోంది అక్కడి మీడియా.రెండో ఇన్నింగ్స్‌లో కేవలం 91 పరుగులకే ఆలౌట్ కావడంపై నాగ్ పూర్ టెస్టులో పాట్ కమిన్స్ జట్టు అవమానానికి గురైంది అంటూ ఆస్ట్రేలియన్ బ్రాడ్ షీట్ రాసింది. ప్రత్యర్థి జట్టు 400 పరుగులు చేసిన చోట ఆస్ట్రేలియా తడబడిందని.. దీనికి పిచ్‌ను నిందించాల్సిన అవసరం లేదని పేర్కొంది. ట్రావిస్ హెడ్‌ను తుది జట్టులోకి తీసుకోకపోవడంపై తెలివితక్కువ పనిగా డైలీ టెలిగ్రాఫ్ పేర్కొంది.మాజీ ఆసీస్ కెప్టెన్ అలెన్ బోర్డర్ మాట్లాడుతూ.. ఇది మచ్చగా మిగిలిపోతుందని, సిగ్గు పడాలి అంటూ ఘాటుగా వ్యాఖ్యానించారు. ఈ ప్రదర్శనతో ఆటగాలు ఇబ్బందిపడతారని.. అంత పేలవంగా ఉందని, ఆట ఇంత త్వరగా ముగుస్తుందని నమ్మడం కష్టం అని అన్నారు. మొదటి టెస్టులో ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 177 పరుగులకు ఆలౌట్ అయింది. భారత్ మొదటి ఇన్నింగ్స్‌లో 400 పరుగులకు ఆలౌట్ అయి 223 పరుగుల ఆధిక్యాన్ని సంపాదించింది. రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆస్ట్రేలియా అశ్విన్ దెబ్బకు 91 పరుగులకే ఆలౌట్ అయింది.దీంతో ఇండియా ఇన్నింగ్స్ 132 పరుగుల భారీ తేడాతో గెలిచింది.

## 'నా ముఖం ఏం చూపిస్తావ్.. ముందు రీప్లే చూపించు'..

### కెమెరామెన్‌పై రోహిత్ సీరియస్



న్యూఢిల్లీ: ఆస్ట్రేలియాతో జరిగిన తొలి టెస్టులో భారత్ ఇన్నింగ్స్ 132 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ గెలుపుతో బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో టీమ్ఇండియా 1-0 ఆధిక్యంలో నిలిచింది. ఈ మ్యాచ్‌లో మూడో రోజు ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్ జరుగుతున్న సమయంలో ఓ ఆసక్తికర సంఘటన చోటు చేసుకుంది. ఆసీస్ రెండో ఇన్నింగ్స్‌లో 17 ఓవర్ అశ్విన్ వేశాడు. ఈ ఓవర్లో బంతిని హ్యాండ్స్ కాంబ్ డిఫెన్స్ ఆడే ప్రయత్నం చేశాడు. అయితే, బంతి బ్యాట్‌కు తగలకుండా ప్యాడ్స్‌కు తగిలింది. దీంతో బౌలర్ అశ్విన్ ఎల్బీ కోసం అప్పీల్ చేశాడు. కానీ, అంపైర్ అది నాటౌట్ అని తల ఊపాడు. దీంతో కెప్టెన్ రోహిత్ శర్మ డీఆర్ఎస్‌కు వెళ్లాడు. ఈ సమయంలో కెమెరామెన్ అది ఔటా కాదా అని రీప్లేలను చూపించకుండా రోహిత్ శర్మను స్క్రీన్‌పై చూపించాడు. దీంతో రోహిత్ కాస్త అసహనానికి గురయ్యాడు. 'నన్నెందుకు చూపిస్తున్నావ్.. రివ్యూ చూపించు' అని కెమెరామెన్ వైపు చూస్తూ సీరియస్‌గా అన్నాడు. దీంతో పక్కన సూర్యకుమార్ యాదవ్, షమి, అశ్విన్ కాసేపు నవ్వుకున్నారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇదిలా ఉండగా.. ఆ రివ్యూలో హ్యాండ్స్‌కాంబ్ ఔట్ అయినట్లు తేలింది. ఫిబ్రవరి 17 నుంచి భారత్, ఆసీస్ మధ్య ఢిల్లీ వేదికగా రెండో టెస్టు ప్రారంభం కానుంది.

## భారత్-ఆస్ట్రేలియా టెస్ట్ మ్యాచ్ వేదిక మార్పు



న్యూఢిల్లీ: బోర్డర్-గవాస్కర్ ట్రోఫీకి సంబంధించి బిగ్ న్యూస్ లీకైంది. సిరీస్‌లో భాగంగా భారత్-ఆస్ట్రేలియా జట్ల మధ్య మార్చి 1 నుంచి ధర్మశాల వేదికగా మూడో టెస్ట్ మ్యాచ్ జరగాల్సి ఉంది. అయితే ఈ మ్యాచ్ వేదిక మారే అవకాశాలున్నాయని బీసీసీఐ వర్గాలు వెల్లడించాయి. బీసీసీఐలోని ఓ కీలక వ్యక్తి అందించిన సమాచారం మేరకు.. మార్చి 1 నుంచి 5 వరకు జరగాల్సిన మూడో టెస్ట్ మ్యాచ్ ధర్మశాలలో జరిగేది అనుమానమని తెలుస్తోంది.ధర్మశాల స్టేడియంలో రెనొవేషన్ (పునరుద్ధరణ) పనులు జరుగుతున్నాయని, మార్చి 1 నాటికి అవి పూర్తవుతాయా.. లేదా..? అన్నది ప్రశ్నార్ధకంగా మారిందని సదరు అధికారి తెలిపాడు. ఈనెల (ఫిబ్రవరి) 3న బీసీసీఐ బృందం నిర్వహించిన తనిఖీల్లో ఔట్ ఫీల్డ్‌తో పాటు పిచ్ సైడ్ ఏరియా పూర్తిగా సిద్ధంగా లేదని తేలిందని వివరించాడు. అయితే టెస్ట్ ప్రారంభానికి మరో మూడు వారాల సమయం ఉందని, ఆలోపు పెండింగ్ పనులను పూర్తి చేస్తామని హిమాచల్‌ప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్పీసీఏ) హామీ ఇచ్చినట్లు పేర్కొన్నాడు. మూడో టెస్టుకు బ్యాకప్‌గా మరో ఐదు స్టేడియాలు ఎంపిక చేసినట్లు వివరించాడు. మూడో టెస్ట్ మొహాలీలో జరిగేందుకు ఎక్కువ ఛాన్సులు ఉన్నట్లు సదరు అధికారి తెలిపాడు.కాగా, స్థానిక వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా కొద్దిరోజుల క్రితమే ధర్మశాలలో పాత పిచ్‌ను తొలగించి కొత్తది తయారు చేశారు. వర్షం కురిస్తే మ్యాచ్‌కు అంతరాయం కలగకుండా ఉండేందుకు గాను కొత్త డ్రైనేజీ వ్యవస్థను అమర్చారు. దీంతో పాటు గ్రౌండ్లో స్ప్రింక్లర్లను కూడా ఫిట్ చేశారు. ఈ పనులు చివరి దశలో ఉన్నాయి. ఈ నేపథ్యంలో ధర్మశాలలో మూడో టెస్ట్ జరిగేది అనుమానంగా మారింది.

---

# రామ్ రోల్‌పై కేమరూన్ మరోసారి ఇంట్రెస్టింగ్ కామెంట్స్!



ప్రస్తుతం వరల్డ్ సినిమా అంతా ఎంతో ఆసక్తిగా మాట్లాడుకుంటున్న మన టాలీవుడ్ అండ్ ఇండియన్ ప్రైడ్ చిత్రం రౌద్రం రణం రుధిరం. దర్శక శిఖరం ఎస్ ఎస్ రాజమౌళి మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ మరియు యంగ్ టైగర్ ఎన్టీఆర్ లతో చేసిన ఈ సెన్సేషనల్ మల్టీ స్టారర్ అంచనాలకి అందని గ్లోబల్ హిట్‌గా నిలిచింది. అయితే ఈ సినిమాపై ఏకంగా హాలీవుడ్ టాప్ దర్శకులే అనేక ప్రశంసలు అందించడం క్రేజీగా మారింది. మరి వారిలో వరల్ నెంబర్ 1 సినిమాల దర్శకుడు జేమ్స్ కేమరూన్ కూడా ఒకరు కాగా ఆ మధ్య ఓ ఇంటెర్నేషల్ అవార్డు మీట్ లో జక్కన్నతో కెమరూన్ మాట్లాడి పలు కామెంట్స్ చేయడం ఓ రేంజ్ లో వైరల్ గా మారింది. ఇక లేటెస్ట్ గా అయితే హాలీవుడ్ మీడియాలో మరోసారి సినిమాలో రామ్ చరణ్ పోషించిన రామరాజు పాత్ర కోసం గాను అలాగే దర్శకుడు రాజమౌళి కోసం మాట్లాడ్డం వైరల్ గా మారింది. సినిమాలో రామ్ పాత్ర చాలా ఛాలెంజింగ్ రోల్ అని దాని కోసం తర్వాత రియలైజ్ అయ్యినపుడు హార్ట్ బ్రేకింగ్ గా ఉంటుంది అని కొనియాడారు అలాగే రాజమౌళి తో మొన్న ఎక్కువసేపు ఈ రోల్ కోసం మాట్లాడ్డం కుదరలేదు అని వారు చెప్పడం ఇప్పుడు సినీ వర్గాల్లో ఆసక్తిగా మారి వైరల్ అవుతుంది.

## వీరసింహారెడ్డి స్ట్రీమింగ్ డేట్ ఖరారు!




నందమూరి నటసింహం నందమూరి బాలకృష్ణ లేటెస్ట్ గా నటించిన మాస్ బ్లాక్ బస్టర్ హిట్ చిత్రం వీరసింహా రెడ్డి కోసం తెలిసిందే. దర్శకుడు గోపీచంద్ మలినేనితో బాలయ్య చేసిన ఈ ఫ్యాక్షన్ బ్యాక్ డ్రాప్ సినిమా బాలయ్య కెరీర్ లోనే బిగ్గెస్ట్ హిట్ గా నిలిచింది. ఇక ఈ సినిమా ఇప్పుడు థియేట్రికల్ రన్ ని కంప్లీట్ చేసుకు ఒటూ ఉండగా లేటెస్ట్ గానే డిస్నీ+ హాట్ స్టార్ వారు సినిమా స్ట్రీమింగ్ కి ఇంట్రెస్టింగ్ అప్డేట్ అందించారు. మరి ఇప్పుడు లేటెస్ట్‌గా ఆ అధికారిక డేట్ ని అయితే అనౌన్స్ చేసేసారు. ఈ చిత్రం వారి స్ట్రీమింగ్ ప్లాట్ ఫామ్ లో ఈ ఫిబ్రవరి 23 నుంచి ప్రసారం కానున్నట్టుగా తెలిపారు. మరి ఈ సినిమాలో బాలయ్య సరసన శృతి హాసన్ నటించగా మురళి శర్మ, వెర్సటైల్ నటి వరలక్ష్మి శరత్ కుమార్ కన్నడ స్టార్ నటుడు దునియా విజయ్ విలన్ రోల్ లో నటించాడు. అలాగే మైత్రి మూవీ మేకర్స్ ఈ ఏడాది లో మొదటగా రిలీజ్ చేసిన ఈ సినిమాతో ఓ శుభారంభాన్ని అందుకున్నారు.

మనం సినిమా

## రావణాసుర నుంచి కొత్త రివీల్




మన టాలీవుడ్ మోస్ట్ ఎనర్జిటిక్ సీనియర్ స్టార్ హీరో మాస్ మహారాజ హీరోగా లేటెస్ట్ గా నటించిన రెండు సినిమాలు కూడా కెరీర్ లో బ్యాక్ టు బ్యాక్ బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ హిట్స్ అయ్యాయి. దీనితో ఫుల్ ఫామ్‌లో ఉన్న మాస్ మహారాజ ఇదే ఫ్లోని తన నెక్స్ ఇంటెన్స్ థ్రిల్లర్ చిత్రం రావణాసురతో అయితే కంటిన్యూ చెయ్యాలని చూస్తున్నారు. మరి ఈ సినిమాని దర్శకుడు సుధీర్ వర్మ తెరకెక్కించగా. షూటింగ్ ఫుల్ స్వింగ్‌లో జరుగుతూ మరో పక్క ఇంట్రెస్టింగ్ అప్డేట్స్ తో వస్తుంది. ఇక మేకర్స్ అయితే మరో న్యూస్ అందించారు. రేపు ఉదయం 10 గంటల 8 నిమిషాలకి అయితే మరో సరికొత్త అప్డేట్‌ని తాము రివీల్ చేస్తున్నట్టుగా చిత్ర నిర్మాణ సంస్థ అభిషేక్ పిక్చర్స్ వారు అనౌన్స్ చేశారు. మరి ఈ అప్డేట్ ఏంటో చూడాలి. ఇక ఈ సినిమాలో ఆరుగురు హీరోయిన్స్ కనిపించనుండగా వరల్ వైడ్ ఏప్రిల్ 7న గ్రాండ్‌గా ఈ సినిమా రిలీజ్ కాబోతుంది.

## విదేశీ వైద్యులతో తారకరత్నకు ట్రీట్‌మెంట్



గత కొన్ని రోజులు కితం నందమూరి వారి హీరో నందమూరి తారక రత్న అప్ రాజకీయ పార్టీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు తనయుడు నారా లోకేష్ చేపట్టినటువంటి పాద యాత్రలో పాల్గొన్న సమయంలో అభిమానుల భారీ ఎత్తున తాకిడి మూలాన అనుకోని రీతిలో తాను తీవ్ర గుండెపోటుకు లోనయిన సంగతి తెలిసిందే. దీనితో వెంటనే ఆసుపత్రికి తరలించడం అక్కడ నుంచి బెంగళూరుకి షిఫ్ట్ చేయడం జరిగింది. దీనితో తారక రత్న హెల్త్ పై వైద్యులు తీవ్రంగా శ్రమిస్తూ తనకి ఇప్పటివరకు చికిత్స అందిస్తూ వస్తున్నారు. ఇక ఇప్పుడు తారక రత్న ఆరోగ్యానికి సంబంధించి లేటెస్ట్ అప్డేట్ అయితే తెలుస్తుంది. దీని ప్రకారం తారకరత్న కోసం ప్రస్తుతం విదేశీ వైద్యులని రప్పించి నారాయణ హృదయాలయ హాస్పిటల్‌లో ట్రీట్మెంట్ చేయిస్తున్నారట. ప్రస్తుతం వారు తారక రత్నకి గుండె సహా నాడీ సంబంధిత చికిత్సలు అందిస్తున్నట్టుగా తారక రత్న కుటుంబీకులు రామకృష్ణ వెల్లడి చేశారు.

## ఎన్టీఆర్30 ఆరోజుకి సిద్ధం?




ప్రస్తుతం పాన్ ఇండియా లెవెల్లో భారీ అంచనాలు ఉన్న చిత్రాల్లో యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోగా నటించనున్న సాలిడ్ మాస్ చిత్రం కూడా ఒకటి. ఎన్టీఆర్ కెరీర్‌లో 30వ సినిమాగా దర్శకుడు కొరటాల శివతో ఈ సినిమా వాటర్ బ్యాక్ డ్రాప్‌లో తెరకెక్కించనున్నారు. మరి జస్ట్ అనౌన్స్‌మెంట్‌లోనే సెన్సేషనల్ హైప్‌ని సెట్ చేసుకున్న ఈ చిత్రం ఎప్పుడెప్పుడు షూటింగ్‌ని స్టార్ట్ చేసుకుంటుందా అని అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇక ఇది అలా అందని ద్రాక్ష లానే వస్తుండగా ఇప్పుడు ఫైనల్ గా ఈ షూట్ కి డేట్ ఫైనల్ అయ్యినట్టుగా తెలుస్తుంది. గత కొన్ని రోజులు కితమే మేకర్స్ అనౌన్స్ చేసినట్టుగా ఫిబ్రవరిలోనే సినిమా స్టార్ట్ అవుతుందట. మరి ఇది ఈ ఫిబ్రవరి 23 నుంచి స్టార్ట్ కానున్నట్టుగా తెలుస్తుంది. మరి దీనిపై ఇంకా అధికారిక క్లారిటీ రావాల్సి ఉంది. ఇక ఈ సినిమాకి అనిరుద్ సంగీతం అందిస్తుండగా ఎన్టీఆర్ ఆరట్స్ మరియు యువసుధ ఆరట్స్ వారు నిర్మాణం వహిస్తున్నారు.

## కాంతారా 2లో ఆమెపై క్లారిటీ!



కన్నడ స్టార్ హీరో రిషబ్ శెట్టి హీరోగా సప్తమి గౌడ హీరోయిన్‌గా నటించిన లేటెస్ట్ చిత్రం కాంతారా కోసం తెలిసిందే. రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలోనే తెరకెక్కించిన ఈ సినిమా భారీ సక్సెస్ అందుకోవడంతో నెక్స్ పార్ట్ 2 పై అనేక అంచనాలు నెలకొన్నాయి, మరి ఈ సినిమాని రిషబ్ అయితే ప్రీక్వెల్ స్టోరీగా ప్లాన్ చేస్తుండగా దీనిని అతి త్వరలోనే స్టార్ట్ చేయనున్నారు. ఇక ఇదిలా ఉండగా ఈ సినిమాలో ప్రముఖ నటి లేటెస్ట్‌గా వాల్తేరు వీరయ్య ఫేమ్ బాస్ బ్యూటీ ఊర్వశి రౌటేలా పెట్టిన పోస్ట్ ఆసక్తిగా మారింది.

రిషబ్ ని కలిసాక కాంతారా 2 పై పోస్ట్ పెట్టడం ఆసక్తిగా మారింది. దీనితో ఈమె కూడా ఉందా అనే అంశం వైరల్ గా మారింది. దీనిపై ఇప్పుడు క్లారిటీ తెలుస్తుంది. ఊర్వశి అయితే ఈ సినిమాలో లేదట ఆమె రిషబ్ ని నార్మల్‌గా కలిసి పోస్ట్ చేసిన పోస్ట్ మాత్రమే తప్ప ఆమె అయితే సిని మాలో లేదని సినీ వర్గాలు చెప్తున్నా యి. సో ఈమె లేనట్టే అనుకోవాలి.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500 037.Telangana state and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.